Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| విశాఖపట్నం | సంపుటి : 01 | సంచిక : 204 | శుక్రవారం | జూలై 10, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| Visakhapatnam | Vol.No : 01 | Issue No : 204 | Friday | 10 JULY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై ఫోటోల పిచ్చిని



# రాజముద్రతో తుడిచేశాం


### ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

» 2027 మార్చికి 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు » వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నల్లచట్టమే » పురాణాల్ని దూషించి, పాకిస్తాన్‌ను సమర్థించిన రావణ్‌కు వైసీపీ ఆర్థిక సాయం » ఓట్ల కోసం తండ్రి సమాధికి పూజలు చేస్తూ, బతికి ఉన్న తల్లికి ఆస్తి ఇవ్వక క్షోభ పెడుతున్నారు » బనగానపల్లె మీ భూమి మీహక్కు బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,బనగానపల్లె : ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండేలా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ..

"గడచిన రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోంది. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలి అయ్యాయి. నచ్చని వారిని భయపెట్టేందుకు వారి భూముల్ని గత పాలకులు 22ఏ కింద చేర్చారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కునేందుకు ప్రయత్నాలు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్ల చట్టాన్ని తెచ్చారు. ప్రజల ఆస్తుల్ని కాజేసేలా భయాందోళనలు సృష్టించారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తేవటమే సమస్యను మరింత జటిలం చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేశాం.

2 లో..



## మహారాష్ట్రలో స్వల్ప భూకంపం

ముంబై: మహారాష్ట్రలో స్వల్ప భూకంపం సంభవించింది. నాందేడ్, పర్భణి మరియు హింగోలి ప్రాంతాలలో ఈ భూకంపం సంభవించినట్లు పీటీఐ నివేదించింది. గురువారం తెల్లవారుజామున 1.30 గంటల నుండి 3.30 గంటల మధ్య ఈ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.6 నుంచి 4.6 మధ్య నమోదైంది. ఈ భూకంపంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదు. లాతూర్ మరియు పర్భణి జిల్లాలలో కూడా భూకంప ప్రకంపనలు సంభవించినట్లు నివేదికలు ఉన్నాయి. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలలో వరద లాంటి వాతావరణం నెలకొని ఉంది.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

### న్యూజిలాండ్ వ్యాపారాలకు భారీ ఊతం : లక్సన్


» భారత్ ఎఫ్‌టీఏపై లక్సన్ కీలక వ్యాఖ్యలు » తమ 57 శాతం ఎగుమతులకు భారత్‌లో సుంకం ఉందని వెల్లడి » తమ వ్యాపారాలకు కొత్త అవకాశాలు వస్తాయన్న లక్సన్ » మోదీ పర్యటనకు ముందే ప్రకటన » 40 ఏళ్ల తర్వాత భారత్ ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటన



న్యూజిలాండ్ : భారత్‌తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) న్యూజిలాండ్ వ్యాపారాలకు భారీ అవకాశాలు తీసుకురానుందని ఆ దేశ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ తెలిపారు. ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలి రోజునే న్యూజిలాండ్ ఎగుమతుల్లో 57 శాతం వస్తువులు సుంకం లేకుండా భారత్‌లోకి ప్రవేశిస్తాయని వెల్లడించారు. ఈ మేరకు లక్సన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ "భారత్‌తో వాణిజ్య ఒప్పందం న్యూజిలాండ్ వ్యాపారాలకు కొత్త దారులు తెరుస్తుంది" అని పేర్కొన్నారు. భారత్ వేగంగా విస్తరిస్తున్న వినియోగదారుల మార్కెట్‌గా మారుతోందని తెలిపారు.

- మిగతా 2లో..

## అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులు



» బహ్రెయిన్, కువైట్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యం..

» మరోసారి దాడులు జరిగితే మరిన్ని స్థావరాలపై దాడులు చేస్తామని హెచ్చరిక

2 లో



## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆరుగురు మృతి

» ధర్మస్థల యాత్రకు వెళ్తుండగా ట్రక్కును ఢీకొన్న ఎంయూవీ

» ముగ్గురి పరిస్థితి విషమం

యల్లాపూర్ (కర్ణాటక): ఉత్తర కన్నడ జిల్లా యల్లా పూర్ తాలూ కాలోని అరబైల్ ఘాట్ సమీపంలో గురువారం తెల్లవారు

2 లో

## కియా ఈవీ హబ్, విశాఖలో ఎక్స్‌పోర్ట్ సెంటర్..

### కొరియాలో మంత్రి లోకేశ్ కీలక భేటీలు

» ఏపీలో ఈవీ, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని విస్తరించాలని కియాకు లోకేశ్ ప్రతిపాదన » విశాఖ పోర్టు సమీపంలో ఎక్స్‌పోర్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి » కొరియన్ పెట్టుబడిదారులకు 3డా విధానంతో రక్షణ కవచంలా ఉంటామని భరోసా » ఏపీలో కొరియన్ కల్చరల్ సెంటర్, జాయింట్ ట్రెయినింగ్ అకాడమీల ఏర్పాటుకు సంసిద్ధత » ఏపీ-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్ ఏర్పాటు చేయాలని విదేశాంగ శాఖకు సూచన

కొరియా : ఏపీకి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సియోల్‌లో ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం కియా మోటార్స్‌తో పాటు దక్షిణ కొరియా ప్రభుత్వ ఉన్నతాధికారులతో కీలక సమావేశాలు నిర్వహించారు. ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చేందుకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, పలు వ్యూహాత్మక ప్రతిపాదనలను వారి ముందు ఉంచారు.

2 - మిగతాలో..






## దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

» రైతులకు మరింత వేగవంతమైన సేవలే లక్ష్యం

» సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా రైతులు, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయంతో కొనుగోలు

» రానున్న సీజన్‌లో ఎల్ నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం

» రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుతో 11.53 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 95 శాతం చెల్లింపులు

» మంత్రి నాదెండ్ల మనోహర్

- మిగతా 2లో..

## నాణ్యమైన వైద్య విద్య బోధనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### రాష్ట్రంలోని 5 వైద్య కళాశాలలు టాప్ 100లో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి

» ప్రొఫెసర్ల కొరత తీర్చేందుకు పదవీ విరమణ వయసు పెంచే విషయాన్ని పరిశీలిస్తాం » వైద్య విద్యార్థుల హాజరును ఆన్ లైన్ ద్వారా పర్యవేక్షించాలి » 2026-27 రెండో త్రైమాసికంలో బడ్జెటు, కేంద్ర సాయం వినియోగం 50%కు చేరాలి » వైద్య విద్య నాణ్యత, బడ్జెటు వినియోగంపై మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అతి కీలకమైన ప్రొఫెసర్ల పోస్టుల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉండడంతో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు పెంపును పరిశీలించాల్సిన అవసరం ఏర్పడిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జాతీయ వైద్య సంఘం (ఎన్ఎంసీ) ప్రమాణాల మేరకు ఒక ప్రొఫెసర్ పోస్టుకు మూడు పీజీ సీట్లను కేటాయించడం జరుగుతోంది.

ప్రైవేటు వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు 70 సంవత్సరాలుగా ఉండడంతో ప్రొఫెసర్ల లభ్యత పెరిగి పీజీ సీట్లు ఎక్కువగా పొందడం జరుగుతోంది. రాష్ట్రంలోని 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో దాదాపు 800 ప్రొఫెసర్ల పోస్టులకుగాను 200 ఖాళీగా ఉంటుండడంతో దీని ప్రభావం వైద్య విద్య ప్రమాణాలపై పడడంతోపాటు పీజీ సీట్లను కోల్పోయే పరిస్థితి ఎదురవుతోంది. మరీ ముఖ్యంగా 16 సూపర్ స్పెషాల్టీ విభాగాల్లో 159

2 లో..



## ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

» విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థే ప్రభుత్వ లక్ష్యం

» రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదని, విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసి ప్రైవేటీకరణ జరుగుతుందన్న ప్రచారం పూర్తిగా నిరాధారమని, సంస్థ ఆస్తులు, డిపోలు, భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయబోవడం లేదన్నారు.

2 లో




## గుజరాత్‌లో కూలిన దృష్టి-10 స్టార్‌లైనర్

గాంధీనగర్ : భారత నావికాదళానికి చెందిన దృష్టి -10 స్టార్‌లైనర్ (మానవ రహిత వైమానిక విమానం) గురువారం గుజరాత్‌లో కూలిపోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అన్నారు. పోర్‌బందర్ జిల్లా ధరంపూర్ గ్రామానికి సమీపంలో విమానం కుప్పకూలినట్లు అధికారులు తెలిపారు. శిక్ష?ణ నిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, విచారణకు ఆదేశించామని అన్నారు. సాంకేతిక లోపం, కమ్యూనికేషన్ లింక్ తెగిపోవడం లేదా మరేదైన వ్యవస్థాగత వైఫల్యం కారణంగా



- మిగతా 2లో..

ప్రజాభూమి
శుక్రవారం, జూలై 10, 2026


## అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులు

**టెహ్రాన్/మనామా:** అమెరికా తాజా వైమానిక దాడులకు ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. గురువారం ప్రభుత్వ టెలివిజన్ ఐఆర్ఐబి ప్రసారం చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇరాన్ ప్రకారం, కువైట్‌లోని ఆరిఫ్జాన్, అలీ అల్ సలేం, బహ్రెయిన్‌లోని ఇసా ఎయిర్‌బేస్, షేక్ ఇసా ప్రాంతాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాల కీలక మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు నిర్వహించింది. అమెరికా మరోసారి ఇరాన్‌పై దాడులు చేస్తే, ఈ ప్రాంతంలోని ఇతర అమెరికా స్థావరాలపై కూడా తమ ప్రతీకార చర్యలు విస్తరిస్తాయని హెచ్చరించింది.

**ట్రంప్ హెచ్చరికల అనంతరం అమెరికా దాడులు :** హోర్ముజ్ జలసంధిలో నౌకలపై ఇరాన్ దాడుల నేపథ్యంలో "గట్టిగా దెబ్బకొడతాం" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన కొద్దిసేపటికే, బుధవారం ఇరాన్‌పై అమెరికా కొత్త వైమానిక దాడులు ప్రారంభించింది. అయితే ఈ ఉద్రిక్తత త్వరలో ముగుస్తుందని ఆశిస్తున్నట్లు, చర్చలకు తలుపులు తెరిచే ఉంచుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు బహ్రెయిన్ రాజధాని మనామాలో వైమానిక దాడి హెచ్చరిక సైరన్లు మోగిన కొద్ది సేపటికే పలుచోట్ల పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు స్థానిక మీడియా, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అమెరికా తాజా దాడులకు "తీవ్రమైన ప్రతిస్పందన" ఇస్తామని ఇరాన్ రివల్యూ షనరీ గార్డ్స్ ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

**చమురు ధరలకు మళ్లీ రెక్కలు :** ఇరాన్‌పై అమెరికా తాజా దాడులతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరిగాయి. యుద్ధం ముగిసి హోర్ముజ్ జలసంధి పూర్తిగా తెరుచుకుంటుందనే ఆశలు ట్లలో ఆందోళన నెలకొంది. ప్రపంచ చమురు సరఫరాలో కీలకమైన హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటం ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపుతోంది.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

ఈ ఎఫ్‌టీఏ తమ దేశ ఆర్థిక ప్రయోజనాలకు కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై రేపు, ఎల్లుండి న్యూజిలాండ్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. దాదాపు 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని న్యూజిలాండ్‌కు అధికారిక పర్యటన నిమిత్తం వెళ్లడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనలో రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలను మరింత బలోపేతం అవుతాయని మోదీ తెలిపారు. 2025 మార్చిలో భారత్‌కు వచ్చిన లక్సన్ పర్యటన తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ 27న భారత్, న్యూజిలాండ్ మధ్య కీలక ఎఫ్‌టీఏపై తుది నిర్ణయం తీసుకున్నారు. దీన్ని "తరతరాలకు ఉపయోగపడే అవకాశం"గా లక్సన్ అభివర్ణించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఎదుగుతున్న వేళ ఆ ప్రయాణంలో భాగస్వామ్యం కావడానికి ఈ ఒప్పందం న్యూజిలాండ్‌కు తోడ్పడుతుందని ఆయన అన్నారు. అటు, భారత్-న్యూజిలాండ్ సంబంధాల్లో ప్రవాస భారతీయుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని మోదీ గుర్తుచేశారు. న్యూజిలాండ్‌లో వివిధ రంగాల్లో రాణిస్తున్న భారతీయులను కలవాలని తాను ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

## గుజరాత్‌లో కూలిన దృష్టి-10 స్టార్‌లైనర్

ఈ ప్రమాదం జరిగిందా అనే అంశంపై విచారణ చేపడుతున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాద స్థలం నుంచి శిథిలాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఎల్బిట్ సిస్టమ్స్ భాగస్వామ్యంతో, అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ తమ హైదరాబాద్ ప్లాంట్‌లో లైసెన్స్ కింద దృష్టి -10 స్టార్‌లైనర్లను రూపొందిస్తోంది.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ధార్వాడ్‌కు చెందిన ఆరుగురు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ధర్మస్థలతో పాటు ఇతర పుణ్యక్షేత్రాలకు యాత్రకు వెళ్తున్న ఎంయూవీ వాహనం ట్రక్కును ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.మృతులను సంజయ్ అంగడి (33), పవనార్ (48),అభిషేక్ ఈశ్వర్ (28), అక్షయ్ (26), అభిషేక్ (26), మంజునాథ్ మలాక్ (32)గా గుర్తించారు.వీరంతా ధార్వాడ్‌కు చెందినవారని పోలీసులు తెలిపారు.ప్రమాదంలో గాయపడిన దుర్గప్ప మడివాళ్,చన్నబసయ్య సంపగావ్,సచిన్‌లను సమీప ఆసుపత్రికి తరలించగా,వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న యల్లాపూర్ పోలీసులు,హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఢీకొట్టిన ధాటికి ఎంయూవీ పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో వాహనంలో చిక్కుకున్న మృతదేహాలను వెలికితీయడానికి సహాయక బృందాలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నాణ్యమైన వైద్య విద్య బోధనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

ప్రొఫెసర్ పోస్టులకుగాను 106 (66%) ఖాళీలు ఉండడంపై మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. నిబంధనల ప్రకారం పదోన్నతుల ద్వారా ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. వివిధ విభాగాల్లో పదోన్నతికి అర్హులైన వారు లేకపోవడంతో ఖాళీలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రొఫెసర్ పదవీ విరమణ వయసు పెంపు అంశాన్ని ప్రభుత్వం పరిశీలించేందుకు సమగ్ర ప్రతిపాదనను రూపొందించాలని డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ ను మంత్రి సత్యకుమార్ గురువారంనాడు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో బడ్జెట్, కేంద్ర సాయం వినియోగంతీరుపై ఉన్నతాధికారులతో సమగ్రంగా మూడు గంటలకుపైగా మంత్రి సమీక్షించారు. ప్రజా ఆరోగ్య సంరక్షణకు అతి కీలకమైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సమర్ధులైన వైద్యుల అవసరం ఉన్నందున రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య విద్య అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎన్ఎంసీ ప్రమాణాల మేరకు అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ అంశానికి సంబంధించి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అధికారులు కొంతమేరకు కఠినంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలల్లో అవసరాల మేరకు బోధన వసతులు లేకున్నా ఎక్కువ సీట్లు పొందుతున్న విషయం తమ దృష్టికొచ్చిందని, ఈ అంశాన్ని నిశితంగా పరిశీలించి, ఎన్ఎంసీ నిబంధనల మేరకు అన్ని వసతులు ఉండేలా చూడాలని మంత్రి స్పష్టంచేశారు. ఆకస్మిక తనిఖీల ద్వారా ఆయా కళాశాలల్లో లోపాలను గుర్తించి తగు సవరణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయం అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ అంశంపై తనకు క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని మంత్రి సూచించారు. ప్రస్తుతానికి కనీసం ఐదు పూర్వ ప్రభుత్వ వైద్య కళాశాలలు బోధనపరంగా తొలి వంద జాబితాలో స్థానం పొందేలా చేయాలని అధికారులకు సూచించారు గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అదనంగా 230 ఎంబీబీఎస్, 250 పీజీ సీట్లలో ప్రవేశాలు కల్పించినట్లు విశ్వవిద్యాలయం అధికారులు మంత్రికి తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సుధీర్ రాజ్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్, ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్య, విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కియా ఈవీ హబ్, విశాఖలో ఎక్స్‌పోర్ట్ సెంటర్..

మొదటి పేజీ తరువాయి

**కియాతో ఉన్నత స్థాయి సమావేశం.. భారీ విస్తరణకు ఆహ్వానం :** సియోల్‌లో కియా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ ఆపరేషన్స్) టే హన్ లీ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అనంతపురంలో ఇప్పటికే విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కియా, రాష్ట్రంలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు. ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ), హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. కియా ప్రత్యేకంగా డిజైన్ చేస్తున్న ప్లాట్‌ఫామ్ బియాండ్ వెహికల్ (పీబీవీ) వాహనాల ఉత్పత్తిని కూడా ఏపీలో చేపట్టాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్లకు సులభంగా ఎగుమతులు చేసేందుకు వీలుగా విశాఖపట్నం పోర్టు సమీపంలో ఒక సీకేడీ (కంప్లీట్లీ నాక్డ్ డౌన్) అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. దీనితో పాటు, ఈ-జీఎంపీ ప్లాట్‌ఫామ్ కాంపోనెంట్లు, బ్యాటరీ సిస్టమ్‌లు, ఈవీ ఛార్జింగ్ ఎలక్ట్రానిక్స్ కోసం ఒక ఈవీ-కాంపోనెంట్ల తయారీ కేంద్రాన్ని, పవర్‌ట్రెయిన్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కోసం ఒక ఈవీ పవర్‌ట్రెయిన్ టెస్టింగ్ కేంద్రాన్ని కూడా స్థాపించాలని కోరారు.మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై కియా ప్రతినిధి టే హన్ లీ సానుకూలంగా స్పందించారు. 2017లో అనంతపురంలో అడుగుపెట్టి, 2019 నాటికి భారీ ఉత్పత్తి ప్రారంభించిన తీరును గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తమ సంస్థ ఈవీ, అటానమస్ మొబిలిటీపై దృష్టి సారిం చిందని, లోకేశ్ చేసిన తాజా ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**కొరియన్ పెట్టుబడిదారులకు 3 భరోసా :** అనంతరం మంత్రి లోకేశ్, దక్షిణ కొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్-హే సిసిలియా చుంగ్‌తో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న 3ా (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో, తూర్పు తీరంలో సురక్షితమైన, నమ్మకమైన ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని, దీనివల్ల అంతర్జాతీయ సరఫరా శృంఖల (సప్లయ్ చైన్) నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే పన్ను రాయితీలు, తక్కువ ధరకే భూమి, సబ్సిడీలు పరిశ్రమలకు అండగా నిలుస్తాయని తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధి, సాంస్కృతిక బంధానికి పెద్దపీట:** కొరియన్ సంస్థలు ఏపీకి రావడానికి ముందే, అక్కడి పని ప్రమాణాలు, భాష, సంస్కృతిపై స్థానిక యువతకు అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని లోకేశ్ తెలిపారు. దీనికోసం దక్షిణ కొరియాతో కలిసి సంయుక్త శిక్షణా అకాడమీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖలు సంసిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక బంధాన్ని బలోపేతం చేసేందుకు ఏపీలో ఒక కొరియన్ కల్చరల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. భారత్‌లోనే రెండో అతి పొడవైన తీరప్రాంతం, విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రధాన ఓడరేవులు, కొత్తగా రాబోయే నాలుగు గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల వల్ల ఏపీ తక్కువ ఖర్చుతో ఎగుమతులకు లాంచ్‌ప్యాడ్‌గా మారుతుందని లోకేశ్ వివరించారు. భారత్-కొరియా వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుబంధంగా ఒక ప్రత్యేకమైన 'ఆంధ్రప్రదేశ్-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్' ఏర్పాటు చేయాలని, ఇరు ప్రాంతాల మధ్య వార్షిక ఆర్థిక భాగస్వామ్య చర్చలకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. వాణిజ్య సంబంధాలను మరింత పటిష్ఠం చేయడానికి విశాఖపట్నం-బుసాన్/ఇంచియాన్ నగరాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, ఏపీలోని యూనివర్సిటీల్లో కొరియన్ భాషా కేంద్రాలు, డైరెక్ట్ ఎయిర్ కనెక్టివిటీకి చొరవ చూపాలని కోరారు.

# పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై ఫోటోల పిచ్చిని రాజముద్రతో తుడిచేశాం

భూ వివాదాల పరిష్కారానికి ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. గత పాలకులు ప్రజల భూమి పత్రాలపైన, సర్వే రాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు. ఆ ఫోటోల పిచ్చిని తుడిచేసేందుకు రాజ ముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేస్తున్నాం. కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లను పెట్టి తప్పులు లేకుండా రైతులు, భూ యజమానులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. ఇదో ఉద్యమంగా, పవిత్రమైన కార్యక్రమంగా చేపట్టి భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నాం. 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70.,605 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేస్తాం. ఏపీని ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. విలేజ్ ఇనామ్ భూములను కూడా 22ఏలో పెట్టేశారు. వీటిని 1971 గ్రామాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశాం. ఆటో మ్యూటేషన్ ద్వారా వారసత్వ ఆస్తుల్ని సంబంధిత వ్యక్తులకు చెందేలా చేస్తున్నాం. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాం. డోన్ నియోజకవర్గంలో ఉన్న 2074 ఎకరాల వక్ఫ్ భూముల్ని కూడా 22ఏలో గత పాలకులు పెట్టారు. ఆ భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగించి రైతుల సమస్యల్ని పరిష్కరించాం." అని సీఎం అన్నారు.

**వారు రాసింది రక్త చరిత్ర- మాది అభివృద్ధి సంకల్పం**

"రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యల్ని పరిష్కరించటంతో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తున్నాం. రాయలసీమ ముఖ చిత్రాన్ని మారుస్తున్నాం. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, అమ్కా డిఫెన్సు ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతోంది. డిఫెన్సు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాల్లో ప్రాజెక్టులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. రాయలసీమలో తయారైన ఎన్ ఫీల్డ్ బుల్లెట్ లు దేశమంతా తిరుగుతాయి. రూ.40 వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమ హార్టీ కల్చర్ హబ్ గా మారుతుంది.నగరాలు, పట్టణాల కంటే కడప జిల్లా లింగాల వంటి ప్రాంతాల్లోనే తలసరి ఆదాయం ఎక్కువ ఉంది. నంద్యాలలోనూ హార్టికల్చర్ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్ లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే జలధార కార్యక్రమాన్ని కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాం. నంద్యాల జిల్లాలో 18 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్, చెక్ డ్యామ్ లు నిర్మించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు. వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకుంటే నీటి భద్రత సాధ్యం అవుతుంది. రాయలసీమలో వారు రక్త చరిత్ర రాస్తే మేం అభివృద్ధి సంకల్పం చేస్తున్నాం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది.ప్రజలకు అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు, సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా పనితీరు మెరుగు పర్చుకుంటున్నాం. ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించటమే ప్రభుత్వ లక్ష్యం. బాగా పనిచేసిన అధికారులను అభినందిస్తున్నాను. రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం. ఎవరు అఘాయిత్యానికి పాల్పడినా అదే వారికి చివరి రోజు అవుతుంది. రాష్ట్రంలో అత్యుత్తమ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి మెరుగైన విద్య, జీవన ప్రమాణాలు అందించాలని ఆలోచన చేస్తున్నాం." అని సీఎం స్పష్టం చేశారు.

**హే రామ్ అంటూ రావణుడికి సమర్థనా?**

"కుట్రలు కుతంత్రాలతో కులం, మతం, ప్రాంతం, వర్గాలతో సమాజాన్ని విడగొట్టాలని గొడ్డలి పార్టీ ప్రయత్నం చేస్తోంది. గంజాయి బ్యాచ్ ను, బ్లేడ్ బ్యాచ్ లను, రౌడీయిజాన్ని వైసీపీ ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో విధ్వంసం చేస్తోంది. అంతర్వేది రథం దగ్ధం, దుర్గమ్మ గుడిలో వెండి సింహాల చోరీ, రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం చేసినా గత పాలకులు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత పాలకులు తిరుపతి వెంకన్న ప్రసాదాన్ని కల్తీ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. ఇలాంటి ఘోరాలు చాలా చేశారు. ఇలాంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం. రెండు రోజుల క్రితం ఆదోనిలో శివాలయంలోని దీపంలో ఓ దుర్మార్గుడు సిగరెట్ వెలిగించి అపచారం చేశాడు. వెంటనే కేసు పెట్టి నిందితుడ్ని అరెస్టు చేశాం. మత విద్వేషాలు రగిలించేలా ఎవరు దుశ్చర్యకు పాల్పడినా కూటమి ప్రభుత్వం క్షమించదు. సామాజిక మాధ్యమాల్లో కొందరు దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. రావణ్ అనే వ్యక్తి పురాణాల్ని దూషిస్తాడు, మన రాముడిని, సీతపై నీచంగా మాట్లాడతాడు. తీవ్రవాదాన్ని , పాకిస్తాన్ ను సమర్థిస్తాడు. అలాంటి వారికి గొడ్డలి పార్టీ ఆర్థిక సాయం అందిస్తుంది. ఎంతటి బరితెగింపు ఇది. ప్రజలు దీనిని గుర్తించాలి. వారి పోకడలు ఏమిటో తెలుసుకోవాలి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తినే దూషిస్తున్న వారికి సామాన్య ప్రజలు ఏం లెక్క. తిరుమలకు వెళ్లి డిక్లరేషన్ ఇమ్మంటే వాటిని తిరస్కరించి అపచారం చేశారు. నేను చర్చికి వెళ్లినా, మసీదుకు వెళ్లినా అక్కడి మతాచారాలను గౌరవిస్తాను. హే రామ్ అంటూ రావణుడ్ని ప్రోత్సహిస్తున్న వ్యక్తులను ఏమనాలో తెలీడం లేదు. కాలజ్ఞానం రాసిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కూడా ఇలాంటి వింతలు విచిత్రాలు జరుగుతాయని చెప్పారు. మతవిద్వేషాలు ఎవరు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా చూస్తూ ఊరుకోం. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి వైసీపీకి చెందిన వాడే అని తెలిసి తోక ముడిచారు. ఓట్లు కోసం తండ్రికి పూజలు చేస్తున్నాడు. బ్రతికి ఉన్న తల్లికి మాత్రం ఆస్తి ఇవ్వకుండా క్షోభ పెడు తున్నాడు. ఇలాంటి వ్యక్తులు మన సమాజానికి అవసరమా. తల్లికి గౌర వం ఇవ్వని వ్యక్తులు మనకు ఎందుకు?" అని ముఖ్యమంత్రి ప్రశ్నిం చారు. అనంతరం బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. వెదురుతో తయారు చేసిన ఆభరణాల ను సీఎం ఆసక్తిగా పరిశీలించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ పేరిట మార్కెటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

ఈ విషయంలో ఉద్యోగ సంఘాలతో సంపూర్ణ సంప్రదింపులు కొనసాగిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా వాస్తవాలను మాత్రమే విశ్వసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంపై కొన్ని వర్గాలు, ఉద్యోగ సంఘాలు వ్యక్తం చేస్తున్న సందేహాలు, మీడియాలో వస్తున్న పలు కథనాల నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించడం, పర్యావరణ హితంగా తీర్చిదిద్దడం, ప్రయాణికులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు.

**విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంలో ప్రైవేటీకరణకు తావు లేదు...** రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎస్ఆర్టీసీని ప్రైవేటీకరిస్తోందని, డిపోలు లేదా సంస్థకు చెందిన ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసీకి చెందిన అన్ని భూములు, డిపోలు, భవనాలు, ఇతర స్థిరాస్తులు యథావిధిగా ఏపిఎస్ఆర్టీసీ యాజమాన్యంలోనే కొనసాగుతాయని తెలిపారు. విద్యుత్ బస్సులను సరఫరా చేసే సంస్థలకు కేవలం ఒప్పంద కాలంలో సేవల నిర్వహణకు అవసరమైన మేరకు మాత్రమే సంస్థ ప్రాంగణాలను వినియోగించుకునే అనుమతి ఇస్తున్నామని, ఎలాంటి లీజు, యాజమాన్య బదిలీ లేదా ఆస్తుల బదిలీ జరగదని స్పష్టం చేశారు.

**ప్రస్తుతం కూడా 26 శాతం డీజిల్ బస్సులు హైర్ పద్ధతిలోనే...** ప్రస్తుతం ఏపిఎస్ఆర్టీసీలో సుమారు 26 శాతం డీజిల్ బస్సులు హైర్ విధానంలో నడుస్తుండగా, మిగిలిన 74 శాతం బస్సులు సంస్థకు చెందినవేనని తెలిపారు. ఇదే విధానంలో విద్యుత్ బస్సులను కూడా హైర్ ప్రాతిపదికన నడపడం జరుగుతుందని వివరించారు.

**దేశవ్యాప్తంగా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకం...** విద్యుత్ బస్సుల ప్రవేశపెట్టడం రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా రూపొందించిన పథకం కాదని, ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ాావీ వ-దీబం ాావఝు ాావెష్ట్రవవవలో భాగమని తెలిపారు. దేశవ్యాప్తంగా 5 లక్షలకు పైగా జనాభా ఉన్న పట్టణాలకు సేవలు అందించేందుకు మొత్తం 10,000 విద్యుత్ బస్సులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ పథకంలో భాగంగా 22 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే విధమైన విధానంలో బస్సులు కేటాయించబడుతున్నాయని చెప్పారు.

**జజుూా ద్వారా దేశవ్యాప్త టెండర్లు...** విద్యుత్ బస్సుల కొనుగోలు, సరఫరా కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన జజుూా (జశీఅజవతీస్త్రవఅఎవ జుఅవతీస్త్రఎ ాావతీజఅఎవం ాఅఎఉ్వఎ) దేశవ్యాప్తంగా పోటీ టెండర్లు నిర్వహించిందన్నారు. ఈ టెండర్లు +తీశీం జశీర్ జశీత్తీఖ్షి (+జజ) విధానంలో జరిగాయని, ఇందులో బస్సులను సరఫరా చేసే సంస్థే బస్సులను సమకూర్చుతుందని, నిర్వహణ బాధ్యతతో పాటు డ్రైవర్లను కూడా సంస్థే సమకూర్చుకుంటున్నారు. అయితే బస్సులు నడిచిన కిలోమీటర్ల ఆధారంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా అమలవుతున్న ఏకరీతి విధానమని ఆయన వివరించారు. ఈ +జజ విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోమీటరుకు రూ.24 సబ్సిడీ అందజేస్తోందన్నారు. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు.

**రాష్ట్రానికి 750 విద్యుత్ బస్సులు...** జజుూా నిర్వహించిన జాతీయ స్థాయి పోటీ టెండర్లలో విజేతగా నిలిచిన పినాకిల్ సంస్థ ద్వారా రాష్ట్రంలో 750 విద్యుత్ బస్సులను 11 పట్టణాల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఇందుకై అవసరమైన చోట కొత్త డిపోలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సింహాపురి, విశాఖపట్నం, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్న చోట కొత్త డిపోలు, ఛార్జింగ్ మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా విజయవాడ (విద్యాధరపురం), గుంటూరు, నెల్లూరు మరియు తిరుపతి ప్రాంతాల్లో స్థలాభావం కారణంగా కొన్ని షెడ్యూళ్లను సమీప డిపోలకు మార్చాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. దీంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను ప్రభుత్వం గమనించిందని, ప్రభుత్వ భూములు లేదా ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

**ఏ ఒక్క ఉద్యోగికీ నష్టం జరగదు...** విద్యుత్ బస్సుల ప్రవేశంతో ఉద్యోగులను తొలగించడం, అదనపు సిబ్బందిగా ప్రకటించడం లేదా నిరుద్యోగులుగా మార్చడం వంటి చర్యలు ఏవీ ఉండవని స్పష్టం చేశారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యల్ప ఇబ్బందులతో ఈ మార్పును అమలు చేస్తామని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం Sustainable Electric Mobility Policy (SEMP)-4.0 ప్రకారం 2024--2029 మధ్యకాలంలో ఏపిఎస్ఆర్టీసీలోని డీజిల్ బస్సులను దశలవారీగా విద్యుత్ బస్సులుగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిశీలిస్తోంది...** కేంద్ర ప్రభుత్వం +జజ విధానాన్ని అమలు చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పలు ప్రత్యామ్నాయ విధానాలను కూడా అధ్యయనం చేస్తోందన్నారు. వాటిలో ఇతీఎ ాాముంవ వీశీవత్రీ, ాజ డ్రైవర్ల వినియోగం, సాధారణ మెకానికల్ నిర్వహణను ాాాాాజ సిబ్బందితో నిర్వహించడం, విద్యుత్ వ్యవస్థ, బ్యాటరీలు వంటి కీలక భాగాల నిర్వహణను తయారీ సంస్థకే అప్పగించడం వంటి నమూనాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

**ఉద్యోగ సంఘాలతో చర్చలు కొనసాగుతున్నాయి...** ఉద్యోగ సంఘాలు, జేూజ ప్రతినిధులతో ఇప్పటికే చర్చలు జరిపామని, వారి సూచనలు, అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. ఉద్యోగులకు ఎలాంటి నష్టం కలగకుండా, సంస్థ ప్రయోజనాలను కూడా కాపాడే విధంగా ముఖ్యమంత్రి ఆమోదంతో తుది విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు.

**అన్ని బస్సుల్లో ఏసీ సేవలే లక్ష్యం...** ప్రస్తుతం ాాాాాజ బస్సుల సగటు వయస్సు 7 సంవత్సరాలకు పైగా ఉందన్నారు. ప్రజలకు అత్యాధునిక సేవలు అందించేందుకు భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో నడిచే పల్లె వెలుగు సేవలు సహా అన్ని విభాగాల్లో దశలవారీగా పూర్తిస్థాయి ఎయిర్ కండీషన్డ్ విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు.

**శ్రీశక్తి, దివ్యాంగశక్తి పథకాల రీయింబర్స్మెంట్‌పై వివరణ...** ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన శ్రీశక్తి, దివ్యాంగశక్తి పథకాల కింద 100 శాతం రీయింబర్సుమెంట్ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా సుమారు రూ.350 కోట్లు, సంవత్సరానికి దాదాపు రూ.4,200 కోట్లు ాాాాాజ ఉద్యోగుల వేతనాల కోసం వ్యయం చేస్తోందని తెలిపారు. సంస్థ ఆర్థిక పరిస్థితి, అవసరాలను సమగ్రంగా పరిశీలించిన తరువాతే రీయింబర్సుమెంట్ విధానాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో అవసరమైతే ప్రభుత్వం మరింత సహకారం అందిస్తుందని చెప్పారు.

**నాణ్యత సమస్య తలెత్తకుండా +జజ విధానం అమలు...** విద్యుత్ బస్సుల సాంకేతికత ఇప్పటికీ అభివృద్ధి దశలోనే ఉందని, గత 5--6 సంవత్సరాలుగా మాత్రమే ఈ సాంకేతికత విస్తృతంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం నేరుగా ాా1 పద్ధతిలో కొనుగోలు చేస్తే నాణ్యతపై సమస్యలు తలెత్తే అవకాశముందని, అందుకే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా +జజ విధానాన్ని అమలు చేస్తోందన్నారు. అయినప్పటికీ ఉద్యోగుల ప్రయోజనాలు, నాణ్యత, దీర్ఘకాల నిర్వహణ, ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రత్యామ్నాయ విధానాలపై కూడా రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం కొనసాగిస్తోందని తెలిపారు.

**దశలవారీ వ్యయ నిర్వహణ...** ప్రతి సంవత్సరం సుమారు 2,000 బస్సులను ఒకేసారి కొనుగోలు చేస్తే దాదాపు రూ.3,000 కోట్ల భారీ పెట్టుబడి అవసరమవుతుందని తెలిపారు. అందువల్ల కిలోమీటరు ప్రాతిపదికన చెల్లింపులు చేసే విధానంలో ప్రభుత్వంపై ఒక్కసారిగా ఆర్థిక భారం పడకుండా, ఉద్యోగుల సేవలను గరిష్ఠంగా వినియోగించుకునే విధానాన్ని రూపొందిస్తున్నామని వివరించారు.

## దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :** రాష్ట్రంలో రైతులకు నమ్మకం, భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తోందని ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. స్థానిక గేట్ వే హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం సేకరణ చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలోనే 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని మంత్రి వెల్లడించారు. రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేయడం చారిత్రక విజయమన్నారు.ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్న 10 శాతం బ్రోకెన్ రైస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించడం రాష్ట్రానికి లభించిన గొప్ప గుర్తింపని ఆయన అన్నారు. ప్రతి ధాన్యం బస్తాకు క్యూఆర్ కోడ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం, వాట్సాప్ ద్వారా ధాన్యం నమోదు వంటి సాంకేతిక సంస్కరణలు పారదర్శకతను మరింత పెంచాయని తెలిపారు. గత సీజన్‌లో గన్నీ బ్యాగులు, గోదాములు, రవాణా వంటి అంశాల్లో ఎదురైన సమస్యలను గుర్తించి, ఈ ఖరీఫ్ నుంచి రైతు సేవా కేంద్రాల్లోనే గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచడం, రవాణా ఖర్చులను 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తేమ కొలతల్లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఒకే కంపెనీ, ఒకే మోడల్ మాయిశ్చర్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 90 శాతం పని పూర్తైందని, ఖరీఫ్ నాటికి 100 శాతం పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వరి ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను ముందుగానే అప్రమత్తం చేసి, వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు, రైతు సంఘాలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# జిల్లాలో 72.54 శాతం మేర ఫారాల డిజిటైజేషన్..



- ప్రక్రియలో వచ్చే మూడు రోజులు చాలా కీలకం
- ఓటర్లకు విస్తృత అవగాహన కల్పిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ఎన్టీఆర్ జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇంటింటి సర్వేను విజయవంతంగా పూర్తి చేయడంలో వచ్చే మూడు రోజులు చాలా కీలకమని.. ఓటర్లకు సహాయ సహకారాలు అందించడం ద్వారా ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఎ.కొండూరు మండలం, చీమలపాడులో పర్యటించారు. క్షేత్రస్థాయిలో సర్ కార్యకలాపాలను పరిశీలించి.. ఎన్యూమ రేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, ఫారాల డిజిటైజేషన్ పనులపై ఆరా తీశారు. అత్యంత పారదర్శకంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బీఎల్వోలు అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిజిటైజేషన్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. ఇటు ఓటర్లు, అటు బీఎల్ వోలు సహాయసహకారాలు అందించాలని సూచించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రక్రియను చేపడుతున్నామని తెలిపారు. ఓటర్లకు వివిధ మార్గాల ద్వారా సర్‌పై అవగాహన కల్పిస్తున్నామని.. ఎన్యూమరేషన్ ఫారాలు బీఎల్‌వోలకు అందజేసేలా ప్రోత్సహి స్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి ఓటర్లకు సహాయప డుతున్నట్లు తెలిపారు.72.54 శాతం డిజిటైజేషన్:జిల్లాలో 12,42,947 (72.54 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. తిరువూరులో 1,75,033 (83.87 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ జరగ్గా.. విజయవాడ పశ్చిమలో 1,64,943 (64.19 శాతం), విజయవాడ సెంట్రల్ 1,82,990 (65.87 శాతం), విజయవాడ తూర్పు 1,80,766 (67.02 శాతం), మైలవరం 2,20,238 (77.23 శాతం), నందిగామ 1,60,554 (77.38 శాతం), జగ్గయ్యపేటలో 1,58,423 (76.33 శాతం) మేర ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

# ప్రజాకేంద్రిత పాలనలో ఎన్టీఆర్ జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ శ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ప్రజాకేంద్రిత పాలన, గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ, వినూత్న కార్యక్ర మాల అమలులో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు పొం దిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. 2025, 2026 సంవత్సరాల్లో జిల్లాలోని ముప్పా ళ్ళ, నిడమానూరు, అంబాపురం, గొల్లపూడి, గుంటుపల్లి, గూడవల్లి గ్రామపంచాయతీలు సహా మొత్తం తొమ్మిది గ్రామపంచాయతీలు గ్రామపంచాయతీ అవార్డులు అందుకున్నాయని తెలిపా రు. అలాగే "వికాస్ సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ – ఎన్టీఆర్ వికాస్" కార్యక్రమానికి 2025లో స్కోచ్ సిల్వర్ అవార్డు, "ఇగ్నైట్ సెల్" కార్యక్రమానికి 2026లో స్కోచ్ గోల్డ్ అవార్డు లభించాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌కు హరితీకరణ, పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు చర్యలు, ప్రజా సేవల నాణ్యతకు గుర్తింపుగా మూడు ఐఎస్ఓ (ISO) సర్టిఫికెట్లు లభించాయని తెలిపారు.

అలాగే ఎకో ఫ్రెండ్లీ గణేష్, యోగాంధ్ర–2025 కార్యక్రమాలకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు, యోగా ప్రాచుర్యానికి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ సర్టిఫికెట్ లభించడం జిల్లాకు గర్వకారణమని అన్నారు.ఈ అవార్డులు జిల్లా యంత్రాంగం సమిష్టి కృషి, ప్రజాప్రతిని ధుల సహకారం, ప్రజల భాగస్వామ్యానికి దక్కిన గుర్తింపని పేర్కొన్న కలెక్టర్, భవిష్య త్తులోనూ పారదర్శక, సమర్థవంతమైన ప్రజా పరిపాలనతో ఎన్టీఆర్ జిల్లాను దేశానికి ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ అవార్డులను గురువారం కలెక్టరేట్ లో ఇంచార్జి మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించి కలెక్టర్ కు, టీం ఎన్టీఆర్ కు అభినందనలు తెలిపారు.



# డాక్టర్ శ్రీనివాస్ రావు కు లెగసీ హ్యూమానిటేరియన్ అవార్డు





## న్యాయ సేవల్లో నాయకత్వానికి కావేటికి అంతర్జాతీయ గుర్తింపు

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

కావేటి లా ఫర్మ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ అటార్నీగా, రామ్సేయర్ అండ్ అసోసియేట్స్ పి.సి. సంస్థలో ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ రావు కావేటి కి కెనడా లెగసీ హ్యూమానిటేరియన్ అవార్డు ఫర్ గ్లోబల్ అడ్వక సీ ప్రదానం చేశారు. న్యాయవృత్తి, మానవ హక్కు ల పరిరక్షణ, మానవతా సేవలు అంత ర్జాతీయ న్యాయ నాయకత్వంలో ఆయన చేసిన విశిష్ట కృషికి అంతర్జాతీయ పురస్కారాలు, గౌర వాల ను అందుకున్నారు. . డాక్టర్ కావేటి అంతర్జాతీయ న్యాయ రంగంలో చూపిన నాయకత్వం, వ్యక్తులు, వ్యాపార సంస్థలు, సంస్థాగత సంస్థలకు సంక్లిష్టమైన అంతర్జాతీయ న్యాయ సమస్యల పరిష్కారంలో అందించిన సేవలకు గాను ఇంటర్నేషనల్ కౌన్సెల్ లీడర్‌షిప్ అవార్డును కూడా అందుకున్నారు. మానవ హక్కులు, న్యాయ విద్య అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేసిన కృషికి గ్లోబల్ హ్యూమన్ రైట్స్ లీడర్‌షిప్ అవార్డుతో సత్కరించబడ్డారు. డాక్టర్ కావేటి హైదరాబాద్‌లో విద్యాభ్యాసం పూర్తి చేశారు. మూడు దశాబ్దాలకు పైగా అంతర్జాతీయ న్యాయరంగంలో సేవలందిస్తున్న ఆయన న్యాయ సేవలు అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, భారతదేశం, కెనడా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి అనేక దేశాలకు విస్తరించాయి. వలస చట్టాలు, అంతర్జాతీయ న్యాయం, కార్పొరేట్ చట్టం, వ్యాజ్యాలు, మధ్యవర్తిత్వం, కుటుంబ చట్టం, స్థిరాస్తి చట్టం వంటి పలు విభాగాల్లో ఆయన విశేష అనుభవాన్ని సంపాదించారు. భారతదేశంలో న్యాయ విద్యను పూర్తి చేసిన



అనంతరం, డా. కావేటి ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ నుండి అంతర్జాతీయ వ్యాపారం, వాణిజ్యం పన్నుల చట్టాల్లో మాస్టర్ ఆఫ్ లా పట్టాను పొందారు. అనంతరం యునైటెడ్ కింగ్‌డమ్‌లో సొలిసిటర్‌గా అర్హత సాధించారు. తర్వాత అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఉన్నత న్యాయ




విద్యను అభ్యసిస్తూ, కృత్రిమ మేధస్సు, న్యాయ వ్యాజ్యాలపై ప్రత్యేక దృష్టితో న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఆయనకు లభించిన గౌరవాలలో నెల్సన్ మండేలా అవార్డు, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ లీడర్‌షిప్ అవార్డు, అలాగే ఇంటర్నేషనల్ కౌన్సెల్ లీడర్‌షిప్ అవార్డు 2024 ముఖ్యమైనవి.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో సహకరించాలి

**–జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**మచిలీపట్నంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కోరారు.గురువారం మచిలీపట్నం ఉత్తర మండలం తహసీ ల్దార్ కార్యాలయంలో మచిలీపట్నం నియోజ క వ ర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, ఇంటింటి సర్వే, ఎన్యు మ రేషన్ ఫారాల డిజిటైజేషన్, అభ్యం తరాల పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న రాజకీయ పార్టీల సమావేశాలకు తాను లేదా జాయింట్ కలెక్టర్ స్వయంగా హాజరవుతున్నామని తెలిపారు. క్షేత్రస్థా యిలో రాజకీయ పార్టీలకు ఉన్న సందేహా లు, అపోహలను నేరుగా నివృత్తి చేయడంతో పాటు సర్ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేసేందుకు వారి సహకారం కోరడమే ఈ సమావేశాల ఉద్దేశమన్నారు.జూలై 14తో మొదటి దశ ముగియనున్నందున మిగిలిన కొద్ది రోజుల్లో ఇంటింటి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు కొంతమంది ఓటర్ల వద్ద ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే బీఎల్‌వోలకు అందజేయాలని కోరారు. మరణిం చిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, డూప్లికేట్ నమోదులు, గుర్తించలేని ఓటర్లకు సంబంధించిన జాబితాలను ఇప్పటికే బీఎల్‌వో లు, బీఎల్ఏలు, ఏఈఆర్‌వోలు, ఈఆర్ వోలకు అందజేశామని తెలిపారు. ఆ జాబితాల ఆధా రంగా సంబంధిత వివరాలను గుర్తించడం లో రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు ఎంతో శ్రమించి వేలాది మంది ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి ఫారా లు పంపిణీ చేసి తిరిగి సేకరిస్తున్నారని, వారికి బీఎల్ఏలు, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని సూచించారు.ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇప్పటికే మచిలీపట్నంలో చెత్త సేకరణ వాహనాల ద్వారా మైక్ ప్రకటనలు నిర్వహిస్తున్నామని, అదనంగా అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక ఆటోల ద్వారా విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజ లకు విజ్ఞప్తి చేస్తూ, తమ వద్ద ఉన్న ఎన్యుమరే షన్ ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తిచేసి బీఎల్‌వోకు అందజేయాలని కోరారు. ఫారం నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే బీఎల్‌వోలను లేదా నియోజకవర్గ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. ఎన్నికల సంఘం తరఫున అవసరమైన సహాయం అందిం చి ఫారాలను సేకరించే బాధ్యతను అధికారులు తీసుకుం టారని తెలిపారు.ఆరో గ్యకరమైన, ఖచ్చిత మైన ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని పేర్కొన్న కలెక్టర్, ఎన్నికల సంఘం మార్గదర్శ కాల ప్రకారం పూర్తిగా నిష్పక్షపాతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఓటరు, ప్రతి రాజకీయ పార్టీ ఈ ప్రక్రియలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమా వేశంలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ అంశంపై కూడా చర్చించి, రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేహాలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.



**మచిలీపట్నం నియోజకవర్గ హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్లు:**

ఎస్.ఐ.ఆర్. ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరే షన్ ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు, సహాయం అవసరమైనా లేదా ఇతర సమాచారం కోసం సంబంధిత హెల్ప్ డెస్క్‌ను సంప్రదించా లని జిల్లా కలెక్టర్ సూచించారు.తహసీల్దార్ వారి కార్యాలయం, మచిలీపట్నం (నార్త్): 9640029918 తహసీల్దార్ వారి కార్యాలయం, మచిలీపట్నం (సౌత్): 8897733535మున్సిపల్ కార్యాలయం, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్: 9398169847అదేవిధంగా, కృష్ణా జిల్లా కాల్ సెంటర్ – 1950 నంబర్‌ను కూడా సంప్రదించి అవసరమైన సమాచారం, సహాయాన్ని పొందవచ్చని తెలిపారు.సమావే శంలో మచిలీపట్నం నియోజకవర్గ ఈఆర్వో బందరు ఆర్డీఓ కే సాంబశివరావు, మచిలీపట్నం నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగ సత్యమ్మ అమ్మవారి 16 వ వార్షికోత్సవ వేడుకలు





జగ్గయ్యపేట, ప్రజాభూమి

జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని వి ఎస్ పి స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ ప్రాంగణం వద్ద గల శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారి 16వ వార్షికోత్సవ వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. వార్షికో త్సవం సందర్భంగా ఆలయ అర్చకులు టి.ఎల్ .ఎన్ ఆచార్యులు, కృష్ణ భరద్వాజ్ లు అమ్మ వారికి ఉదయం పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణలను నిర్వహించారు. అనంతరం జేఎల్ఎం పూర్వ ఇంచార్జ్ సి ఎన్ ఎస్ శాస్త్రి, లక్ష్మి దంపతులచే అమ్మవారికి చండీ హోమ కార్యక్ర మాన్ని వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ చింత శివ రామ శాస్త్రి (శివయ్య) ఆధ్వర్యంలో శాస్త్రో క్తంగా చండీ హోమ కార్యక్రమాలను నిర్వహించారు. జె ఎల్ ఎమ్ ఇంచార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వ ర్యంలో ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. జేఎల్ఎం ఉద్యోగ ప్రముఖులు హేమ నాయక్, తదితరులు, పూర్వ ఉద్యోగులు వి. ఆంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పామర్రు పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: పామర్రులో నిర్వహించాల్సిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని పరిపాలనా కారణాల దృష్ట్యా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జూలై 17వ తేదీన అదే వేదికలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.పామర్రు నియోజకవర్గ ప్రజలు ఈ మార్పును గమనించి, తమ వినతులు, సమస్యలతో జూలై 17న నిర్వహించే ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరై వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో కృష్ణా జిల్లా పురోగతిని వివరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం అమలుపై భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిష నర్ డాక్టర్ పవన్ కుమార్ శర్మ గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృష్ణా జిల్లాలో సర్ కార్యక్రమం పురోగతిని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ప్రతిరోజూ సుమారు 20 వేల నుంచి 25 వేల ఫారాల చొప్పున డిజిటైజేషన్ జరుగుతోందని, ఇదే వేగంతో కొనసాగితే రానున్న మూడు రోజుల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయగలమని జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ మేరకు జిల్లాలో సర్ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నా యని జిల్లా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తో పాటు ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వలంద పాలెం రామాలయం శంకుస్థాపన

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలోని మూడవ డివిజన్ వలందపాలెం కొట్టే వారి వీధిలో గురువారం ఉదయం వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన "మన రామాలయం" పునర్నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు మధ్య పురోహితులు శాస్త్రీయంగా హోమ పూజ కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపనను కలశ స్థాపనను చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ హిందూ బంధువులందరు పాత దేవాలయాలను పునర్నిర్మాణం చేయడం అభినందనీయమని దాతలు సహకరించాలని కోరారు. సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నంలో వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన మన రామాలయం అని రామాలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు కూడా జతపరచాలని కోరారు. రామాలయం నిర్మించే అరుదైన అవకాశం కమిటీకి దక్కిందని అన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం ఐక్యతకు నిదర్శనమని అన్నారు. కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ నగరంలోనూ చుట్టుపక్క గ్రామాలలో రామాలయాలు నిర్మాణం పెరగాలని ప్రజలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఇవన మణిబాబు, చంటి తెలుగుదేశం పార్టీ నాయకులు శేఖర్, వైఎస్ఆర్సిపి నాయకులు శీలం బాబ్జి మాదిరెడ్డి బాబా, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొట్టే జగన్మోహన్ రావు, తోట వి.వి.ఎస్ వరప్రసాదరావు, మిరియాల శివాజీ, కొట్టే సత్యనారాయణ, నల్లగోపుల సాయి, దాలిపర్తి నరసింహారావు, ఎర్రోజు సునీల్ బెజ కిరణ్,కొట్టే ఆంజనేయులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. భక్తులకు ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి

శుక్రవారం 10 జూలై 2026




## రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

రైతుల భూ హక్కులకు చట్టబద్ధ రక్షణే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

రైతుల ఆస్తి, భూ హక్కులకు పూర్తి చట్టబద్ధ రక్షణ కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార-పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరిపల్లిలో గురువారం నిర్వహించిన "మీ భూమి-మీ హక్కు" కార్యక్రమంలో అనంతసాగరం, పిన్న మరెడ్డిపల్లె, కనసానపల్లె గ్రామాల రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పాసుపుస్తకాలు భూ యాజమాన్యానికి అధికారిక ధ్రువీకరణగా ఉండటంతో పాటు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సేవలు పొందడంలో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు పి.యన్.వి. ప్రసాదు, ఎంపీడీవో అబ్దుల్ సలాం, అగ్రికల్చర్ ఏవో భవాని, హార్టికల్చర్ ఏవో ప్రియాంక, ఆర్ ఐ మహమ్మద్ యూనస్, తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు మండల స్థాయి అధికారులు , ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులు,చర్మకారులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

-దళిత సేన డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



డప్పు కళాకారులు,చర్మకారులు, లెదర్ వర్క్ చేసే కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సామాజిక భద్రతా పెన్షన్లను తక్షణమే మంజూరు చేయాలని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ డిమాండ్ చేశారు.దళిత సేన ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఏలూరు నగరంలోని ఫిల్ హౌస్‌పేట బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా అర్హులైన డప్పు కళాకారులు, చర్మకారులకు సంక్షేమ పెన్షన్లు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే పెన్షన్లు మంజూరు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమానికి దళిత సేన ఏలూరు జిల్లా ఇన్‌చార్జి గుంటూరు నవీన్ కుమార్ అధ్యక్షత వహించగా, నగర ఉపాధ్యక్షులు పొలిమేర రాజు,ప్రధాన కార్యదర్శి బేతపూడి నవీన్ కుమార్, కార్యదర్శి పోలిమెట్ల పండు పాల్గొన్నారు.

## ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పునాదులు

-మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలోని శ్రీ పంగిడమ్మ తల్లి ఆలయంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పునాదులని, దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక చైతన్యంతో సమాజంలో ఐక్యత, గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని సత్కరించగా, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హూపర్ కప్ సీజన్-7లో ఘనంగా 100వ మ్యాచ్


ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక కోటదిబ్బ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో జరుగుతున్న హూపర్ కప్ సీజన్-7 నైట్ క్రికెట్ టోర్నమెంట్‌లో సోమవారం 100వ మ్యాచ్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 100 కేజీల భారీ కేక్‌ను నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్. పెదబాబు, వన్‌టౌన్ సీఐ రామకృష్ణ, ప్రముఖులు చోడే బాలు, గుర్రం శివ కట్ చేసి వేడుకలను ప్రారంభిం చారు.అతిథులు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, క్రీడలు క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.గత 20 రోజులుగా విజయవంతంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ, మిగిలిన మ్యాచ్‌లను కూడా విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులు,వీక్షకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లవల్లి రైతులపై బనాయించిన కేసులను కొట్టివేసిన న్యాయస్థానం

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



నూజివీడు బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడ భూములలో నష్టపరిహారం కోరుతూ 2023లో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధిమరీదు .శివరామ కృష్ణ నాయకత్వంలో పోరాటం చేసిన 124 మంది రైతులు.భూములు కోల్పోయి న్యాయ పోరాటంకు దిగిన 23 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టిన నాటి జగన్ ప్రభుత్వం.ఇరు పక్షాల వాదనలు అనంతరం కేసును కొట్టివేసిన నూజివీడు స్పెషల్ మేజిస్ట్రేట్ వెల్పుల కృష్ణమూర్తి. రైతుల తరుపున వాదనలు వినిపించిన న్యాయవాది. గోళ్ళ ప్రసాద్ వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు కొట్టివేయ్యడంతో కోర్టు వద్ద మిఠాయిలు పంచుకొని ఆనందాలు పంచుకున్న రైతులు... ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గ నాయకులు మమ్మలనేనీ. సునీల్ కుమార్, వీర మహిళా విభాగం నాయకురాలు రామిశెట్టి తేజస్విని, న్యాయవాది గోళ్ల. ప్రసాద్, నాయకులు రేపాక రాజు, సాయి కృష్ణ, దోనవల్లి. వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు

ఏలూరులో అత్యాధునిక కొరియన్ స్టైల్‌తో

# "రాజా రాణి యూనిసెక్స్ లగ్జరీ సెలూన్" ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

నగరంలో అత్యాధునిక హంగులు, అంతర్జాతీయ ప్రమాణాలు, కొరియన్ స్టైల్ ఫ్యాషన్ కాన్సెప్ట్‌తో రూపొందించిన "రాజా రాణి యూనిసెక్స్ లగ్జరీ సెలూన్" నూతన శాఖను జిల్లా పరిషత్ కాంప్లెక్స్‌లోని షాపు నంబర్-10లో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించగా, ఏపీఎస్‌ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,నగర కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు,టీడీపీ నాయకులు గూడవల్లి వాసు దంపతులు సంయుక్తంగా ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు,బాల్య స్నేహితులు రేష్మ మరియు గీతాంజలి మీడియాతో మాట్లాడుతూ,జిల్లాలోనే తొలిసారిగా అత్యాధునిక కొరియన్ పెడిక్యూర్ టెక్నాలజీ, ఆధునిక హెయిర్ స్టైలింగ్, స్కిన్ కేర్, బ్రైడల్ మేకోవర్, ఫేషియల్, స్పా, ప్రీమియం గ్రూమింగ్ సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ప్రైవసీ,పూర్తి భద్రత, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఉత్పత్తులతో సేవలు అందించడమే తమ లక్ష్యమని రేష్మ పేర్కొన్నారు.ప్రతి వినియోగదారుడికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సేవలను అందిస్తూ, ఏలూరులో లగ్జరీ సెలూన్ అనుభూతిని కల్పించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులు సెలూన్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక సౌకర్యాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.ఏలూరు నగర ప్రజలకు అత్యుత్తమ బ్యూటీ, గ్రూమింగ్ సేవలను అందించే కేంద్రంగా "రాజా రాణి యూనిసెక్స్ లగ్జరీ సెలూన్" నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆగిరిపల్లిలో రూ. 51 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

- రూ.3 కోట్లతో ఉన్నత పాఠశాల మోడల్ స్కూలుగా అభివృద్ధి
- గ్రామాభివృద్ధి, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: కొలుసు పార్థసారథి





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలో రూ. 27 లక్షలతో ఆర్ అండ్‌బి ప్రధాన రహదారి పక్కన నిర్మించనున్న డ్రైనేజీ, రూ. 24 లక్షలతో మార్కెట్ యార్డులో నిర్మించనున్న రైతు బజార్ దుకాణాల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి గురువారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఆగిరిపల్లి ఉన్నత పాఠశాలను రూ. 3 కోట్లతో మోడల్ స్కూలుగా అభివృద్ధి చేసేందుకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆమోదం తెలిపారని చెప్పారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తూ రైతు బజార్లను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ నిర్మాణంతో పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు రైతు బజార్ దుకాణాల ద్వారా రైతులు నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డి ఈ బాబురావు, డబ్ల్యూ ఐ బ్రహ్మజీ, మార్కెట్ యార్డ్ ఏడి వి మహేంద్ర నాథ్, ఈ ఈ కే శేషగిరిరావు, డి ఈ వి మల్లేశ్వరరావు చైర్మన్ కుంపటి అరుణ, డైరెక్టర్లు బెజవాడ శ్రీనివాసరావు జోషి బాబు, ముక్కు శివ లీల ఎంఆంఓ పివిన్వి ప్రసాద్, ఎంపీడీవో అబ్దుల్ సలాం, నక్కన బోయిన వేణు, మదుపల్లి గోపాల్ మాదల సత్య కుమార్ , మాటూరి రవికాంత్ మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గొడ్డలి పార్టీతో జాగ్రత్తగా ఉండండి ఆస్తి లాగేసుకుంటారు

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామములో రైతుల మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 731, మంది రైతుల, భూయజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. 90 శాతం పాసుపుస్తకాలు పంపిణీ చెయ్యడం జరిగిందని, మిగిలినవి త్వరితగతిన పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అర్ధరాత్రి అయిన మొత్తం పాసు పుస్తకాలు పంపిణీ చేసి వెళ్లాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రైతులు భూహక్కులు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని, అందుకు అనుగుణంగా సర్వేపూర్తి అయిన ప్రతి రైతుకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అధికారులు అలసత్వం, నిర్లక్ష్యం తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఒక గ్రామానికి వెళ్ళి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నారని, అదేవిధంగా రాష్ట్ర మంత్రులు కూడా పంపిణీ చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రాష్ట్రంలో, నియోజవర్గం, గ్రామాల్లో వైసీపీ పార్టీవారు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు నమ్మరని, మనమంతా తిప్పికొట్టాలని అన్నారు. గత పాలకులు చిచ్చుపెట్టి భూవివాదాలు సృష్టించి, రికార్డులు తారుమారు చేశారన్నారు.గత ప్రభుత్వం ల్యాండు టైటిలింగు యాక్టు పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి భూమి కాజేసేందుకు గత పాలకులు ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన భూమి రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. పాసు పుస్తకాల్లో గత పాలకులు తమ ఫోటో ముద్రిస్తే మన ప్రభుత్వం రాజ ముద్ర ముద్రించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండు టైటిలింగు యాక్టును తక్షణం రదు చేసి భూమి యాజమాన్య హక్కుల్ని రక్షించామని అన్నారు. భూమి మీదైతే ఫోటోలు వారివి ముద్రించు కుని, పొలం సరిహద్దు రాళ్లపై కూడా బొమ్మలు ముద్రించు కున్నారని అన్నారు. రీ సర్వే చేయటంతో పాటు రైతుల్ని భాగస్వాములను చేసి వివరాలను తనిఖీ చేసి, ఈకేవైసీ చేశాక పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి రైతులకు అందిస్తున్నామని అన్నారు. తప్పులు లేకుండా పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా వచ్చి నేరుగా భూయజమానుల్ని, రైతులను కలిసి ఈ పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ చేసిన దుర్మార్గాన్ని పరిష్కరిస్తూ, భూ రికార్డులను ప్రక్షాళన చేసేందుకు 3 ఏళ్ల సమయం పట్టిందని అన్నారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసు పుస్తకంలో గల క్యూఆర్ కోడ్ లను వివరిస్తూ వాటిని స్కాన్ చేసినట్లయితే పట్టాదారు వివరములు, భూమి వివరాలు విస్తీర్ణం, స్కెచ్ మరియు రూటు మ్యాప్, శాటిలైట్ ఇమేజి కూడా చూసుకొనవచ్చునని మంత్రి రైతులకు వివరించారు.రెవిన్యూ సమస్యలను 2027 మార్చికి పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు,మండల అభివృద్ధి అధికారి, వివిధ శాఖలు అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఐ,వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయం, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, మండల, గ్రామ నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం.. క్రమం తప్పని పరీక్షలతో సురక్షిత మాతృత్వం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భిణులు సమతుల్య పోషకాహారం తీసుకుం టూ క్రమం తప్పకుండా గర్భధారణ పరీక్షలకు హాజరుకావాలని, వైద్యులు సూచించిన తేదీల్లో తప్పనిసరిగా పునఃపరిశీలన చేయించుకోవాలని సూచించారు. గర్భిణులకు రక్త పరీక్షలు, ఉదర పరీక్షలు నిర్వహించి తల్లి, గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. గర్భధారణ సమయంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, వైద్యుల పర్యవేక్షణలో ప్రస వం వరకు అన్ని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు టీనా, మహిత, నరేంద్రకృష్ణ, జ్ఞాన సందీప్, మంజులాదేవి, సంధ్యాప్రియతో పాటు ఏఎన్‌ఎంలు, మధ్యస్థాయి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లు, పీహెచ్‌సీ సిబ్బంది, గర్భిణీలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి అండగా నిలిచిన మంత్రి కందుల దుర్గేష్

- బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ.. నిడదవోలు క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన మునిపల్లె గ్రామస్థుడు మానుపాటి పెద్ద పోసియ్య
- కన్నీరుమున్నీరైన బాధితుడి దీనస్థితి చూసి తీవ్రంగా చలించిపోయిన మంత్రి కందుల దుర్గేష్
- "నేనున్నాను.. అధైర్యపడకండి" అంటూ భరోసానిచ్చి, బసవతారకం హాస్పిటల్‌లో ఉచిత చికిత్సకు తక్షణ ఏర్పాట్లు చేసిన మంత్రి దుర్గేష్
- మంత్రి దుర్గేష్ స్పందనపై హర్షం వ్యక్తం చేసిన బాధిత కుటుంబం



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు మండలం మునిపల్లె గ్రామానికి చెందిన 37 ఏళ్ల మానుపాటి పెద్ద పోసియ్య బోన్ క్యాన్సర్ బారిన పడి, చికిత్సకు రూపాయి లేక దిక్కుతోచని స్థితిలో తన భార్యతో కలిసి గురువారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయానికి వచ్చి మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి తమ సమస్య విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కన్నీరుమున్నీరవుతూ "ఎలాగైనా నా ప్రాణాలు కాపాడండి సార్" అని వేడుకుంటున్న ఆ యువకుడి ఆవేదన, ఆయన భార్య కళ్లల్లోని బాధ మంత్రి దుర్గేష్ మనసును కలచివేసింది. వెంటనే స్పందించిన మంత్రి దుర్గేష్ క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న ఆ కుటుంబానికి ధైర్యం చెబుతూ "బాధపడకండి.. ఈ కష్టంలో మీరు ఒంటరి కాదు, మేమున్నాం! మీకు పూర్తి ఉచితంగా వైద్యం చేయించి, పరిపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఇంటికి పంపే బాధ్యత మాది" అంటూ కొండంత భరోసానిచ్చారు.వెంటనే హైదరాబాద్‌లోని ప్రముఖ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన ఉచిత వైద్యం అందించాల్సిందిగా కోరారు. తక్షణమే అధికారిక రిఫరెన్స్ లెటర్ సిద్ధం చేయాలని తన అడిషనల్ పీఎస్ రమణను ఆదేశించారు. అంతేకాకుండా, వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లేందుకు కూడా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబ పరిస్థితిని గమనించి ఆ కుటుంబానికి దారి ఖర్చుల నిమిత్తం తనే స్వంతంగా కొంత నగదు సాయం అందించి మంత్రి దుర్గేష్ మానవత్వం చాటుకున్నారు.మంత్రి కందుల దుర్గేష్ చూపిన మానవత్వానికి, అందించిన కొండంత భరోసాకు పెద్ద పోసియ్య కుటుంబ సభ్యులు చేతులు జోడించి, కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

### మూలస్థానంలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఆలమూరు మండలం మూలస్థానంలో గ్రామస్తుల విరాళాలతో నిర్మించిన శ్రీ ఉమామూలేశ్వర స్వామి బస్ షెల్టర్ ను గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. బస్సు షెల్టర్ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను ఆయన అభినందించారు. ఈ బస్సు షెల్టర్ ప్రయాణికులందరికీ మరీ ముఖ్యంగా మహిళలు, విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుని ఏరియా ఆసుపత్రిని 200 పడకల పెద్దాస్పత్రిగా తీర్చిదిద్దుతాం

### ప్రభుత్వ విప్ యనమల దివ్య..

ప్రజాభూమి ప్రతినిధి– తుని

తుని ఏరియా ఆసుపత్రికి అటు ప్రభుత్వ పరంగానూ, ఇటు కార్పోరేట్ సంస్థల సహకారంతో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్ శ్రీమతి యనమల దివ్య అన్నారు. తేటగుంటలోని కూటమి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ, వందేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ ధర్మాస్పత్రిని 200 పడకల పెద్దాస్పత్రిగా తీర్చిదిద్దే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, దీనికి సంబంధించిన ప్రభుత్వ అనుమతులు కూడా త్వరలోనే లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు సైతం కార్పోరేట్ స్థాయిలో అత్యంత మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ధ్యేయంగా ఈ వసతుల కల్పన చేపడుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ



ఆసుపత్రిలో ఫిజియోథెరపీతో పాటు మరికొన్ని అత్యాధునిక వైద్య యూనిట్లను సమకూర్చేందుకు కెనరా బ్యాంక్ తమ సామాజిక బాధ్యత నిధుల నుండి 30 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో కెనరా బ్యాంక్ ఉన్నతాధికారులు ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి ప్రభుత్వ విప్ శ్రీమతి యనమల దివ్య, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ మరియు ఇతర వైద్య విభాగాలను అధికారికంగా ప్రారంభించారు.



ఈ నూతన వైద్య విభాగాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మోతుకూరి వెంకటేష్, మల్ల గణేష్, పరవాడ తాతబాబుతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

విద్యుత్ భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని విద్యుత్ తనిఖీ అధికారి పి.బాలకృష్ణ పేర్కొన్నారు. కోరమండల్ ఎరువుల కర్మాగారంలో నిర్వహించిన విద్యుత్ భద్రతా వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకృష్ణ మాటాడుతూ ప్రధానంగా కర్మాగారంలో పనిచేసే సిబ్బంది విద్యుత్ భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కోరమండల్ కర్మాగారంలో పాటిస్తున్న విద్యుత్ భద్రతా విధానాలను కొనియాడారు. మెయింటెనెన్స్ హెడ్ కమల్ కుమార్ మాట్లాడుతూ కర్మాగారంలో అమలు చేస్తున్న విద్యుత్ భద్రతా ప్రమాణాల విధానాలను సిబ్బందికి వివరించారు. కాకినాడ కోరమండల్ యూనిట్ హెడ్ జగన్నాథన్ మాట్లాడుతూ పరిశ్రమల్లో విద్యుత్ ఆవశ్యకత గృహంలో విద్యుత్ వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ లీడర్ నూకరాజు మాట్లాడుతూ పరిశ్రమలో విద్యుత్ భద్రతా విధానాన్ని కొనియాడారు. హెచ్ ఆర్ పద్మనా



భం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రికల్ సేఫ్టీ పాటించాలని కోరారు. అనంతరం విద్యుత్ భద్రతపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ఉద్యోగులకు మరియు కాంట్రాక్ట్ సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ హెడ్ గంగాధర్, ఇంజనీర్లు సుబ్బరాజు, వివేక్, సిద్దార్ధ, శ్రీనివాసకుమార్, వెంకటదుర్గ, వెంకటరాయలు, రామరాజు ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలి. విద్యుత్ భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని విద్యుత్ తనిఖీ అధికారి పి.బాలకృష్ణ పేర్కొన్నారు. కోరమండల్




ఎరువుల కర్మాగారంలో నిర్వహించిన విద్యుత్ భద్రతా వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకృష్ణ మాట్లాడుతూ ప్రధానంగా కర్మాగారంలో పనిచేసే సిబ్బంది విద్యుత్ భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కోరమండల్ కర్మాగారంలో పాటిస్తున్న విద్యుత్ భద్రతా విధానాలను కొనియాడారు. మెయింటెనెన్స్ హెడ్ కమల్ కుమార్ మాట్లాడుతూ కర్మాగారంలో అమలు చేస్తున్న విద్యుత్ భద్రతా ప్రమాణాల విధానాలను సిబ్బందికి వివరించారు. కాకినాడ కోరమండల్ యూనిట్ హెడ్ జగన్నాథన్ మాట్లాడుతూ పరిశ్రమల్లో విద్యుత్ ఆవశ్యకత గృహంలో విద్యుత్ వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియ న్ లీడర్ నూకరాజు మాట్లాడుతూ పరిశ్రమలో విద్యుత్ భద్రతా విధానాన్ని కొనియాడారు. హెచ్ ఆర్ పద్మనాభం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రికల్ సేఫ్టీ పాటించాలని కోరారు. అనంతరం విద్యుత్ భద్రతపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ఉద్యోగులకు మరియు కాంట్రాక్ట్ సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ హెడ్ గంగాధర్, ఇంజనీర్లు సుబ్బరాజు, వివేక్,సిద్దార్ధ, శ్రీనివాసకుమార్, వెంకటదుర్గ, వెంకటరాయలు, రామరాజు ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం మాజీ ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి మృతి

### అంత్యక్రియల్లో పాల్గొని పార్థివదేహాన్ని మోసిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

మాజీ ఉప సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొలుగూరి మునిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందడం తీవ్ర విషాదకరమని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గొలుగూరి మునిరెడ్డి పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో ముందుండి నడిపిస్తూ కార్యకర్తలకు అండగా నిలిచారని, అలాగే రావులపాలెం గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ, ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన మరణంతో రావులపాలెం గ్రామం ఒక మంచి ప్రజానాయకుడిని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక నిబద్ధత కలిగిన సీనియర్ నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఈ సందర్భంగా మునిరెడ్డి నివాసానికి చేరుకున్న చిర్ల జగ్గిరెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ తర్వాత మునిరెడ్డి



అంత్యక్రియలో పాల్గొని పార్థివ దేహాన్ని మోసి తుది వీడ్కోలు పలికారు. మునిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని చిర్ల జగ్గిరెడ్డి ప్రార్థించారు. అనంతరం మునిరెడ్డి పార్థివ దేహాన్ని స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద కార్యకర్తల సందర్శనర్థమై ఉంచారు. అక్కడినుండి మార్గమధ్యంలో ఉన్న ఆయన సొంత పొలం వద్దకు తీసుకువెళ్లి అక్కడినుండి జొన్నాడ వద్ద ఉన్న స్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా ఈతకోటలో శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయ 41వ వార్షికోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

మండలంలోని ఈతకోట గ్రామం కొత్త సెంటర్‌లో జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారి పెద్దగుడి 41వ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ జనిపిరెడ్డి గోవిందు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణాచార్యులు (నాని) అమ్మవారికి ప్రత్యేక పూజలు, విశేష అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలకగా, అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చలివిడి, పానకాలను సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తెలు

### రావులపాలెంలో భావోద్వేగ ఘటన.. సంప్రదాయాలను అధిగమించి అంత్యక్రియలు నిర్వహించిన ఇద్దరు కుమార్తెలు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కుమారుడు లేకపోయినా తండ్రిపై ఉన్న అపారమైన ప్రేమ, బాధ్యతను చాటుతూ ఇద్దరు కుమార్తెలు స్వయంగా తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన రావులపాలెంలో హృదయాలను కదిలించింది. రావులపాలెంకు చెందిన దొంకిన సుబ్రహ్మణ్యం (39) బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆయనకు భార్య మంగాదేవి, కుమార్తెలు కళ్యాణి, గాయిత్రి ఉన్నారు. కుటుంబంలో కుమారుడు లేకపోవడంతో తండ్రి అంతిమ సంస్కారాల బాధ్యతను కుమార్తెలే భుజాన వేసుకున్నారు. తండ్రి పాడెను స్వయంగా భుజాన మోసిన కళ్యాణి,



గాయిత్రి శ్మశానవాటిక వరకు వెళ్లి సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం తండ్రికి తలకొరివి పెట్టి తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు. ఈ హృదయవిదారక దృశ్యాలను చూసిన బంధువులు, గ్రామస్తులు భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. తండ్రి తమను జీవితాంతం ఎంతో ప్రేమగా పెంచారని, ఆయనకు చివరి వీడ్కోలు చెప్పడం తమ బాధ్యతగా భావించామని కుమార్తెలు తెలిపారు. సమాజంలో మారుతున్న ఆలోచనలకు ఈ ఘటన నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడగా, కుమార్తెల ధైర్యం, తండ్రిపట్ల వారి అనురాగాన్ని స్థానికులు ప్రశంసించారు. ఈ ఘటన కుమార్తెలు కూడా కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగలరనే సందేశాన్ని సమాజానికి చాటిందని పలువురు పేర్కొన్నారు.

## వి.ఆర్.పురం మండలానికి నూతన ఎంఈవోను నియమించాలి

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

మండలానికి నూతన విద్యా శాఖాధికారిని నియమించాలని ఏపీ యూటీఎఫ్ మండల కమిటీ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( ఏపీ యూటీఎఫ్ ) మండల కమిటీ అత్యవసర సమావేశంను నూనె. రామకృష్ణ అధ్యక్షతన స్థానిక విద్యా వనరుల కార్యాలయంలో గురువారం నిర్వహించారు. యూ. టి. యఫ్ జిల్లా సహాధ్యక్షులు సోడే. నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి ఎన్. జగదీశ్ లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషి ఫలితంగా ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించారనీ, ప్రైమరీ పాఠశాలలో కూడా



విద్యార్థుల సంఖ్య ఈ ఏడాది పెరిగిందన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఖాళీ గా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. గతంలో మండల విద్యాశాకాధికారిగా పని చేసిన అధికారి జూన్ లో పదవీ విరమణ చేయాడం వలన ఉపాధ్యాయులకు సంబందించిన జీతాలు చేయడానికి, విద్యా, సర్వీస్ సమస్యలు పరిష్కరించటానికి జిల్లా అధికారులు చొరవ తీసుకొని వి. ఆర్. పురం మండలానికి నూతన మండల విద్యాశాధికారిని నియమించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధి కి ఉపాధ్యాయుల కృషి ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టి. ప్రసాద్, టి. అర్జున్, బి. పవన్, వెంకటేష్ బాబు, కె. రమేష్, వెంకటరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి కందుల దుర్గేష్ సానుకూల స్పందన



ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

తూర్పుగోదావరి జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో గల 90 గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్న 'శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం' కార్మికులు గురువారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ ని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళ్తే.. గత 20 ఏళ్లుగా ఐదు మండలాల్లోని సుమారు 2,90,000 మంది జనాభాకు ఈ పథకం ద్వారా నిర్విరామంగా మంచి నీరు అందుతోందని, సరైన నిధుల కేటాయింపు లేకపోవడం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్ట్ నిర్వహణ లోపించి, ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో గత 7 నెలలుగా జీతాలు అందక, సైట్ మెయింటెనెన్స్ నిధులు విడుదల కాక పథకంలో పనిచేస్తున్న 56 మంది కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు 'ఆప్కాస్' ద్వారా ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు అందేలా శాశ్వత పరిష్కారం చూపాలని కార్మికులు మంత్రి దుర్గేష్ ను కోరారు. గతంలో మంత్రి దుర్గేష్ , నాటి కలెక్టర్ చొరవతోనే తమకు వేతనాలు అందాయని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. కార్మికుల వినతిపై మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందిస్తూ.. లక్షలాది మందికి దాహార్తిని తీర్చే ఈ ప్రతిష్టాత్మక పథకం సక్రమంగా సాగేలా, సత్యసాయి బాబా ఆశయాలకు అనుగుణంగా కార్మికుల వేతనాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### తుని రైల్వే అండర్ పాస్‌లో 'చీకటి' రాజ్యం.. ప్రమాదాల అంచున వాహనదారులు..

ప్రజాభూమి ప్రతినిధి–తుని



తునిపట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారికి అత్యంత కీలకమైన రైల్వే అండర్ పాస్ (సబ్‌వే) ప్రస్తుతం అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. నిత్యం వేలాది మంది ప్రయాణికు లు, వాహనదారులు రాకపోకలు సాగించే ఈ అండర్ పాస్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ముఖ్యంగా సబ్‌వే లోపల అమర్చిన విద్యుత్ దీపాలు (లైట్లు) పూర్తిగా పనిచేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనల మధ్య ప్రయాణం చేయాల్సి వస్తోంది. అండర్ పాస్ లోపల వెలుతురు కోసం ఏర్పాటు చేసిన ట్యూబ్ లైట్లు, వాటి వైరింగ్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైపోయింది. వైర్లు ఊడిపోయి, లైట్లు ఒక పక్కకు వాలిపోయి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. పగటిపూట కూడా సబ్‌వే లోపల సరిగ్గా వెలుతురు లేక చీకటిగా మారుతుండగా, రాత్రి వేళల్లో పరిస్థితి మరీ ఘోరంగా తయారవుతోంది. ఈ అంధకారం కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. సాయంత్రం దాటితే చాలు ఈ అండర్ పాస్ గుండా నడిచి వెళ్లాలంటే స్థానిక మహిళలు, వృద్ధులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. మరోవైపు ఈ ఘోర అంధకారాన్ని ఆసరాగా చేసుకుని ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ఈ అండర్ పాస్‌లో లైట్లను పునరుద్ధరించి, ప్రయాణికులకు రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

### ఈ నెల 10న పిఠాపురంలో "వన్ మంత్-వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమం

పిఠాపురం పాడా కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి 1గంట వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీల స్వీకరణ

జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్


ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ



రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని జూలై 10న పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(పాడా) కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల10వ తేదీ, శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం కింద పిఠాపురం నియోజకవర్గం ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిఠాపురం వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కోరారు. అలాగే డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు శుక్రవారం పిఠాపురం పాడా కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉదయం 9:30 నిమిషాలకే విధిగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### మండల లోక్ అదాలత్ సభ్యుడిగా సుప్రీంకోర్టు న్యాయవాది పుప్పాల శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.



జాతీయ లోక్ అదాలత్ నిర్వహణలో భాగంగా కొత్తపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు రెండో బెంచ్‌కు మండల లోక్ అదాలత్ సభ్యుడిగా సుప్రీంకోర్టు న్యాయవాది పుప్పాల శ్రీనివాస్‌ను నియమించారు. ఈ మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి సాయి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యుడిగా సేవలం దిస్తున్న పుప్పాల శ్రీనివాస్‌కు న్యాయవాద వృత్తిలో 43 సంవత్సరాల అనుభవం ఉంది. గతంలో ప్రభుత్వ న్యాయవాదిగా (గవర్నమెంట్ ప్లీడర్) కూడా ఆయన సేవలందించారు. అదనంగా సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో నిర్వహించే మీడియేషన్, కన్సిలియేషన్ కార్యక్రమాలకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను కూడా ఆయన పొందారు. ఆయన నైపుణ్యం, అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు న్యాయవర్గాలు పేర్కొన్నాయి. పుప్పాల శ్రీనివాస్ నియామకాన్ని బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు. జూలై 11న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి ఆయన సేవలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సర్కారు నిర్లక్ష్యానికి 6 మంది గంగపుత్రులు బలి

### కోటి రూపాయలు నష్ట పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి!

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ప్రాణాలకు తెగించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయంతో పాటు విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్న మత్స్యకారుల పట్ల కూటమి ప్రభుత్వం రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నది అని చెప్పడానికి నిన్నటి దినం బోటు బోల్తా పడి ఆరు మంది మత్స్యకారులు గల్లంతైన సంఘటనే నిలువెత్తు సాక్ష్యం. కె.వి రమణ, మాజీ డైరెక్టర్, బెస్త కార్పొరేషన్, అనంతపురం మాట్లాడుతూ 4వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సంఘటన జరిగితే 5వ తేదీ ఉదయం 8 గంటల వరకు రెస్క్యూ ప్రారంభించలేదు. ఈ నిర్లక్ష్యమే 6 మంది మత్స్యకారులను బలి తీసుకుంది. గాలింపు ముగిసిందని ప్రకటించేసి చేతులు దులుపుకున్నారు. నాలుగో తేదీ రాత్రి 11:30 గంటలకు ప్రమాదం పై సమాచారం అందిందని వెంటనే మరుసటి రోజు ఉదయం గాలింపు చర్యలు ప్రారంభించామని మెరైన్ ఐజి గోపీనాథ్ జెట్టి చెబితే, మాకు ఐదో తేదీ ఉదయం సమాచారం వచ్చిందని వెంటనే రిస్క్యూ ఆపరేషన్ ప్రారంభించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మత్స్యశాఖ కమీషనర్ రామ్ శంకర్ నాయక్ పరస్పర విరుద్ధమైన



మాటల వెనక ప్రభుత్వం నిర్లక్ష్యం కనబడుతుంది. 4 తేదీ శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు బోటు బోల్తా పడింది. 12 గంటల పాటు సముద్రంలో ఈది అలసిపోయి, తెల్లారే వరకు ఊపిరి బిగబట్టుకొని గాలించేందుకు రావాల్సిన బోటు వస్తుందని అంత వరకు బతికే ఉండాలని పాల్గొన్నారు, కానీ ఎవరూ రాలేదు. దూరంగా కనిపించిన చైనా షిప్ వద్దకు చేరుకునేసరికి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలు అయింది, కనీసం ఉదయం ఆరు ఏడు గంటలకైనా మా దగ్గరికి ఎవరైనా వచ్చి ఉంటే నలుగురైదుగురం బతికే వాళ్ళమని బోటు ప్రమాదంలో మృత్యుంజయుడుగా బయటపడిన కారు చిన్నా మాటలు కలిచి వేస్తాయి. 4వ తేదీరాత్రి 8:30 గంటలకే రెవెన్యూ విభాగానికి సమాచారం వస్తే మరుసటి రోజు ఉదయం వరకు ఎందుకు రిస్క్యూ ఆపరేషన్ మొదలు పెట్టలేదు? అత్యంత కీలకమైన ఎనిమిది గంటలు ఎందుకు వృథా చేశారు? చీకట్లో సైతం గాలింపు చర్యలు చేపట్టే అత్యాధునిక రాడార్, హెలికాప్టర్ వ్యవస్థలు, కోర్టు కార్డు దళాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఎందుకు చేపట్టలేదు? వెంటనే రెస్క్యూ టీమ్ రంగంలో దిగి ఉంటే ఆ ఏడుగురు ఇప్పుడు వారి ఇళ్లలో ఉండేవారు కదా? మత్స్యకారుల ప్రాణాలకు విలువ లేదనే కదా? ఇదే ప్రమాదం ముఖ్యమంత్రి, ప్రధానమంత్రులకు జరిగి ఉంటే ఇంత నిర్లక్ష్యం వహించేవారా? అని ఇదే ప్రమాదం నుంచి బయటపడిన చిన్నా అడుగుతున్నాడు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. గల్లంతయిన మత్స్యకారుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, పది లక్షల రూపాయలు పరిహారం అందించాలన్న ప్రభుత్వ ఆలోచన మంచిది కాదు. తోటి మత్స్యకారునికి న్యాయం చేయకుండా ఆప్ కాఫ్ చైర్మన్, మంత్రితో



కలిసి హెలికాప్టర్లో వస్తున్న దృశ్యాలను మాధ్యమాలలో ప్రచారం చేసుకోవడం కాదు, కోటి రూపాయలు నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి, జరిగిన ప్రమాదంపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు. సముద్ర తీరంలో గల్లంతై విశాఖపట్నం హార్బర్ కు 10 నాటికా మైళ్ళ దూరంలో చనిపోయిన మత్స్యకారులు. ప్రాణాలతో బయటపడిన బోటు డ్రైవర్ కారి చిన్నకి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ షీలానగర్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతనిని పరామర్శించి ధైర్యం చెప్పి.. రూ.40,000 సాయం అందించారు.

## డిమాండ్ల సాధన కోసమే ఉద్యమ సన్నద్ధ సభ

### -డిమాండ్లు సాధించే వరకు ఉద్యమమే...

### -ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ మైనుద్దీన్ పిలుపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన 21 డిమాండ్ల సాధన కోసం ఈ నెల 21వ తేదీన అనంతపురంలో నిర్వహించనున్న ఉద్యమ సన్నద్ధం మహాసభను విజయవంతం చేయాలని ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.హెచ్.ఎం. మైనుద్దీన్ పిలుపునిచ్చారు. ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఉద్యమ కార్యాచరణ కమిటీ ఆదేశాల మేరకు గురువారం హిందూపురం ఆర్టీసీ డిపోలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనుద్దీన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను రూపొందించామని తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన 21 డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఉద్యోగి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు రావాలని, ఐక్యతతో పోరాటం చేస్తేనే ఫలితాలు సాధించగలమన్నారు. ఈ నేపథ్యంలో జూలై 21న అనంతపురంలో నిర్వహించే ఉద్యమ సన్నద్ధం సభకు హిందూపురం డివిజన్ పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సభ ద్వారా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి జిల్లా వైస్ చైర్మన్, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి మల్లికార్జున, జోనల్ సభ్యుడు బాబయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయభారతి, కోఆపరేటివ్ శాఖ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, హెడ్‌మాస్టర్ల జిల్లా కార్యదర్శి మనోజ్, మున్సిపల్ ఉద్యోగుల జిల్లా కార్యదర్శి శంకర్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది ఎస్సీ సబ్ ప్లాన్ కి రూ. 20,643 కోట్లు

**జనవరి లోపు 100 శాతం నిధులు ఖర్చు చేయాలి**
**ఎస్సి సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే సహించేది లేదు**
**సబ్ ప్లాన్ నిధులు ప్రతి ఒక్క రూపాయి ఎస్సిలకే వినియోగించాలి**
**ఎస్సిలు సమాజంలో అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం**
**ఎస్సీల అభివృద్ధి కోసం అధికారులంతా చిత్త శుద్ధితో పనిచేయాలి**
**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:



ఎస్సి సబ్ ప్లాన్ నిధులు వంద శాతం ఖర్చు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి అధ్యక్షతన నోడల్ ఏజన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సి సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై చర్చించారు. ఇప్పటివరకు ఎస్సి ప్లాన్ నిధులు ఎంత మేర ఖర్చు చేశారో డిపార్ట్మెంట్ల వారీగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఈ ఏడాది ఎస్సి సబ్ ప్లాన్ కి రూ. 20,643 కోట్లు కేటాయించాం. ఆ నిధుల్ని జనవరి లోపు 100 శాతం ఖర్చు చేయాల్సిందేనన్నారు. డిపార్ట్మెంట్ల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని నిధుల్ని వినియోగించుకోవాలన్నారు. ఎస్సి సబ్ ప్లాన్ నిధుల్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని, సబ్ ప్లాన్ నిధులు ప్రతి ఒక్క రూపాయి ఎస్సిలకే వినియోగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధుల్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఎస్సిలు సమాజంలో అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమని, ఎస్సిల అభివృద్ధి కోసం అధికారులంతా చిత్త శుద్ధితో పనిచేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు లావణ్య వేణి, మత్స్యశాఖ ఎక్స్ అఫీషియో కమీషనర్ రామ్ శంకర్ నాయక్,స్త్రీ శిశు, వయోవృద్ధుల సంక్షేమం శాఖ డైరెక్టర్ యం.వేణు గోపాల్ రెడ్డి,లిడ్ క్యాప్ ఎండి ప్రసన్న వెంకటేశ్,సిడిఎంఏ జి.సంపత్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

### ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రాష్ట్రంలో కూటమి నాయకుల దౌర్జన్యాల ఎక్కువయ్యాయని, కాలము ఎప్పుడు ఒకే మాదిరి ఉండదు మనకు మంచి రోజులు వస్తాయి, సహనంగా పనిచేయండి, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ పెంచడంతో సామాన్యులతో పాటు రైతులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. నిత్యవసర సరుకులు వంటనూనెలు అమాంతంగా కూటమి ప్రభుత్వంలో పెరిగాయన్నారు. ప్రతి కార్యకర్త సహనంగా పనిచేయాలని మనకు మంచి రోజులు మళ్లీ వస్తాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## నేడు అంగన్‌వాడీల కలెక్టరేట్ ముట్టడి -కనీస వేతనం అమలు చేయాలి

### -ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణ, పెన్షన్‌తో కూడిన గౌరవప్రద జీవనం కల్పించాలని సీఐటీయూ పిలుపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

చిన్నారుల చిరునవ్వుల కోసం శ్రమిస్తున్న చేతులు... నేడు తమ కుటుంబాల మనుగడ కోసం పోరాటం చేస్తున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు గౌరవప్రదమైన జీవనం కల్పించేలా రూ.26 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్‌లను ముట్టడించనున్నారు. వీరి ఆందోళనకు సిఐటియూ ఇప్పటికే పూర్తి మద్దతు తెలిపింది. ఉమ్మడి జిల్లాల్లో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమానికి అంగన్వాడీల తోపాటు సిఐటియూ నాయకులు పెద్ద ఎత్తున తరలి పోనున్నారు. చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేస్తున్న అంగన్‌వాడీ చేతులు... నేడు తమ జీవన భద్రత కోసం పోరాట బాట పట్టాయి. ప్రస్తుతం అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారుల పోషకాహారం పంపిణీ, గర్భిణులు, బాలింతల సంక్షేమం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి వేతనాలు మాత్రం పెరుగుతున్న జీవన వ్యయానికి ఏమాత్రం సరిపోవడం లేదని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5126 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 11 ప్రాజెక్టుల పరిధిలో 30 మండలాల్లో 2301, శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 12 ప్రాజెక్టుల పరిధిలో 33 మండలాల్లో మెయిన్ సెంటర్లు 2198 మినీ సెంటర్లు 627 మొత్తం 2825 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల పరిధిలో విధులను నిర్వహిస్తున్న అంగన్వాడీలందరూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ల వద్ద తాడో పేడో తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు.

ప్రధాన డిమాండ్లు ఇవే....

అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలి. హెల్పర్లకు గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలి.

ఈఎస్ఐ, పీఎఫ్, మెడికల్, పెన్షన్ వంటి సామాజిక భద్రతా పథకాలు అమలు చేయాలి. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కల్పించాలి. అదనపు పనిభారాన్ని తగ్గించి, విధులకు తగిన సౌకర్యాలు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను రాష్ట్రంలో అమలు చేయాలి.

**బాధ్యతలు పెరిగినా వేతనాలు మాత్రం అదే స్థాయిలో..**

అంగన్‌వాడీ కేంద్రాలు నేడు కేవలం చిన్నారులకు పోషకాహారం అందించే కేంద్రాలుగానే పరిమితం కావడం లేదు. గర్భిణులు, బాలింతల ఆరోగ్య పర్యవేక్షణ, మూడేళ్ల నుంచి ఆరేళ్ల పిల్లలకు ప్రీ-స్కూల్ విద్య, పోషణ అభియాన్ అమలు, ఇంటింటి సర్వేలు, డిజిటల్ యాప్‌లలో సమాచార నమోదు, టీకా కార్యక్రమాలకు సహకారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రత్యేక సర్వేలు, ఎన్నికల సమయంలో అప్పగించే విధులు వంటి అనేక బాధ్యతలను అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. ఏటేటా కొత్త బాధ్యతలు పెరుగుతున్నప్పటికీ, వాటికి అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని అంగన్‌వాడీ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఇళ్ల అద్దెలు, విద్య, వైద్య ఖర్చుల నేపథ్యంలో ప్రస్తుతం అందుతున్న గౌరవ వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారిందని



చెబుతున్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రూ.26 వేల కనీస వేతనాన్ని రాష్ట్రంలో అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వేతనాల పెంపుపై ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి...? అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాల పెంపు అంశం ప్రతి ఎన్నికల సమయంలో ప్రధాన చర్చగా మారుతోంది. అధికారంలోకి రావడానికి ముందు రాజకీయ పార్టీలు అంగన్‌వాడీలకు గౌరవప్రదమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్, సామాజిక రక్షణ కల్పిస్తామని హామీలు ఇస్తున్నప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఉద్యోగ సంఘాలు విమర్శిస్తున్నాయి. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇళ్ల అద్దెలు, విద్య, వైద్య ఖర్చులకు అనుగుణంగా వేతనాలను సవరించకపోవడంతో అంగన్‌వాడీ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సంఘాల నాయకులు చెబుతున్నారు. ఒకవైపు ప్రభుత్వ శాఖలు అప్పగించే బాధ్యతలు, డిజిటల్ విధులు, సర్వేలు, ప్రత్యేక కార్యక్రమాలు పెరుగుతుండగా, మరోవైపు వేతనాల పెంపుపై ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతన ప్రమాణాలకు అనుగుణంగా రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ వంటి సామాజిక రక్షణ పథకాలను వెంటనే అమలు చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితం కాకుండా, వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలని వారు స్పష్టం చేస్తున్నారు. కనీస వేతన చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి-శ్రీదేవి జిల్లా కార్యదర్శి అంగన్వాడీ యూనియన్ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారు. రోజురోజుకూ పనిభారం పెరుగుతున్నా, వేతనాలు మాత్రం పెరగడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతన చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా అమలు చేసి అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలి. అలాగే ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ వంటి సామాజిక రక్షణ కల్పించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నేడు జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సంగీత ప్రియులకు సదవకాశం

### - శ్రీ జ్ఞానపీఠం అధ్యక్షులు మధుసూదన స్వామీజీ - నేడు ఘనంగా సాగనున్న శాస్త్రీయ సంగీత విభావరి

ప్రజాభూమిప్రతినిధి, అనంతపురం:

సంగీత ప్రియులకు భక్తులకు ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక, సంగీత వేడుక శ్రీ జ్ఞానపీఠం వారి ఆధ్వర్యంలో 11న ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మధుసూదన స్వామీజీ వెల్లడించారు. ఈ మేరకు జిల్లా కేంద్రం రెండో రోడ్డు లోని శ్రీ జ్ఞానపీఠం ఆశ్రమంలో గురువారం సాయంత్రం "వాగ్గేయకార వైభవం" కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మొట్టమొదటిసారి "వాగ్గేయకార వైభవము". మన సనాతన సంప్రదాయాన్ని, భక్తి



భావాన్ని, మరియు వాగ్గేయకారుల అమూల్యమైన వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అద్భుతమైన శాస్త్రీయ సంగీత కచేరీలో ప్రముఖ సినీ నేపథ్య గాయకులు " కె. నిహాల్" మరియు వారి బృందం సంయుక్తంగా అందించే అద్భుతమైన సంగీత విభావరి నిర్వహిస్తారన్నారు. వాగ్గేయకారు లైన త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి, రామదాసు, అన్నమాచార్యుల వంటి మహానుభావుల కీర్తనల వైభవం ద్వారా ఆధ్యాత్మిక వైశిష్ట్యం, ప్రతి కీర్తన వెనుక ఉన్న ఆధ్యాత్మిక అంతరార్థాన్ని, గాత్ర సంప్రదాయాన్ని పరిరక్షించే ప్రయత్నం జరుగుతుందన్నారు. అటు శాస్త్రీయత, ఇటు భక్తి రసం కలగలిసిన ఒక నిండైన అనుభూతి నింపే సంగీత ఉత్సవం శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని మూడో రోడ్డు జి.ఆర్. ఫంక్షన్ హాల్, గేట్ నెంబర్ 1 వేదికగా సాగే గొప్ప సంగీత విభావరిలో అందరూ పాల్గొని తరించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో శ్రీ జ్ఞానపీఠం నిర్వాహక ప్రతినిధులు లావణ్య మాతాజీ, భూపతి లలిత్ తదితరులు పాల్గొన్నారు

## రాప్తాడు టెన్షన్.. టెన్షన -హిందూపురంలో దీపిక హౌస్ అరెస్ట్

**● తోపుదుర్తికి మద్దతుగా బయల్దేరకుండా అడ్డుకున్న పోలీసులు ● వైసీపీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు.. ● పోలీసులతో దీపిక వాగ్వాదం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాప్తాడు రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం హిందూపురంలోనూ కనిపించింది. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు అక్కడికి వెళ్లాలని సిద్ధమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం సమన్వయకర్త దీపికను గురువారం పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. రాప్తాడులో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్న సమాచారంతో ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గత వారం రోజులుగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. ఇరువురు నేతలు వరుసగా మీడియా సమావేశాలు నిర్వహిస్తూ ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించారు. ఈ



నేపథ్యంలో గురువారం తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటి వద్దకు వస్తానని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు బహిరంగంగా సవాల్ చేయడంతో రాప్తాడులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో టీడీపీ, వైసీపీ నాయకులు తమ తమ నేతలకు మద్దతుగా రాప్తాడుకు వెళ్లే అవకాశముందని సమాచారం అందుకున్న పోలీసులు జిల్లావ్యాప్తంగా అప్రమత్తమయ్యారు. హిందూపురంలోని వైసీపీ కార్యాలయం వద్దకు చేరుకున్న పోలీసులు సమన్వయకర్త దీపికను బయటకు వెళ్లకుండా



నిలువరించి హౌస్ అరెస్ట్ చేశారు. అయితే రాప్తాడుకు వెళ్లేందుకు దీపిక ప్రయత్నించడంతో మహిళా పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు పోలీసులకు, ఆమెకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సహకరించాలని పోలీసులు కోరడంతో చివరకు ఆమె వైసీపీ కార్యాలయంలోనే ఉండిపోయారు. వైసీపీ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయాలు చేస్తున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఇంటి వద్దకు వస్తానని సవాల్ చేయడం సరికాదన్నారు. తాము శాంతియుత రాజకీయాలనే విశ్వసిస్తామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు కూడా సంయమనం పాటిస్తే తాము సైతం శాంతియుతంగానే వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ఆ సమయంలో పార్టీ కార్యాలయంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు లోకేష్, ఇతర నాయకులు శివ శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అసిఫ్, మహిళా నాయకురాలు నాగమణి, ఇతర నాయకులతోపాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

ప్రజాభూమి



# కడప జిల్లా సమగ్ర అభివృద్ధి కోసమే సిపిఐ ఉద్యమ కార్యాచరణ

### 18, నుండి 20 వరకు జిల్లా శిక్షణా తరగతులు జయప్రదం చేయండి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు



ప్రజాభూమి పోరుమామిళ్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విభజన సమయంలో అనేక హామీలు గుప్పించి నారని ప్రధానంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రయత్నించడం లేదని అందుకే జిల్లాలో ఉన్న సిపిఐ శ్రేణులను ఉద్యమ కార్యాచరణ లోకి తీసుకురావడానికి ఈ నెల 18 నుంచి 20 వరకు బద్వేల్ పట్టణంలో జరుగుతున్న రాజకీయ సైతాంతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు గురువారం పోరుమామిళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని ప్రధానంగా నల్లధనం వెలికి తీసి ప్రజలకు పంపిణీ చేస్తానని ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులకు మోసం చేశాడు మేక్ ఇండియా మేడిన్ ఇండియా పేరుతో భారతదేశ ముందుకు పోతున్న దని చెబుతున్నప్పటికీ కేవలం కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని సంపద సృష్టించే శ్రమజీవులకి సంపదలో వాటా లేదని కొంతమంది కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తున్నారని పేద ధనిక అనే తారతమ్యం అంతరం పెరిగి పోవుచున్నదని అలీన విదేశాంగ విధానం కాకుండా అమెరికా సామ్రాజ్యవాదులకు సాగిలపడి దేశ ఔన్నత్యాన్ని తాకట్టు పెట్టిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని కార్పొరేట్ కనుసనల్లో నడుస్తున్న ఎన్డీఏ కూటమి వ్యతిరేకంగా ఇప్పటికే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా యువకులు రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపడుతున్నారని నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగితే ఆకలి దరిద్రం కొనసాగుతున్నటువంటి నేపథ్యంలో సిపిఐ దేశవ్యాప్తంగా ప్రచారం ఆందోళనకు శ్రీకారం చుడుతున్నానని రాష్ట్రంలో డబ్బులు ఇంజన్ సర్కారులు అభివృద్ధి అటకెక్కిందని ఇది డబుల్ సర్కారు కాదు ట్రబుల్ ఇంజన్ సర్కారని ఆయన విమర్శించారు రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ రాష్ట్ర ముఖ్యమంత్రి అమరావతి చుట్టూ తిరిగి ప్రజల కు భ్రమలు కల్పిస్తున్నారని పెండింగ్ ప్రాజెక్టులు పరిశ్రమలు మాటలకే పరిమితమైందని ఆయన అన్నారు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగస్టు 6 నుంచి 15 వరకు ప్రచార యాత్రలు పాదయాత్రలు నిర్వహించి నరహంతకు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆయన తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయని వేల కిలోమీటర్ల రోడ్లు వేస్తున్నామని చెబుతున్న ఉపముఖ్యమంత్రి సంవత్సరాల తరబడి పోరుమామిళ్ల పట్టణ కేంద్రంలో రోడ్లు విస్తరణ పనులు పూర్తి చేయలేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే ఈ పనులను పూర్తి చేయాలని లేకుంటే కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ సహాయ కార్యదర్శి పి.వి.రమణ మండల కార్యదర్శి పి రవికుమార్ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవమండల నాయకులు మహమ్మద్ సఫా, కలసపాడు మండల కార్యదర్శి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో అట్టహాసంగా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

- చైర్‌పర్సన్‌గా తమ్మిశెట్టి శ్రీలేఖ, వైస్‌చైర్మన్‌గా పార్ల సంజీవరాయుడు బాధ్యతల స్వీకారం
- ఐక్యంగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యమని కూటమి నేతల పిలుపు





ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం రాజకీయ వాతావరణం నడుమ అట్టహాసంగా జరిగింది. కూటమి పొత్తులో భాగంగా జనసేన పార్టీకి చెందిన దేరంగుల శ్రీకాంత్ సతీమణి తమ్మిశెట్టి శ్రీలేఖ చైర్‌పర్సన్‌గా, టీడీపీకి చెందిన పార్ల సంజీవరాయుడు వైస్‌చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయగా, రెండు మండలాలకు చెందిన డైరెక్టర్లు కూడా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాజంపేట అసెంబ్లీ ఇన్‌చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కూటమి నాయకులు, కార్యకర్తలు బాణాసంచా, డీజే వాయిద్యాలు, గజమాలలతో ఘన స్వాగతం పలకడంతో కార్యక్రమం రాజకీయ ఉత్సాహాన్ని సంతరించుకుంది. అతికారి కృష్ణ మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. కూటమి నాయకుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను కార్యకర్తలు తిప్పికొట్టాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించేలా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కారంలో మార్కెట్ కమిటీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. నూతన చైర్‌పర్సన్ తమ్మిశెట్టి శ్రీలేఖ, శ్రీకాంత్ దంపతులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు అతికారి కృష్ణ, చమర్తి జగన్ మోహన్ రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి, కూటమి బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జెడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య, ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయకృష్ణ, సిద్ధవటం టీడీపీ ఇన్‌చార్జి రాజశేఖర్ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి రాజా నాయుడు, జనసేన నాయకులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి టి. సుజాత, డైరెక్టర్లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై తక్షణమే చర్యలు చేపట్టండి

- సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి
- తాగునీరు, వైద్యం, విద్యుత్, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై సమీక్ష



ప్రజాభూమి, వేంపల్లె మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను సమర్పించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీలు, వీధి దీపాలు, ఆరోగ్య సేవలు, సీజనల్ వ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు కోరారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోయల్ వెస్లీతో జడ్పీటీసీ ఆరా తీశారు. వేంపల్లె మండలం నియోజకవర్గంలోనే అత్యధిక జనాభా కలిగిన మండలమని, వైద్యం కోసం వచ్చే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. గత ఆరు నెలలుగా విద్యుత్ శాఖలో రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో రైతులు, విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఈ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జడ్పీటీసీ రవికుమార్ తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్ఐ తాహిర్ హుస్సేన్‌కు సూచించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హత కలిగిన ఓటర్ల పేర్లు చేజారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ శివశంకర్ రెడ్డికి జడ్పీటీసీ సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ దాదాపు 70 శాతం మేర పూర్తికావస్తోందని తెలిపారు. ఓటు తొలగింపుపై ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని కోరారు. లేనిపక్షంలో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాకపోయే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### మధ్యాహ్న భోజనంపై తనిఖీలు నిర్వహించాలి - గురుకులాలు, హాస్టళ్లలో భోజన నాణ్యతపై ఆందోళన



ప్రజాభూమి,పులివెందుల పులివెందుల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, గురుకులాలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాల నాణ్యతలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య, జిల్లా అధ్యక్షులు దినేష్ డిమాండ్ చేశారు. గురువారం పులివెందులలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార భద్రత విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుతో ముడిపడి ఉందని, దీనిని అధికారులు నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. పులివెందులలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల మధ్యాహ్న భోజన పథకం, గురుకులాల్లో భోజనంపై తనిఖీలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ఫుడ్ కమిషనర్ స్వయంగా ప్రత్యేక బృందాలను నియమించి, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న బియ్యం, కూరగాయ లు, నూనె, పప్పులు, గుడ్లు, పాలు తదితర ఆహార పదార్థాల నాణ్యతను శాస్త్రీయంగా పరీక్షించాలన్నారు. వంటశాలల పరిశుభ్రత, మెనూ అమలు, తాగునీటి సౌకర్యాలు, ఆహార నిల్వ విధానాలు, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తనిఖీల్లో ఏవైనా లోపాలు, అవకతవకలు లేదా నిర్లక్ష్యం బయటపడితే బాధ్యులపై కఠిన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థికి ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారం అందేలా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని కోరారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డు సమీపంలో ఉన్న విజయా గార్డెన్ లో దేవరకొండ చెన్నకేశవులు, దేవరకొండ లక్ష్మీదేవి ల కుమారుడు సాయి తేజ, గౌతమి ల కళ్యాణం ఆదివారం పులివెందుల విజయ్ గార్డెన్ కళ్యాణమండపంలో ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హాజరు కాకపోవడంతో, గురువారం చెన్నకేశవుల నివాసానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చేరుకొని నూతన వధూవరులను దీర్ఘ సుమంగళీభవ, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. అంతకుముందుగా ఎంపీ అవినాష్ రెడ్డిని వైయస్ మనోహర్ రెడ్డిని చెన్నకేశవ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, దాసరి చంద్రమౌళి, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి , మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, రామచంద్ర, శేఖర్ నాయుడు, చలపతి, వెంకటపతి, వైకాపానాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొండూరులో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భూమిపూజ

**బీటెక్ రవి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన**

**శ్రీవారి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణం - భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందన్న బీటెక్ రవి**



ప్రజాభూమి,పులివెందుల పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల కేంద్రం తొండూరులో శ్రీవారి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి భూమిపూజలో పాల్గొన్నారు. వేదపండితుల వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తయి, భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఆలయం నిలవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ దైవారాధన మన సంస్కృతికి మూలస్తంభమని అన్నారు. తొండూరులో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం జరగడం ఎంతో శుభపరిణామమని, ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించడంతో పాటు గ్రామాభివృద్ధికి కూడా దోహదపడుతుంద న్నారు. శ్రీవారి ట్రస్ట్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని, ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేముల మండల బూత్ లెవెల్ ఏజెంట్లతో సమీక్ష నిర్వహించిన మారెడ్డి జోగిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వేముల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లతో సమీక్ష సమావేశం గురువారం తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వేముల మండల టీడీపీ అధ్యక్షుడు బ్రహ్మయ్య , వేముల మండలంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పార్టీ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఇచ్చిన గడువులోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాగలేరు భాస్కర్ రెడ్డి, నాగ భూషణ రెడ్డి, శివసాగర్ రెడ్డి, శివరాం, ఓబుల్ రెడ్డి యాదవ్, భూషణ్ రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోరు మోటార్ చెడిపోవడంతో తాగునీటి కోసం పొలాల బాట పట్టిన మహిళలు

### చలమారెడ్డిపల్లె బీసీ కాలనీలో ఐదు రోజులుగా నీటి సమస్య - త్వరగా పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని పి. కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చలమారెడ్డిపల్లె బీసీ కాలనీలో తాగునీటి బోరు మోటార్ చెడిపోవడంతో ఐదు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు అందక సమీపంలోని పంట పొలాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. గురువారం కాలనీవాసులు మాట్లాడుతూ, బోరు మోటార్ మరమ్మతులు చేపట్టడంలో జాప్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, చిన్నారులు, వృద్ధులు కూడా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వెంటనే మరమ్మతులు పూర్తి చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ విషయమై పి. కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లలితను వివరణ కోరగా, తాగునీటి మోటార్ దెబ్బతిన్న విషయం వాస్తవమేనని, అవసరమైన మరమ్మతులు చేపట్టి రెండు రోజుల్లో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు.

# ముళ్ల పొదల్లో గ్రామ సూచిక బోర్డు..

### ప్రయాణికులకు ఇబ్బందులు






ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని సంటిగారిపల్లె గ్రామ సూచిక బోర్డు ముళ్ల పొదల్లో పూర్తిగా కప్పుకుపోవడంతో గ్రామాన్ని గుర్తించడం ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఆర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సూచిక బోర్డు కనిపించకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ముళ్ల పొదలను తొలగించి సూచిక బోర్డు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

# తమ ప్రతిభను ప్రపంచ నలుమూలలకు చాటాలి

**- పీయూసీ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజినీరింగ్ బ్రాంచీల కేటాయింపు**

**- ఆర్కేవ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్**






ప్రజాభూమి, వేంపల్లె ఆర్జీయూకేటీ ఒంగోలు, ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లలో పీయూసీ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజినీరింగ్ బ్రాంచీలను కేటాయించారు. ఆర్కేవ్యాలీ క్యాంపస్ సెంట్రల్ లైబ్రరీలో సోమవారం ఒంగోలు క్యాంపస్ విద్యార్థులకు, మంగళవారం ఆర్కేవ్యాలీ క్యాంపస్ విద్యార్థులకు ఇంజినీరింగ్ బ్రాంచీలను కేటాయించినట్లు డీన్ (అకాడెమిక్స్) ప్రొఫెసర్ రమేష్ కైలాష్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ), సివిల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ (ఎంఎంఈ), మెకానికల్, కెమికల్ అనే ఎనిమిది ఇంజినీరింగ్ విభాగాల్లో విద్యార్థులు పీయూసీలో సాధించిన మార్కులు, రిజర్వేషన్ నిబంధనలు, వారు ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా బ్రాంచీలను కేటాయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్కేవ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమకు కేటాయించిన ఇంజినీరింగ్ విభాగాల్లో ప్రావీణ్యం సాధించి, తమ ప్రతిభను ప్రపంచ నలుమూలలకు చాటాలని సూచించారు. భారతదేశ అభివృద్ధితో పాటు దేశ రక్షణలో తమవంతు పాత్రను సమర్థవంతంగా పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీ శీతల గంగమ్మ జాతరకు కూటమి నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేత

**- 29, 30 తేదీల్లో పార్వతీపురంలో 23వ జాతర మహోత్సవాలు**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవాలు ఈనెల 29, 30 తేదీల్లో బుధ, గురువారాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ, టీడీపీ రాజంపేట అసెంబ్లీ ఇన్‌చార్జి చమర్తి జగన్ మోహన్ రాజుకు జాతర ఆహ్వాన పత్రికను అందజేసి శాలువాలతో సత్కరించారు. జాతర మహోత్సవాలకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తల్లి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను స్వీకరించిన నాయకులు శ్రీ శీతల గంగమ్మ అమ్మవారు శక్తివంతమైన దైవమని, మాధవరం పరిసర గ్రామాల ప్రజలను కాపాడే గ్రామదేవతగా భక్తుల విశ్వాసం ఉందని పేర్కొంటూ, జాతరలో తప్పకుండా పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్టా వెంకటేశు, సాయి, నరేష్, బాలక్రిష్ణ, సుబ్బరాయుడు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
శుక్రవారం 10 జూలై 2026

# రాయలసీమ ప్రాంతానికి టిడిపి ఇచ్చింది మాటల కాదు అవకాశాలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
అవకాశాలు రెడ్డివారి గురువారెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మరియు మాజీ రాష్ట్ర పార్టీఅధికార ప్రతినిధి. రెడ్డివారి గురువారెడ్డి తన కార్యాలయంలో మాట్లాడుతూ రాయలసీమకు తెలుగుదేశం పార్టీ ఇచ్చింది మాటలు కాదు అవకాశాలు అనే దానికి నిదర్శనమే కడప స్టీల్ ప్లాంట్ కోసం 2018లోటిడిపి ప్రభుత్వం రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి ప్రాజెక్టుకు పునాది వేసింది నేడు 16,350 కోట్లతో జెఎస్డబ్ల్యు స్టీల్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభమైంది ఇది కేవలం ఒక పరిశ్రమ కాదు రాయలసీమ యువత భవిష్యత్తుకు వేలాది ఉద్యోగాలకు ప్రాంతపారిశ్రామిక అభివృద్ధికి నాంది అని గురవారెడ్డి అన్నారు అదేవిధంగా అత్యంత వెనుకబడ్డ ప్రాంతమైన అనంతపురంలో కియా మోటార్స్ ని తీసుకొచ్చి వేలాదిమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించింది వాస్తవం కాదా అని సూటిగా వైసీపీ పార్టీని ప్రశ్నిస్తున్నామన్నారు దాన్ని చుట్టూ ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమలు తీసుకువచ్చి ఆ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఊతమిచ్చింది తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. యువ గళం పాదయాత్ర స్ఫూర్తిదాత జాతీయ తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు యువనేత నారా లోకేష్. తన పాదయాత్ర సందర్భంగా రాయల సీమ అభివృద్ధి కోసం రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించి దాంట్లో భాగంగా అనంతపురం పుట్టపర్తి వద్ద ఎయిర్ క్రాఫ్ట్ తయారీ ప్రాజెక్టును డిఆర్డిఓ భాగస్వామ్యంతో యుద్ధ విమానాలు తయారీకి రాయలసీమలో నాంది బలికి ఫ్యాక్షనిస్టులు రాజ్యం ఏలుస్తున్న గొడ్డలి పార్టీ జగన్మోహన్ రెడ్డికి దీటుగా అభివృద్ధి నినాదంగా సంక్షేమ అజెండాగా పనిచేస్తూ ఉండడానికి నిదర్శనం అన్నారు రాయలసీమలో రాయల్ ఎన్ఫీల్డ్ తిరుపతి జిల్లా సత్యవేడు వద్ద 2200 కోట్లు పెట్టుబడితో ఏర్పాటుచేసి ఐదు వేల ఉద్యోగాలు కల్పిస్తా ఉండం రాయలసీమ ప్రాంత అభివృద్ధికి దోహదపడడం ఒక తెలుగుదేశం పార్టీకి నారా చంద్రబాబు నాయుడు. నాయకత్వానికి నారా లోకేష్.సామర్థ్యానికి నిదర్శనం అని గురువారెడ్డి అన్నారు. రాయలసీమ రైతాంగం కోసం ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు గంగ ప్రాజెక్టు రూపకల్పన చేసి లక్షలాది ఎకరాల బీడు భూముల్ని సాగుభూములుగా మార్చడం అదేవిధంగా వారి స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.హంద్రీనీవా గాలేరు నగరి ప్రాజెక్టుల తీసుకువచ్చి రాయలసీమ రైతాంగానికి హంద్రీనీవా ద్వారా నీరు ఇచ్చి కుప్పం వరకు సాగునీరు తీసుకుపోయిన ఘనత అపర భగీరథుడు నారా చంద్రబాబునాయుడు.కి దక్కుతుందన్నారు. రాయల సీమ పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేయా లని లక్ష్యము తో తెలుగుదేశం పార్టీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్.సారధ్యంలో శ్రీ సిటీ ఓర్వకల్లు కొప్పర్తి వంటి పారి శ్రామిక క్లస్టర్ లకు ప్రాధాన్యత ఇచ్చి పెట్టి ఇప్పుడు ఆకర్షించే విధానాల్ని రాయలసీమలో అమలు చేయడానికి రాయలసీమ ప్రజానీకం అంత అర్థం చేసుకొని మనకోసం మన రాయలసీమ రతనాల సీమ చేయడానికి కృషి చేస్తున్నటువంటి కూట మీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు మంత్రి నారా లోకేష్. అనే విషయాన్ని ప్రజలకు తెలియ పరుస్తున్నామని గురవారెడ్డి అన్నారు రాయలసీమలో ఓర్వకలువిమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి జాతీయ రహదారుల విస్తరణ పారిశ్రామిక కేడర్ల అభివృద్ధికి టిడిపి ప్రత్యేక దృష్టి పెట్టి నిదర్శనమే పై కనపరిచిన రాయలసీమ అభివృద్ధి అనే విషయాన్ని ఈరోజు ప్రజలందరికీ తెలియపరుస్తున్నామన్నారు. 2019 24 మధ్య ప్రభుత్వంలో ఉన్న గొడ్డలి పార్టీ ప్రజా వ్యతిరేక పార్టీ అయినటువంటి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడే వైసీపీ పార్టీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసి అక్కడ ఉన్నటువంటి గనులను ప్రకృతి వనరులను దోపిడి చేసినటువంటి పార్టీ వైసిపి పార్టీ వారి ప్రభుత్వం అనే విషయాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నామని అని అన్నారు రాయలసీమ అభివృద్ధికి కృషి చేయకుండా రాయలసీమ ప్రాంత ఫ్యాక్ష నిజాన్ని పెంచి పోషించి రాయలసీమ వెనుకబాటుకు మూల కారణం వైసిపి పార్టీ వారి విధానాలు జగన్మోహన్ రెడ్డి అరాచకాలు అనే విషయాన్ని తెలియపరుస్తున్నామన్నారు అట్లా లేకుండా కూటమీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు. మంత్రివర్యులు నారా లోకేష్. ఇచ్చిన మాట ప్రకారం నిరంతరం రాయలసీమలో అభివృద్ధిని పెద్ద ఎత్తున చేసి యువత ఉద్యోగాలే లక్ష్యంగా పెట్టుకుని పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు ప్రోత్సహిస్తూ రైతాంగానికి తెలుగు గంగా హంద్రీనీవా గాలేరు నగరి ప్రాజెక్టులు తీసుకువచ్చి సాగునీరు ఇచ్చి సస్యశ్యామలం చేయడం రాయలసీమకు మీరు విధులు నిధులు ఉద్యోగ అవకాశాలు అనే ఆలోచనతో ముందుకు పోతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు. లోకేష్ అనేదానికి నిదర్శనము అని గురవారెడ్డి అన్నారు తెలుగుదేశం పార్టీ పార్టీ మాట ఇస్తే అమలు చేస్తుందని మరోసారి నిరూపించింది అనే విషయాన్ని గురువారెడ్డి తెలిపారు.

## జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షుడు వెంకట్ రాయల్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తపసి మురళి రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
జనసేన పార్టీ తిరుపతి రూరల్ అధ్యక్షుడు వెంకట్ రాయల్ జన్మదినాన్ని పురస్కరించుకుని చంద్రగిరి నియోజకవర్గం సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి, జనసేన నాయకులు, తిరుచానూరు సీనియర్ జర్నలిస్టు, టాక్ ఆఫ్ ది టౌన్ మునిరామ్ రెడ్డి, పాకాల నాయకులు విజయ్ తదితరులు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ పద్మావతి అమ్మవారి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య అనుగ్రహంతో వెంకట్ రాయల్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం




ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం
యువతకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పూతలపట్టు మండలం పేటమిట్ట నందు గల అమర్ రాజా స్టీల్ డెవలప్మెంట్ సెంటర్ సెంటర్ ఆధ్వర్యంలో నేషనల్ అప్రెంటిస్షిప్ ప్రమోషన్స్ స్కీం కింద ప్రభుత్వం ఆమోదించిన శిక్షణ కార్యక్రమాని ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు . రామచంద్రపురం మండలంలోని నిరుద్యోగ యువతలకు ఈ శిక్షణా కార్యక్రమానికి పదవ తరగతి పాస్ మరియు ఫెయిల్ ఇంటర్మీడియట్ పాస్ ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల వయసు 16 సంవత్సరముల నుండి 30 సంవత్సరములు నించకూడదని తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు 13, 392 స్టైఫండ్ అందజేయబడుతుందని తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం ప్రభుత్వము చేత ఆమోదించబడిన సర్టిఫికెట్ అందజేయబడుతుందని వెల్లడించారు. నైపుణ్యాలను పెంపొందించుకొని మంచి ఉపాధి అవకాశాలను పెంపొందించుకునేందుకు యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. దరఖాస్తుల చివరి తేదీ18 .7 .2026, ఇతర వివరాల కొరకు 9100 47 73 71 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

## పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము



ప్రజాభూమి ప్రతినిది :శ్రీకాళహస్తి టౌన్
పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 86 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను,మనీ, ప్రదీప్ కుమార్, లక్ష్మణ్,నవీన్, రమేష్ బాబు, జానీ,ముని చంద్ర, రాజా, చందు,వీర మహిళలు శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ , గోపిక ,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్,విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంటలోని జెడ్పి బాయ్స్ హై స్కూల్ లో చదువుతూ, బిసి హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు బుధవారం యు ఎస్ ఏ లూయెనా ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో కడప జిల్లా ఖాజీపేటకు చెందిన పద్మ మహిళా మండలి ఆధ్వర్యంలో డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మ మహిళా మండలి ప్రాజెక్టు ఆఫీసర్ జూలియన్ రాజు మాట్లాడుతూ రేణిగుంట మండలంలోని పేద విద్యార్థులకు 450 డిక్షనరీలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంగ్లీష్ భాష పై ప్రతి ఒక్క విద్యార్థికి చదువుపైపట్టు ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి డిక్షనరీలను, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకట రమణ, పూర్వ విద్యార్థులు సంఘం ప్రధాన కార్యదర్శి జబ్బర్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రాపట్స్ చైల్డ్ లేబర్ పై గ్రామ సచివాలయ సిబ్బందితో ప్రగతి సంస్థ కన్వర్జెన్సీ మీటింగ్



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
ప్రగతి సంస్థ మండల కో ఆర్డినేటర్ శిరీష రాజుల పాలెం ఎస్టి కాలనీలో బడికి మానేసిన పిల్లలు మరియు బాల కార్మికులు ఇక్కడ ఎక్కువగా ఉన్నారని గుర్తించడం జరిగింది. 6-18వయసు గల పిల్లలు రాజుల పాలెం ఎస్టి కాలనీలో 40 మంది పిల్లలు ఉన్నారు. వీరందరూ తిరిగి బడికి వెళ్లాలని ప్రతి ఒక్కరు చదువుకోవాలని చెప్పడం జరిగింది. చిన్న పిల్లలను పనులకుపంపించడం చట్టరీత్యా నేరమని చెప్పడం జరిగింది. ఆడపిల్లలు బడిలో ఉంటే సురక్షితంగా ఉంటారని ఇంటిదగ్గర సురక్షితం గా ఉండరని,డ్రాప్ అవుట్స్ ఎక్కువగా పెరిగిపోవడం వలన బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని కనుక ప్రతి ఒక్కరూ కచ్చితంగా బడులకు వెళ్లి చదువుకోవాలని చెప్పడం జరిగింది. ఏర్పేడు మండలం లోని ఎస్టీ కాలనీ లలో ఎక్కువగా డ్రాపౌట్స్ చైల్డ్ లేబర్ ఉన్నారని అందరూ బడికి వెళ్లాలని చెప్పడం జరిగింది. పంచాయితీ సెక్రటరీ మరియు ఎంఎస్కే పిల్లలకు బడికి వెళ్తే వచ్చే పథకాలను గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఏర్పేడు ఎం సి ఓ శిరీష మరియు సి ఓ లు, పంచాయతీ సెక్రటరీ ఎమ్మెస్ కే అంగన్వాడి వర్కర్ యు సి బి ఓ మెంబర్స్ హాజరు కావడం జరిగింది.

## జే.వి.వి.ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ...



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు
నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రవి హోమ్ నీడ్స్ అధినేత రవికుమార్ దాతృత్వంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలను ముఖ్య అతిధులు డాక్టర్ షరీనా మరియు డాక్టర్ చలపతి చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. అనంతరం డాక్టర్ షరీనా చలపతి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు క్రమం తప్పకుండా 14 సంవత్సరముల నుండి మా ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణి స్త్రీలకు భోజనాలు పంపిణీ చేస్తున్నందుకు జె.వి.వి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈనాటి ప్రోగ్రామ్ కి దాతగా వ్యవహరించిన రవి హోమ్ నీడ్స్ అధినేత రవికుమార్ గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు. అనంతరం జే.వి.వి. కార్యవర్గ సభ్యులు శ్రీనివాసాచారిని శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెంచు నారాయణ, నాగరాజు, పురుషోత్తమరావు, జగదీష్, ప్రభాకర్, శ్రీనివాసచారి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు నెలకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలి

### జూలై 30న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే భారీ ధర్నాను జయప్రదం చేయండి -- సీఐటీయూ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు నెలకు రూ. 26,000 కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు రుయా ఆసుపత్రి ఆవరణలో కనీస వేతనాల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం, రుయా ఆసుపత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్, సీఐటీయూ నగర అధ్యక్షురాలు ఈ. బుజ్జి మాట్లాడుతూ, రాష్ట్రంలో కనీస వేతనాల సవరణ జరిగి దాదాపు రెండు దశాబ్దాలు గడిచిపోయిందన్నారు. ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, విద్య, వైద్యం, విద్యుత్ ఛార్జీలు, రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగినా, కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులు చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేని దుస్థితిలో జీవిస్తున్నారని తెలిపారు. కనీస అవసరాలు కూడా తీర్చుకోలేక అప్పుల పాలవుతూ, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికులు సమాజానికి అత్యంత అవసరమైన సేవలు అందిస్తున్నప్పటికీ వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించేంత వేతనం అందకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా నెలకు కనీసం రూ. 26,000 కనీస వేతనం అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతనాల మండలి సమావేశం నిర్వహించి అన్ని రంగాల కార్మికులకు సవరించిన కనీస వేతనాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జూలై నెల పొడవునా కనీస వేతనాల ప్రచార కార్యక్రమాలు, కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా జూలై 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్మికులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమతి, ఎ. నరసింహులు, కాంచనమాల, గాంధీ, దయాసాగర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలి -వెలుగు సీసీ శేషు

### బాలసదనంలో ఘనంగా శేషు జన్మదిన వేడుకలు





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
ఉన్నత లక్ష్యంతో చిన్నతనం నుంచే విద్యనభ్యసించి ప్రయోజకులై ఇతరులకు సహాయపడేలా ఎదగాలని వెలుగు సీసీ ఆత్మకూరు శేషుబాబు అన్నారు. గురువారం గూడూరు రెండో పట్టణ పరిధిలో ఉన్న బాలసదనం వసతి గృహంలో విద్యార్థుల సమక్షంలో ఆత్మకూరు శేషు అయన సతీమణి,కుమారుడు,కుమార్తె లతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శేషు బాబుకు విద్యార్థులు, ఆయన శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేషు బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బాలసదన్ లో చదువుతున్న ఎలాంటి ఆదరణ లేని చిన్నారులకు కూల్ వాటర్ బాటిల్, అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా శేషు బాబు మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ లు చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మా కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలను ఇకపై బాలసదనంలోని విద్యార్థునుల నడుమ నిర్వహించుకుంటామని చిన్నారుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. తాను సంపాదనలో తనవంతుగా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్, పరుచూరి బాలకృష్ణ గౌడ్, బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్, పాండురంగయ్య, పనబాక కోటేశ్వరరావు, శేషుబాబు కుటుంబ సభ్యులు, బాలసదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని





ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి
చంద్రగిరి మండలం దొర్నగంబాల గ్రామంలో రాజేష్ రెడ్డి -- దివ్య దంపతుల నూతన గృహ ప్రవేశ వేడుక శుభకర వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, వేద ఆశీర్వచనాల్లో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం రాజేష్ రెడ్డి -- దివ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులను పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజేష్ రెడ్డి -- దివ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో ఘనంగా ముగిసింది.

## పుస్తక పఠనం,అలవాటే విజయానికి తొలి మెట్టు..

# రెయిన్‌బోలో బుక్ ఎక్స్‌పో



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించి, పుస్తకాలను జీవితాంతం స్నేహితులుగా మలచే లక్ష్యంతో ఖాన్స్ రెయిన్‌బో ఈ-స్మార్ట్ స్కూల్‌లో గురువారం బుక్ ఎక్స్‌పోను నిర్వహించారు. ఆర్య ఎడ్‌టెక్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. కథలు, విజ్ఞాన సర్వస్వాలు, వ్యక్తిత్వ వికాసం, విలువల విద్య, శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించే పుస్తకాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, చదవడం అనేది విద్యార్థుల్లో ఊహాశక్తిని విస్తరింపజేసి, సృజనాత్మకతను వెలికితీసే అత్యంత ప్రభావవంతమైన సాధనమని పేర్కొన్నారు. మన శరీరం చేరుకోలేని ఎన్నో ప్రాంతాలకు, మనం ప్రత్యక్షంగా చూడలేని ప్రపంచాలకు, పుస్తకాలు మన మనసును తీసుకెళ్తాయి. ఒక మంచి పుస్తకం వేల అనుభవాలను అందిస్తూ కొత్త ఆలోచనలకు, కొత్త అవకాశాలకు ద్వారాలు తెరుస్తుంది అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక మంది మహనీయుల విజయాల వెనుక పఠన అలవాటే ప్రధాన కారణమని పేర్కొంటూ, విద్యార్థుల్లో చదివే సంస్కృతిని పెంపొందించడం ద్వారా వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే దిశగా రెయిన్‌బో స్కూల్ మరో ముందడుగు వేసిందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పుస్తకాలను పరిశీలించి తమ అభిరుచులకు అనుగుణంగా ఎంపిక చేసుకున్నారు.

## కార్యాలయమా... లేక కాలక్షేప కేంద్రామా?

### నాయుడుపేట తెలుగు గంగ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఎక్కడ?

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట
భారత రాజ్యాంగం కల్పించిన సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన వివరాలు, ప్రజా సమాచార అధికారి, అప్పీలేట్ అధికారి వివరాలతో కూడిన బోర్డులను ప్రదర్శించడం తప్పనిసరి. అయితే తిరుపతి జిల్లా నాయుడుపేట తెలుగు గంగ ప్రాజెక్టు కార్యాలయంలో అలాంటి బోర్డు కనిపించకపోవడం ప్రజల్లో పలు సందేహాలకు తావిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ చట్టం ప్రకారం ఏర్పాటు చేయాల్సిన బోర్డు లేకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక ప్రభుత్వ కార్యాలయంలో ప్రాథమిక నిబంధనల అమలే సక్రమంగా లేకపోతే, ప్రజలకు సేవలందించే విషయంలో ఎంత మేరకు పారదర్శకత ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను అన్ని కార్యాలయాల్లో సమర్థంగా అమలు చేయడం ద్వారా మాత్రమే పారదర్శక పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ఈ అంశంపై ఎప్పుడు స్పందిస్తారు? కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఎప్పుడు ఏర్పాటు చేస్తారో వేచి చూడాల్సి ఉంది.



# ఘనంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ శోభయాత్ర

## ముఖ్య అతిథిగా నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు మరియు పట్టణ సీఐ వెంకటేశ్వర్లు.

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట. అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నాయుడుపేట ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం 78వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారీ సంఖ్యలో 1500 మంది విద్యార్థిని విద్యర్థులతో నాయుడుపేట పట్టణ పురవీధుల్లో శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు మరియు పట్టణ సిఐ వెంకటేశ్వర్లు మరియు ఏబీవీపీ ప్రాంత ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ తడుకు చందు పాల్గొన్నారు.అనంతరం డిఎస్పి చెంచు బాబు. మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి మరియు మత్తు పానీయాలకు బానిన కాకుండా బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ప్రాంత ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ తడుకు చందు మాట్లాడుతూ..ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈ రోజు మనందరం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో గర్వకారణం. విద్యార్థి సమాజంలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించడానికి, విద్యార్థుల






సమస్యలకు పరిష్కార మార్గాలను చూపడానికి, దేశ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడానికి ఏర్పడిన ఈ సంస్థ నేడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల విశ్వాసాన్ని పొందింది. 1949 జూలై 9న ప్రారంభమైన ఏబీవీపీ, విద్యార్థి ఉద్యమాన్ని కేవలం డిమాండ్లకే పరిమితం చేయకుండా, సమాజ శ్రేయస్సు మరియు జాతి అభ్యున్నతి దిశగా నడిపించింది. విద్యార్థి శక్తి దేశ శక్తి అనే భావనతో యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ, దేశభక్తి మరియు సేవా భావాలను బలోపేతం చేస్తోంది. ఏబీవీపీ యొక్క ప్రధాన లక్ష్యం విద్యార్థుల సమగ్ర వికాసం. విద్యలో నాణ్యత, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాల పెంపు, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి వంటి అనేక రంగాల్లో ఈ సంస్థ విశేష కృషి చేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి అండగా నిలుస్తోంది. మన దేశానికి యువతే వెన్నెముక. నేటి విద్యార్థులే రేపటి నాయకులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, పరిపాలకులు. అందుకే యువతలో జాతీయ భావన, క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవా దృక్పథం ఉండాలని ఏబీవీపీ నిరంతరం కృషి చేస్తోంది. విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, మంచి పౌరుడిగా ఎదగడానికి కూడా అవసరమని ఈ సంస్థ మనకు నేర్పుతుంది. ప్రస్తుత కాలంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ మార్పులకు అనుగుణంగా యువత తమ ప్రతిభను పెంపొందించుకోవాలి. అదే సమయంలో దేశ సంస్కృతి, సంప్రదాయాలు మరియు విలువలను కాపాడే బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలి. ఈ రెండింటి మధ్య సమతుల్యతను సాధించడంలో ఏబీవీపీ ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మనమందరం విద్యార్థి జీవితాన్ని సార్థకం చేసుకునేలా, సమాజ సేవలో ముందుండేలా, దేశ అభివృద్ధికి తోడ్పడేలా సంకల్పం చేద్దాం. మన జ్ఞానం దేశానికి ఉపయోగపడేలా, మన శక్తి సమాజానికి అంకితం అయ్యేలా కృషి చేద్దాం. చివరిగా, ఏబీవీపీ స్థాపన నుంచి నేటి వరకు సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు నా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. "విద్యార్థి శక్తి -- జాతి శక్తి" అనే నినాదంతో ముందుకు సాగుదాం అని వారు తెలియజేశారు. అనంతరం డిఎస్పి మరియు పట్టణ సీఐ జండా ఊపి శోభయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పవన్, కిషోర్, భరత్,వినయ్, అమిన్, కేశవ, నాయుడుపేట నగర కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిరంతర ప్రత్యేక తనిఖీలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. డ్రగ్స్‌పై దండయాత్ర 2.0"లో భాగంగా బయోచెక్ టెస్టింగ్ కిట్లతో గంజాయి వినియోగదారుల గుర్తింపు. గంజాయి సరఫరా వ్యవస్థపై ఫార్వర్డ్ మరియు బ్యాక్‌వర్డ్ లింకుల ఆధారంగా దర్యాప్తు. వ్యసనగ్రస్త యువతకు కౌన్సిలింగ్, డీ-అడిక్షన్ చికిత్స, పునరావాసం కల్పించే చర్యలు. యువతను శిక్షించడం కాదు -- సన్మార్గంలో నడిపించి వారి భవిష్యత్తును కాపాడటమే లక్ష్యం అని పోలీస్ శాఖ స్పష్టం. గంజాయిపై యుద్ధం కొనసాగుతుంది -- యువత భవిష్యత్తును కాపాడటమే లక్ష్యం. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు., ఆదేశాలు, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడి సన్మార్గంలో నడిపించేందుకు ప్రతి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక నిఘా, తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా పోలీస్ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో "డ్రగ్స్‌పై దండయాత్ర 2.0" కార్యక్రమాన్ని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాజులమాండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని యర్రం రెడ్డిపాలెం గ్రామ సమీపంలో నిర్వహించారు.




- ప్రత్యేక నిఘా -- శాస్త్రీయ గుర్తింపు. గంజాయి విక్రయాలు, రవాణా మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా నమోదైన వ్యక్తులు, గంజాయి విక్రేతలు (పెడ్లర్లు), వినియోగదారుల వివరాలను సేకరించి వారిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని, బయోచెక్ పరీక్షల ద్వారా గంజాయి వినియోగదారులను శాస్త్రీయంగా గుర్తించి, వారి ద్వారా గంజాయి సరఫరా వ్యవస్థకు సంబంధించిన ఫార్వర్డ్ మరియు బ్యాక్‌వర్డ్ లింకులను వెలికితీస్తున్నామని, ఈ ప్రక్రియ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ప్రధాన నిర్వాహకులు, మధ్యవర్తులు, విక్రేతలు మరియు ఇతర నిందితులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతను కాపాడటమే లక్ష్యంగా గంజాయి విక్రేతలే కాకుండా గంజాయి వినియోగదారులను కూడా గుర్తించి వారిని వ్యసన విముక్తులుగా మార్చడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. యువతను శిక్షించడం కాదు, వారి జీవితాలను కాపాడటమే మా ఉద్దేశ్యం అన్నారు.గంజాయికి బానిసలైన యువతకు వారి తల్లిదండ్రుల సమ్మతితో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, పాపానాయుడుపేటలోని పునరావాస కేంద్రం, స్విమ్స్ మరియు రుయా ఆసుపత్రి డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స, పునరావాసం కల్పించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్.,సందేశం ఇస్తూ, మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం చట్టపరమైన చర్య కాదు అది యువత భవిష్యత్తును రక్షించే సామాజిక ఉద్యమం. జిల్లా వ్యాప్తంగా నిరంతరం తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రతి యువకుడు వ్యసనాల నుంచి దూరంగా ఉండి విద్య, ఉపాధి, కుటుంబ విలువల పట్ల బాధ్యతతో ముందుకు సాగాలి. గంజాయి రహిత తిరుపతి జిల్లా నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరం అని పేర్కొన్నారు.

- ప్రజలకు విజ్ఞప్తి.

గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసుల అత్యవసర సేవలు: 112 । మహిళా హెల్ప్‌లైన్: 181 । సైబర్ మోసాల హెల్ప్‌లైన్: 1930 । సైబర్ క్రైమ్ పోర్టల్: (112) తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో గాజులమాండ్యం సీఐ ఎం. మంజునాథ రెడ్డి, ఎస్ఐ శ్రీ ఎస్. హరీష్ మరియు పోలీస్ మరియు ఈగల్ సిబ్బంది పాల్గొని గంజాయి వినియోగంపై అనుమానం ఉన్న వ్యక్తులకు ఆధునిక బయోచెక్ టెస్టింగ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు.

# గూడూరు పంబలేరు బ్రిడ్జి నిర్మాణానికి 9 కోట్లు నిధులు విడుదల

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, అసంపూర్తిగా ఉన్న పంపలేరు బ్రిడ్జ్ నిర్మాణానికి 9.26 కోట్లు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి , రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కి , రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి కి కృతజ్ఞతలు.- శాసన సభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పాశిం సునీల్ కుమార్ గతంలో మా నాయకుడు చంద్రబాబు హయాంలో పంబలేరు నది పై బ్రిడ్జ్ నిర్మాణానికి కోరగా 18 కోట్లు కేటాయించి నిధులు మంజూరు చేశారు. అప్పుడు శంఖు స్థాపన చేసి పనులు ప్రారంభించినప్పటికీ గత ప్రభుత్వం హయాంలో పూర్తిచేయలేక కాలయాపన చేసి గడిపేశారు. గత ఎలక్షన్ ప్రచారంలో మేము అధికారంలోకి రాగానే బ్రిడ్జ్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చాము. రోడ్లు భవనాల శాఖామంత్రి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం - నియోజకవర్గం పర్యటన కొచ్చినపుడు బ్రిడ్జ్ ను సందర్శించి ప్రపోజల్స్ రెడీ చేసి పంపమని అధికారులకు తెలిపారు. పేదల సేవలో ప్రభుత్వం - పెన్షన్ పంపిణీ కార్యక్రమంకు లో భాగంగా మొన్న నియోజకవర్గంలో పర్యటన కొచ్చిన ముఖ్యమంత్రి గారు, ఈ బ్రిడ్జ్ కొరకు నిధులు మంజూరు చేస్తామని ప్రజా వేదిక లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట తప్పకుండా బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే 9.26 కోట్లు నిధులు మంజూరు చేసిన. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి , రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కి , రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మాత్యులు శ్రీ దీజ జనార్దన్ రెడ్డి గారికి నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను.





# వెంకటసుబ్బయ్య ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన: మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, గురప్పనాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన వైయస్ ఆర్సీపీ సీనియర్ నాయకులు జి వెంకటసుబ్బయ్య తల్లి గుడ్ల కాలమ్మ ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నివాళులర్పించిన వారిలో మణి, సుబ్రమణ్యం నాయుడు,ముకుందం, వెంకట సుబ్బయ్య,జై సుబ్రమణ్యం,ఎం వెంకట సుబ్బయ్య,జై యేసు,ఎం గంగయ్య,జై ఆనంద్,జై కల్యాణ్,ఎం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తహసీల్దార్



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా వాకాడు మండల తహసీల్దార్ మండలంలోని వాకాడు, నెల్లిపూడి, బాలిరెడ్డిపాలెం, జమీన్‌కొత్తపాలెం, కొండూరు, తిరుమూరు, కల్లూరు గ్రామాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల నమోదు, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వివరాల నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, అర్హులైన ప్రతి ఓటరు వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రజలను కలిసి అవసరమైన పత్రాలను సమర్పించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సహకరించాలని తహసీల్దార్ కోరారు.

# కనీస వేతనాల కోసం పోరుబాట - 30న కలెక్టరేట్ ముట్టడి

## సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు

ప్రజా భూమి ప్రతి నిది : శ్రీకాళహస్తి టౌన్ రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ల వద్ద కొలువు చేస్తున్న 50 లక్షల మంది కార్మికుల కనీస వేతనాల సాధన కోసం పోరుబాటకు సన్నద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళీ పిలుపు నిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో గురువారం సీఐటీయూ శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా మురళి హాజరైన కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఐదేళ్లకోసారి పెరగాల్సిన వేతనాలను దాదాపు15 ఏళ్లుగా ప్రభుత్వం పెంచడం లేదన్నారు. నిత్యావసర ధరల పెరుగుదలతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. పనిగంటలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. కార్మిక రంగంతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తిని కమిటీ చైర్మన్ గా నియమించడం విడ్డూరంగా ఉందన్నారు. మాటలు చెప్పి కార్మికులను మోసం చేస్తుందన్నారు. పెరిగిన ధరలకు, కార్మికులకు ఇస్తున్న వేతనాలకు ఎక్కడా పొంతన కుదరడం లేదన్నారు. ధరలు మాత్రం 134 శాతం పెరిగాయనీ, ప్రభుత్వంలో ఉన్న శాసనసభ్యులు, మంత్రులు వేతనాలు పెంచుకున్నారే తప్ప సంపద సృష్టికర్తలైన కార్మికుల వేతనాలు పెంచేందుకు మాత్రం మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఈ నెల 30, 31న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ఆందోళన కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, గురునాధం, వేణు,రేవతి, వెంకటేష్, కుమార్, రాపూరు సుబ్రమణ్యం, రాజేశ్వరి, హమాలీ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.




# గాండ్ల శివకుమార్ మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. శ్రీకాళహస్తి నియోజకవర్గం,ఏర్పేడు గ్రామానికి చెందిన గాండ్ల శివ కుమార్ ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో కిశోర్ రెడ్డి,రమణయ్య యాదవ్,బత్తిశెట్టి,శివ,నాగార్జున రెడ్డి, రాజేంద్ర,నవీన్,నరేష్ తదితరులు ఉన్నారు.



# రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

ప్రజా భూమి ప్రతినిధిరేణిగుంట: జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు మార్గదర్శకత్వంలో, రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రగ్స్ పై దండయాత్ర 2.0 కార్యక్రమాన్ని రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాజుల మన్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రమరెడ్డి పాలెం గ్రామ సమీపంలో నిర్వహించారు. గంజాయి వినియోగంపై అనుమానం ఉన్న వ్యక్తులను ఆధునిక టెస్టింగ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి విక్రయించిన, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో గంజాయి వినియోగదారుల వివరాలను సేకరించి వారిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని చెప్పారు. గంజాయి కి బానిసలు అయిన యువతకు వారి తల్లిదండ్రుల సమ్మతితో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. గంజాయి వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి కాకుండా కుటుంబ వ్యవస్థకు సమాజానికి తీవ్ర ముప్పుగా మారుతుందని తెలిపారు. ప్రజలు గంజాయి విక్రయాలు మరియు రవాణా వినియోగానికి సంబంధించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని ఈ సందర్భంగా తెలిపారు. డ్రగ్స్ పై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట రూరల్ సీఐ మంజునాథరెడ్డి గాజుల మన్యం ఎస్సై హరీష అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# స్వామివారి ప్రసాదాలను నేలపాలు చెయ్యొద్దు -తలపా దామోదరం రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఆన్లైన్ విధానం ద్వారా ప్రసాదాలు అమ్మకం జరగకపోగా ప్రసాదాలు వృధాగా నేలపాలు అవుతున్నాయని, వాటిని అరికట్టాలని ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి.కి కాంగ్రెస్ పార్టీ తరఫున వినతి పత్రం అందజేయడం జరిగింది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు నూతనంగా ప్రవేశపెట్టినటువంటి ఆన్లైన్ విధానం ద్వారా నిత్యం భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సాంకేతికత పేరుతో ఆన్లైన్ విధానం ద్వారా నిరక్షరాస్యులు, మొబైల్ ఫోన్ లేనివారు ప్రసాదాలు పొందలేకపోతున్నారని, ప్రసాదాలు అమ్మకాలు జరగక నేలపాలవుతుందని దానిని వెనువెంటనే నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరిముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగూరయ్యా, ముని కృష్ణయ్య, చందు, నాగరాజు, అరుణ్, చరణ్, జోసెఫ్,సారధి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవాసులు పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన: మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిది : తొట్టంబేడు శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, గురప్పనాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణవాసులు ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి . అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో మణి, సుబ్రమణ్యం నాయుడు,ముకుందం, వెంకట సుబ్బయ్య,జై సుబ్రమణ్యం,ఎం వెంకట సుబ్బయ్య,జై యేసు,ఎం గంగయ్య,జై ఆనంద్,జై కల్యాణ్,ఎం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు



# తొట్టంబేడులో ఎస్ఐఆర్ పనుల పరిశీలన

## ఎంపీడీవో పి. సురేంద్రనాథ్

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు. తొట్టంబేడు మండల అభివృద్ధి అధికారి పి. సురేంద్రనాథ్ గురువారం మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ఎస్ఐఆర్ కార్యక్రమ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన పూడి,పొయ్య, గాబుచేయను,రౌతుసూరమాల గ్రామాలను సందర్శించి బూత్ లెవెల్ ఆఫీసర్లలతో మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ పనులు ఏ దశలో ఉన్నాయి, ఇంటి సర్వే ఎలా జరుగుతోంది, ఫారం-6, 7, 8ల స్వీకరణ ప్రక్రియ సక్రమంగా సాగుతోందా అనే అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని,కొత్త ఓటర్ల నమోదు,తొలగింపులు,సవరణలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని బీఎల్ఓలకు ఎంపీడీవో సూచించారు.ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని ఆదేశించారు.కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు,బీఎల్ఓలు పాల్గొన్నారు.





ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శుక్రవారం 10 జూలై 2026

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని జూలై 12 నాటికి పూర్తి చేస్తాం

## భారత ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి,
భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను జూలై 12 నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో భారత ఎన్నికల సంఘం సీనియర్ ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో)తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పురోగతిని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటి వరకు 73.4 శాతం ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ పూర్తయిందని తెలిపారు. అలాగే ఏ ఎస్ డి జాబితా పరిశీలనలో 4.42 శాతం పని పూర్తయిందని, మరో 7 నుంచి 8 శాతం వరకు ఏ ఎస్ డి నమోదులు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇంకా సేకరించాల్సిన ఫారాలు, ఏ ఎస్ డి కు సంబంధించిన నమోదులను గుర్తించి, వాటి డిజిటలైజేషన్, అప్‌లోడింగ్ ప్రక్రియను వచ్చే 24 గంటల్లో పూర్తి చేస్తామని, శుక్రవారం సాయంత్రాని కల్లా ఈ ప్రక్రియను పూర్తిచేసే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని వివరించారు. జిల్లాలో మిగిలిన సుమారు 8 శాతం పనిని పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని, జూలై 12 నాటికి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తిచేసి, అనంతరం తుది ధృవీకరణ, సమీక్ష ప్రక్రియలను చేపడతామని తెలిపారు. పని పురోగతిని మరింత వేగవంతం చేయడానికి 80 శాతం కంటే తక్కువ పురోగతి నమోదైన లేదా వెనుకబడిన బూత్‌లకు అదనంగా ఇద్దరు నుంచి ముగ్గురు అధికారులను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం వేళల్లో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ చేపడుతుండగా, సాయంత్రం వేళల్లో అదనపు బృందాలు వారితో కలిసి కూర్చుని ఫారాల పరిశీలన, డిజిటలైజేషన్, ఆన్‌లైన్ అప్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నాయని చెప్పారు. జిల్లా యంత్రాంగం, ఎన్నికల విభాగం అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు) సమన్వయంతో పనిచేస్తున్నందున భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా జూలై 12 నాటికి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపీఎస్‌పీడీసీఎల్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోథేటి, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శారదా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, ఎన్నికల సెల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవంలో ప్రతిభకు పట్టం కట్టిన హోలీక్రాస్



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట
సూళ్లూరుపేటలోని (వి ఎస్ ఎస్ సి)హోలీక్రాస్ స్కూల్‌లో గురువారం విజయోత్సవం--2025-26 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ, పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై 10వ తరగతిలో 550కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, సూళ్లూరుపేటలో తొలి ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా గుర్తింపు పొందిన ఈ విద్యాసంస్థ మరోసారి టౌన్ ఫస్ట్ స్కూల్‌గా నిలిచి తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది. విద్యా నాణ్యత, క్రమశిక్షణ, అత్యుత్తమ ఫలితాలతో హోలీక్రాస్ స్కూల్ విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తోందని అతిథులు ప్రశంసించారు.

# ఓవర్ లోడ్ కంకర ట్రిప్పర్లను స్వాధీనం చేసుకొని వెనక్కి పంపిన రెవెన్యూ



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.
తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పిపిపురం పంచాయతీ చమర్తకండ్రిగ క్వారీ నుంచి ఓవర్ లోడ్తో కంకరను తరలిస్తున్న ఆరు ట్రిప్పర్లను సంబంధిత రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని వెనక్కి పంపించారు.కంకర ఓవర్ టన్నేజ్తో ట్రిప్పర్లు రోడ్లపై పరుగులు తీస్తూ సాధారణ జన జీవనానికి ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు రెవెన్యూ శాఖకు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో స్థానిక తహసీల్దార్ శివప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం పిపిపురం వీఆర్వో మునిరాజా ఓవర్ లోడ్తో కంకర ను తరలిస్తున్న ట్రిప్పర్లను ఆపి రికార్డులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో అధికమైన టన్నేజ్తో కంకరను తరలిస్తున్నట్టు గుర్తించి ఆరు ట్రిప్పర్లను స్వాధీనం చేసుకొని తిరిగి క్వారీ వద్దకు వెనక్కి పంపించారు.

# ఆరోగ్యానికి మేలు చేసే శాఖాహారం

## -ఆర్డీవో అరుణకుమారి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
శాకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని ఆర్డీవో అరుణ కుమారి సూచించారు.గూడూరు పట్టణంలోని చాణక్య అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రకృతి పిరమిడ్ జ్ఞాన ఆరోగ్య కేంద్రం, గూడూరు పి.ఎస్.ఎస్.ఎం మరియు స్పిరిచువల్ టాబ్లెట్స్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని చాణక్య అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమ్మా ఆజీవా ప్రాజెక్ట్ రెండో వార్షికోత్సవం దిగ్విజయంగా జరిగింది.ఈ సందర్భంగా ఉచిత కంప్యూటర్ లో శిక్షణ పూర్తి చేసుకున్నవిద్యార్థిని విద్యార్థులకు ఆర్డీవో అరుణ కుమారి చేతుల మీదుగా సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అరుణ కుమారి మాట్లాడుతూ..నేటి జీవన విధానాన్ని గుర్తుంచుకుని ఆ ప్రకారంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు.శాకాహారం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని ఆమె వివరించారు.ఇంకా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మూన్ సోషల్ సర్వీస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివకుమార్,ప్రాజెక్ట్ ఇన్ చార్జి దేవరాజు, కోర్సు నిర్వాహకులు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# తంబిగానిపల్లిలో ఎస్ఐఆర్ ఇంటింటి సర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు:
బంగారుపాళ్యం మండల పరిధిలోని తంబిగానిపల్లి గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న సర్వే తీరును తనిఖీ చేసి, 2025 ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను పరిశీలించారు. అలాగే ఓటర్లకు సంబంధించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువుల వివరాల ధృవీకరణ విధానాన్ని పరిశీలించి, ప్రతి అర్హ ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# యాదమరి మండల సమాఖ్య సభ్యులకు బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ శిక్షణ

## పాల్గొన్న జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
చిత్తూరు జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని 19 మండలాల మండల సమాఖ్య సభ్యులకు బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పాల్గొని ముఖ్యమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా పీడీ గారు మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి మండల సమాఖ్య స్థానిక వనరులు, మార్కెట్ అవకాశాలు మరియు సభ్యుల నైపుణ్యాలను గుర్తించి ఆదాయాన్ని పెంచే వ్యాపార ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.అలాగే, ప్రతి వ్యాపార కార్యక్రమాన్ని లాభదాయకంగా, స్థిరంగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, బ్యాంకుల అనుసంధానం, మార్కెటింగ్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ స్థాయిలోని స్వయం సహాయక సంఘాలకు చేరవేసి, ప్రతి మహిళా సభ్యురాలు ఆదాయ వృద్ధి దిశగా ముందుకు సాగేందుకు సహకరించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, యాదమరి మండల సమాఖ్య సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పనులను వేగవంతం చేయాలి

## నిధుల వినియోగంలో జాప్యానికి తావివ్వొద్దు -- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: షెడ్యూల్డ్ కులాల జనాభా అధికంగా ఉన్న గ్రామాల్లో సమగ్రాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, జీవన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి, మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ ఒ సాధికారత అధికారి రబ్బానీ భాష, పంచాయతీ రాజ్ అధికారులతో కలసి పథకం అమలు, నిధుల వినియోగం, పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2026--27 ఆర్థిక సంవత్సరానికి పీఎంఏజీవై పథకం కింద చిత్తూరు జిల్లాకు మొత్తం రూ.1,096 .32 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో పంచాయతీరాజ్ శాఖ ద్వారా 117 పనుల అమలుకు రూ.245.21 లక్షలు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 287 పనుల అమలుకు రూ.851.11 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 404 అభివృద్ధి పనులు చేపట్టగా, వాటిలో 225 పనులు పూర్తయ్యాయి, 147 పనులు పురోగతిలో ఉన్నాయి, 32 పనులు ఇంకా ప్రారంభం కాలేదు అని సమీక్షించారు. పూర్తయిన పనులకు సంబంధించిన పరిపాలనా అనుమతులు, సాంకేతిక అనుమతులు, ఒప్పంద ప్రక్రియ, పాస్ ఆర్డర్లు, డిజిటల్ ఎం-బుక్ నమోదు, బిల్లుల సమర్పణ, లబ్ధిదారుల ఖాతాలకు నిధుల జమ వంటి ప్రతి దశను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. బిల్లుల సమర్పణలో ఎటువంటి జాప్యం లేకుండా, నిధుల వినియోగం సజావుగా కొనసాగేలా... అవసరమైన అన్ని ప్రక్రియలను సమయానికి పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు.ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన ద్వారా తాగునీరు, అంతర్గత రహదారులు, పారిశుధ్యం, డ్రైనేజీ, విద్యుత్, విద్య, ఆరోగ్యం, అంగన్‌వాడీ, సామాజిక మౌలిక వసతులు, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిది ద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, క్షేత్రస్థాయిలో అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నవీకరించాలని, మంజూరైన ప్రతి రూపాయి పారదర్శకంగా వినియోగించబడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పీఎంఏజీవై కింద చేపట్టిన ప్రతి పని సకాలంలో పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ రవి ప్రకాష్ నాయుడు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ సి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, సహాయ ఇంజనీర్లు, ఎంపీడీవోలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# నాణ్యమైన విద్యకు మెరుగైన వసతులే పునాది: డీఈఓ కే.వి.ఎన్. కుమార్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
.రేణిగుంట మండలం ఆర్. మల్లవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నూతనంగా నిర్మించిన భవనాన్ని జిల్లా విద్యాశాఖాధికారి కే.వి.ఎన్. కుమార్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పాత పాఠశాల భవనం తొలగించబడటంతో గ్రామస్తులు ఏకమై నూతన పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని అందించినట్లు తెలిపారు. అనంతరం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో సుమారు రూ.15 లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. గ్రామస్తుల సేవాభావాన్ని అభినందించిన జిల్లా విద్యాశాఖాధికారి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇటువంటి సహకారం ఇతర గ్రామాలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ భరత్ కుమార్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వెంకటరమణ, డి.ఈ. కుప్పుస్వామి, ఏ.ఈ. చంద్రశేఖర్, వన్నెకుల రాష్ట్ర డైరెక్టర్ చిన్నారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బాబుస్వామి, ఉపాధ్యాయురాలు శ్యామల, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాయుడుపేట నేత బొల్లకాయల విజయభాస్కర్ నియామకం



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.
నిబద్ధతకు దక్కిన గుర్తింపు: కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి పదవికి ఎదిగిన బొల్లకాయల విజయభాస్కర్.విజయవాడ బీజేపీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం: రాష్ట్ర అధ్యక్షుడు పవతల సురేష్‌ను సత్కరించిన విజయభాస్కర్.భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నెల్లూరు జిల్లాకు చెందిన సీనియర్ దళిత నేత బొల్లకాయల విజయభాస్కర్ నియమితులయ్యారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి దశాబ్దాలుగా ఎస్సీ మోర్చా బలోపేతానికి చేసిన సేవలను గుర్తించి బీజేపీ అధిష్ఠానం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది.గురువారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పవతల సురేష్ ను విజయభాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర అధ్యక్షుడిని శాలువాతో సత్కరించారు.
కార్యకర్త నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు
1999లో బీజేపీలో సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన విజయభాస్కర్..



2002లో ఎస్సీ మోర్చా నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయవంతంగా పనిచేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన అనంతరం ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పదోన్నతి పొందారు.
దళిత సంక్షేమే లక్ష్యం
ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి, తిరుపతి, నెల్లూరు జిల్లా నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షుడు పవతల సురేష్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దళితుల సంక్షేమం, అణగారిన వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# ఇంటింటికీ వచ్చే బిఎల్ఓలకు సహకరించండి: నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపు



బిఎల్ఓలకు సహకరించండి

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.
ఓటు నమోదుకు జూలై 15 చివరి తేదీ.. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోండి.
ప్రజాస్వామ్యంలో ఓటే శక్తి: నూతన ఓటర్ల నమోదుపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి.నాయుడుపేట మున్సిపల్ పరిధిలో అర్హులైన ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపునిచ్చారు. ఇందుకోసం ఇంటింటికీ వచ్చే బూత్ లెవెల్ అధికారులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టణంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం వేగంగా జరుగుతోందని తెలిపారు.
జూలై 15 చివరి తేదీ
నూతన ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు చేర్పులకు ఈ నెల 15వ తేదీ తుది గడువు అని కమిషనర్ స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఫారం-6 ద్వారా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేర్లలో తప్పులు, అడ్రస్ మార్పు, పేరు తొలగింపునకు సంబంధించిన దరఖాస్తులను కూడా ఈ గడువులోపే సమర్పించాలన్నారు. ఓటర్ల వెరిఫికేషన్, కొత్త ఓట్ల నమోదు కోసం మున్సిపల్ సిబ్బంది, బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్తున్నారని చెప్పారు. ఆ సమయంలో ప్రజలు తమ గుర్తింపు కార్డులు, ఆధార్ వివరాలు అందజేసి పూర్తి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని, కాబట్టి ఎవరూ కాలయాపన చేయవద్దని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హత ఉండి ఓటు హక్కు లేనివారు ఎవరూ ఉండకూడదని మున్సిపాలిటీ లక్ష్యమని కమిషనర్ షేక్ ఫజులుల్లా పేర్కొన్నారు.

# మట్టి, గ్రావెల్ మాఫియాకు నూతన సీఐ గట్టి హెచ్చరిక

## అనుమతులు లేకుండా చెరువుల్లో తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ:
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ పోలీస్ స్టేషన్‌కు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా శ్రీకాళహస్తి సీఐ కె. లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి, గ్రావెల్ తవ్వకాలపై తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన సీఐ, మండల పరిధిలోని చెరువుల్లో జేసీబీలు, ప్రొక్లెయిన్ల సహాయంతో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వడం, తరలించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. చెరువుల నుంచి మట్టి అవసరమయ్యే రైతులు లేదా ఇతర వ్యక్తులు సంబంధిత రెవెన్యూ, గనుల శాఖ అధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందిన తర్వాతే మట్టిని తీసుకెళ్లాలని సూచించారు.అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండలంలో అక్రమ మట్టి, గ్రావెల్ తవ్వకాలపై ఫిర్యాదులు అందితే వెంటనే చర్యలు తీసుకుంటామని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న మట్టి మాఫియా, గ్రావెల్ మాఫియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా ఖనిజ సంపదను తరలించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పేర్కొన్నారు.కాగా, ఇంతకుముందు బి.ఎన్. కండ్రిగ సీఐగా పనిచేసిన తిమ్మయ్యకు సాధారణ బదిలీ జరగడంతో ఆయన స్థానంలో కె. లక్ష్మీనారాయణను బదిలీ చేశారు. ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన కె. లక్ష్మీనారాయణ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ప్రజలు చట్టాలను గౌరవించి అధికారుల అనుమతులతోనే మట్టి, గ్రావెల్ వినియోగించుకోవాలని, అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ కె. లక్ష్మీనారాయణ కోరారు. మీడియాసమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన కామన్ గుడ్ ఫండ్ కమిటీ సమావేశం

## ఆలయాల అభివృద్ధి, ధూప దీప నైవేద్య పథకం విస్తరణ, కొత్త పనులకు నిధులు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కీలక నిర్ణయాలు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన నేడు సచివాలయంలో కామన్ గుడ్ ఫండ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కార్యదర్శి కన్నబాబు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, దేవాదాయ శాఖ సలహాదారు సీత రామాంజనేయ ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ శేఖర్, స్థపతి పరమేశ్వరప్ప, దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో కామన్ గుడ్ ఫండ్ ద్వారా చేపడుతున్న ఆలయాల అభివృద్ధి పనులు, ధూప దీప నైవేద్య పథకం (ఱణచీూ), రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన కొత్త ప్రతిపాదనలు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, పెండింగ్ పనుల పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**కామన్ గుడ్ ఫండ్ ధర్మ పరిరక్షణకు అండ**

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ: కామన్ గుడ్ ఫండ్ హిందూ ధార్మిక సంస్థల అభివృద్ధికి అత్యంత కీలకమైన నిధి అని పేర్కొన్నారు. 6(సి) కేటగిరీకి చెందిన సంస్థలను మినహాయించి మిగిలిన దేవాలయాలు, ధార్మిక సంస్థలు తమ అంచనా ఆదాయంలో 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్‌కు జమ చేస్తాయని తెలిపారు.ఈ నిధులను ఆలయాల పునరుద్ధరణ, పరిరక్షణ, వేద, ఆగమ పాఠశాలల స్థాపన, బలహీన వర్గాల గృహ నిర్మాణ కాలనీల్లో దేవాలయాల నిర్మాణం, ఆర్థికంగా బలహీనమైన దేవాలయాలకు ధూప-దీప-నైవేద్యాల నిర్వహణ, హిందూ ధర్మ ప్రచారం వంటి కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వివరించారు.

**గత ప్రభుత్వం పెండింగ్ పనులకు వేగం -- కొత్త పనులకు భారీ నిధులు**

2019-20 నుంచి 2023-24 వరకు గత ప్రభుత్వం 919 దేవాలయాలకు రూ.640.50 కోట్లు మంజూరు చేసినప్పటికీ, కేవలం 372 దేవాలయాల్లో మాత్రమే రూ.225.04 కోట్లతో పనులు పూర్తయ్యాయని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెండింగ్ పనులకు ప్రాధాన్యతనిస్తూ 282 దేవాలయాల్లో రూ.181.38 కోట్లతో పనులు పూర్తి చేయగా, మరో 236 దేవాలయాల్లో పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా 659 దేవాలయాలకు రూ.789.92 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది.

**పనుల పురోగతిపై సమీక్ష**

2024-25 నుంచి 2026-27 వరకు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మంజూరైన పనుల పురోగతిపై మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. మొత్తం 659 అభివృద్ధి పనులకు అనుమతి లభించిది. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, పెండింగ్ టెండర్లు, టెక్నికల్ శాంక్షన్లు, పరిపాలనా అనుమతులను వేగవంతం చేసి అన్ని పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**కొత్త ప్రతిపాదనలకు ప్రాధాన్యం**

రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీలు పంపిన అభివృద్ధి ప్రతిపాదనలను కమిటీ పరిశీలించిందని, నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతిపాదనలకు దశలవారీగా కామన్ గుడ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**గోదావరి పుష్కరాల ఏర్పాట్లు**

2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని 276 దేవాలయాల అభివృద్ధికి రూ.87.03 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, అన్ని పనులను పుష్కరాల నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి గ్రామంలో ఆలయం లేదా భజన మందిరం టీటీడీ సహకారంతో రూ.750 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఆలయం లేదా భజన మందిరం ఏర్పాటు చేసే మహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.

**ధూప దీప నైవేద్య పథకం విస్తరణకు ఆమోదం:**

గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఆదాయ వనరులు లేని దేవాలయాలు, అక్కడ సేవలందిస్తున్న అర్చకులకు ఆర్థిక సహాయం అందించేందుకు అమలవుతున్న లిధూప దీప నైవేద్య పథకం పై కూడా సమావేశంలో సమీక్ష జరిగింది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 6,137 దేవాలయాలు/అర్చకులు ఈ పథకం కింద లబ్ధి పొందుతుండగా, ఇందు కోసం ప్రతి నెల రూ.6.13 కోట్లు, సంవత్సరానికి రూ.73.64 కోట్లు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఖర్చు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.ఇటీవల అందిన దరఖాస్తులను పరిశీలించగా మరో 122 దేవాలయాలు ఈ పథకానికి అర్హత సాధించినట్లు కమిటీ గుర్తించింది.దీంతో ఆ 122 దేవాలయాలను కూడా ధూప దీప నైవేద్య పథకం పరిధిలోకి తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి నెల అదనంగా రూ.12.20 లక్షలు, సంవత్సరానికి రూ.1.46 కోట్లు కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేయనున్నారు.

**ధర్మ పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం:**

హిందూ ధర్మ పరిరక్షణ, ఆలయాల పునరుద్ధరణ, భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం, ఆర్థికంగా బలహీనమైన దేవాలయాలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. కామన్ గుడ్ ఫండ్‌ను అదే లక్ష్యంతో పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రంలోని ప్రతి ఆలయం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం.” అని మంత్రి ఆనం తెలిపారు

# క్రాంతికుమార్ ఆత్మహత్య చేసుకుంటే మాదిగ పౌరుషం ఎక్కడికి పోయింది?

- రాష్ట్రంలో డైవర్షన్ రాజకీయాలకు టీడీపీ ప్రభుత్వం తెరలేపింది.
- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ఘటనను పక్కదారి పట్టిస్తున్నారు.
- దళిత ఎమ్మెల్యే ఎంఎస్ రాజును రాజకీయ పావుగా ఉపయోగిస్తున్నారు.
- క్రాంతికుమార్ మరణంపై టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఎంఎస్ రాజు ఎందుకు స్పందించలేదు.
- దళితులపై జరుగుతున్న అన్యాయాలపై టీడీపీ ప్రభుత్వం మౌనం వీడాలి.
- తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజాలు వెలికితీయాలి : కొమ్మూరి కనకారావు.

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నడుస్తోంది రాజ్యాంగబద్ధమైన ‘రూల్ ఆఫ్ లా’ కాదని.. చంద్రబాబు, లోకేష్‌లు రుద్దిన ‘రూల్ ఆఫ్ ఫియర్’ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నందమూరి లక్ష్మీ పార్వతి గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ చేతగానితనం వల్ల రాష్ట్రం అవినీతిలో నెంబర్ వన్‌గా మారిందని, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఐదేళ్ల స్వర్ణయుగ పాలనలో విద్యా, సంక్షేమ రంగాల్లో రాష్ట్రం సాధించిన కేంద్ర అవార్డులను గుర్తుచేసిన ఆమె, ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ తెచ్చిన ‘రెడ్ బుక్ రాజ్యాంగం’తో అక్రమ కేసులు, లాకప్ డెత్‌లు పెరిగిపోయాయని.. వైయస్.జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను ప్రైవేట్ పరం చేస్తూ తండ్రీకొడుకులు కమిషన్ల దందాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో ‘మౌన విప్లవం’ మొదలైందని, త్వరలోనే ఈ దుష్ట పరిపాలనకు ప్రజలు చరమగీతం పాడటం ఖాయమని లక్ష్మీ పార్వతి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే... రాష్ట్రంలో ఏ వర్గాన్ని చూసినా బాధ, దుఃఖం, ఏడుపులే కనిపిస్తున్నాయి. రైతులు రోడ్ల మీదకు వచ్చి పంటలు పారబోసి ఏడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేస్తూ కార్మికుల పొట్ట గొడుతున్నారు. గత ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి సహకరించిన ఉద్యోగులు సైతం ఈరోజు రోడ్డున పడి బాధపడుతున్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని, తానే సెల్ ఫోన్ కనిపెట్టానని కోతలు కోసే చంద్రబాబును నమ్మి ప్రజలు ఘోరంగా మోసపోయారు. వైఎస్ జగన్ 5 ఏళ్ల పరిపాలన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక స్వర్ణయుగం. దీనికి కేంద్ర అవార్డులే నిదర్శనం. పేద వర్గాల సంక్షేమం కోసం వైయస్. జగన్ తీసుకున్న అద్భుత నిర్ణయాల వల్ల కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుండి ఎన్నో అవార్డులు వచ్చాయి. అలాగే హోంశాఖ నుండి ఏపీ పోలీసు వ్యవస్థకు 6-7 సార్లు అవార్డులు దక్కాయి. విద్యారంగంలో సైతం విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ‘నాడు-నేడు’ ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి, ఇంగ్లీష్ విద్యను అందుబాటులోకి తెచ్చి, పేద విద్యార్థులను ఐక్యరాజ్యసమితి వేదికపై ధారాళంగా మాట్లాడించిన ఘనత.. విజనరీ లీడర్ వైయస్. జగన్ కే దక్కుతుంది.నేడు ఏపీలో రూల్ ఆఫ్ లా కాకుండా ‘రూల్ ఆఫ్ ఫియర్’ (భయానక పాలన) నడుస్తోంది. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన పోలీస్ వ్యవస్థను టీడీపీ, జనసేన కూటమి తమ జేబు సంస్థగా మార్చుకుంది. పోలీస్ స్టేషన్లకు వెళ్తే ప్రాణాలతో తిరిగి వస్తామనే నమ్మకం ప్రజల్లో సన్నగిల్లింది. ప్రభుత్వ అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తే జర్నలిస్టులు, సోషల్ మీడియా కార్యకర్తలు, యాక్టివిస్టులపై ఉపా (ఖూూ) చట్టాల క్రింద అక్రమ కేసులు పెడుతున్నారు. రూముల్లో నక్సల్స్ పుస్తకాలు, ఆయుధాలు పడేసి జైళ్లకు పంపే దారుణ సంస్కృతిని తెచ్చారు. లోకేష్ తెచ్చిన ‘రెడ్ బుక్’ రాజ్యాంగం వల్ల రాష్ట్రంలో లాకప్ డెత్‌లు, హత్యలు పెరిగిపోయాయని.. సాయి కృష్ణ, మాల గంగమ్మ, తిరుపతిమ్మ, కళావతి, క్రాంతి కుమార్ ల మరణాలే దీనికి నిదర్శనం. నా కొడుకు బూడిదైనా ఇవ్వండి. కనీసం ఆ బూడిద తీసుకెళ్లి మేము కర్మ క్రియలు చేసుకుంటాం అని వేడుకుంటున్న సాయికృష్ణ తల్లి కన్నీటికి అంతం లేదు. ఈ కూటమి ప్రభుత్వాన్ని నాశనం చేయడానికి ఆమె కన్నీరు బొట్టు ఒక్కటి చాలు. కడప స్టీల్ ప్లాంట్ క్రెడిట్ దొంగిలించేందుకే చంద్రబాబు మళ్లీ శంకుస్థాపనల డ్రామాలు ఆడుతున్నారు. వైయస్.జగన్ భారీగా నిధులిచ్చి, భూములు సేకరించి జిందాల్ సంస్థకు అప్పగించారు. మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వం పబ్లిసిటీ పిచ్చితో ఒకరు చేసిన అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకుంటూ దొంగల కంటే హీనంగా ప్రవర్తిస్తోంది. స్వయంగా జిందాల్ సంస్థ స్టేట్మెంట్ ఇచ్చాక చంద్రబాబు చేస్తున్న క్రెడిట్ చోరీ ఏంటో ప్రజలందరికీ అర్థమైంది. 1995లో సొంత మామ ఎన్టీఆర్ గారికి వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. 2004 వరకు సాగిన ఆయన పాలన ఒక రాక్షస పాలన, ఆల్విన్ లాంటి ఎన్నో ప్రభుత్వ సంస్థలను అమ్మేశారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు పాలనలోనే వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, బషీర్ బాగ్ లో రైతులపై కాల్పులు జరిపించి చంపించారు. వరల్డ్ బ్యాంక్ అమ్ముడుపోయిన జీతగాడని కమ్యూనిస్టులు ఆయనపై పుస్తకాలు వేశారు. ఎప్పుడూ అడ్డదారిలోనే వాజ్ పేయి, మోడీల కాళ్లు పట్టుకుని అధికారంలోకి రావడం చంద్రబాబుకు అలవాటు. నాలుగోసారి ముఖ్యమంత్రి అయినా చంద్రబాబు రాష్ట్రానికి ఒక్క అభివృద్ధి, మంచి పని చేసిన చరిత్ర లేదు. గతంలో కూడా చంద్రబాబు చక్కెర ఫ్యాక్టరీలను, పాల డెయిరీలను అడ్డగోలుగా ప్రైవేటుకు కట్టబెట్టారు. తన సొంత సంస్థ ‘హెరిటేజ్’ ప్రయోజనాల కోసమే చంద్రబాబు ఇటువంటి స్వార్థపూరిత పరిపాలన సాగిస్తున్నారు. వైయస్.జగన్ రాష్ట్రం కోసం నిర్మించిన ఆస్తులను చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తూ కమిషన్లు నొక్కుతున్నారు. రామాయపట్నం పోర్టు, 17 మెడికల్ కాలేజీలను కారు చౌకగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారు. దోచుకున్న లక్షల కోట్ల బ్లాక్ మనీని దాచుకోవడానికి అమెరికా, సింగపూర్, మారిషస్, దుబాయ్, ఇండోనేషియా, చైనాలలో చంద్రబాబు పెట్టుబడులు పెట్టారు. చంద్రబాబు, లోకేష్‌లు దావోస్ వెళ్లడం కేవలం ఎంజాయ్ చేయడానికే తప్ప రాష్ట్రానికి తెచ్చిన పెట్టుబడులు శూన్యం.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బీహార్ కంటే దారుణంగా తయారైంది. నేరం చేసిన వారిని వదిలేస్తూ బాధితులపైనే కేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ‘రావణ్’ అనే అబ్బాయిని హైదరాబాద్ నుండి పట్టుకొచ్చి అక్రమంగా వేధించడం దారుణం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీరు తీవ్రఆక్షేపణీయం. పవన్ కళ్యాణ్ మీద ఎంతో మంది ఆశలు పెట్టుకుంటే ఆయన మాత్రం చంద్రబాబు కంటే ఘోరంగా తయారయ్యాడు. తనను ఇమిటేట్ చేస్తూ మాట్లాడినందుకు ‘రావణ్’ అనే సోషల్ మీడియా కార్యకర్తను హైదరాబాద్ నుండి పట్టుకొచ్చి అక్రమ సెక్షన్లతో వేధిస్తున్నారు. ఇది రాక్షస పాలన కాదా? నేరం చేసిన టీడీపీ నేతలు పెళ్లికొడుకుల్లా తిరుగుతుంటే, బాధితులపైనే పోలీసులు కేసులు పెడుతున్నారు. వృద్ధ దంపతుల భూములు, చివరికి స్మశానాలను కూడా టీడీపీ ఎమ్మెల్యేలు కబ్జా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సాగుతున్న దుష్ట పరిపాలనను చూసి జనం తెగ ఏడుస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజల్లో ఒక ‘మౌన విప్లవం’ రేగుతోందని లక్ష్మీ పార్వతి హెచ్చరించారు. ఈ సందర్భంగా కవి జంధ్యాల పాపయ్య శాస్త్రి గారి చెప్పిన పద్యం “కర్కస కరాళ కారు మేఘాల నీడలు ఎగురుతున్నవి ప్రజల నెమ్మోగములందు...” ను గుర్తుచేస్తూ, రాష్ట్రంలో కారుచీకట్లు కమ్ముకున్నాయని ఆవేదన చెందారు. త్వరలోనే ఈ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడటం ఖాయమని, ఆ తర్వాత చంద్రబాబు, లోకేష్‌లు ఎదుర్కోబోయే కష్టాలను కూడా ఊహించుకోవచ్చని లక్ష్మీ పార్వతి హెచ్చరించారు.

# వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని నగిరి గుట్టలో ఉన్న సంక్షేమ వసతి గృహాలను గురువారం ఫుడ్ కమిషన్ మెంబర్ లలిత దేవి అకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా రికార్డులు, వంటగది, విద్యార్థుల గదులను ఆమె పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో హాస్టల్లోని వసతి, భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్టల్స్ లో సిసి కెమెరాల ఏర్పాటు గురించి వార్డెన్ లక్ష్మీ ని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న వార్డెన్ లక్ష్మీని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులని లతో మాట్లాడుతూ వసతి గృహాలకు ప్రభుత్వం అందించే ఫలాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ఆమెను దుశ్యాలవతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహాశీల్దార్ సుధీర్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి 63వ జన్మదిన వేడుకలను గురువారం ఆయన నివాసంలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు అంబకపల్లె మునయ్య, బ్రహ్మయ్య, కులశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ఆయన నివాసానికి చేరుకుని జన్మదిన కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని శాలువాతో సత్కరించి పూలబొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంకట్రామిరెడ్డి మంచి ప్రజా నాయకుడని, అడిగిన వారికి లేదనకుండా తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందించే వ్యక్తి అన్నారు. అలాంటి మంచి వ్యక్తి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులుమాట్లాడుతూ వెంకట్రామిరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకుడాలలో శోకసంతప్త కుటుంబాన్ని పరామర్శించిన బీటెక్ రవి



ప్రజాభూమి, లింగాల

లింగాల మండలంలోని చిన్నకుడాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు గంగిరెడ్డి గారి తండ్రి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ,పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, వెంపల్లె టీడీపీ ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తో కలిసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతునికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.అనంతరం అదే గ్రామానికి చెందిన బాబు రెడ్డి, దుష్యంత్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడిన బీటెక్ రవి గారు, స్థానికులు వినిపించిన పలు సమస్యలను స్వయంగా తెలుసుకుని, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల అధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి, లింగాల మండల సొసైటీ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, పుష్పానాథ్ రెడ్డి, గురవిరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్‌కు ఘన సన్మానం

## ముద్దనూరుకు బదిలీ అయిన వేణుగోపాల్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

వేముల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి బదిలీపై ముద్దనూరుకు వెళ్తున్న సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్,ఏఎస్ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ కేశవ ,రియాజ్ లు,సహచర సిబ్బంది ఆయన సేవలను కొనియాడారు.

# ఇందిరమ్మ కాలనీలో శ్రీ సీతారామాలయానికి శంకుస్థాపన

**మారెడ్డి లతా రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన**

**వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు - త్వరితగతిన పూర్తి చేయాలన్న కోరిక**



ప్రజాభూమి, సింహాద్రిపురం


సింహాద్రిపురం మండలం ఇందిరమ్మ కాలనీలో నూతన శ్రీ సీతారామాలయ నిర్మాణానికి గురువారం వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి ఆలయ నిర్మాణం గ్రామానికి ఎంతో శుభప్రదమైన విషయమని అన్నారు.



ఆలయాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, భక్తులందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరుకుంటున్నామన్నారు. శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాలశ్రీధర్ రెడ్డి, పీజీ గోపాల్ రెడ్డి, హుస్సేన్ పీరా, జాలరి మహేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల అమలు ఎప్పుడు?

- పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్



ప్రజాభూమి, వేంపల్లె

సూపర్ సిక్స్ హామీలలో అమలు కాకుండా పెండింగ్‌లో ఉన్న హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో ముఖ్యమంత్రి స్పష్టం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణమని అన్నారు. ఈ హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేసి కూటమికి అధికారం అప్పగించారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే సామాజిక పెన్షన్ వంటి ప్రధాన హామీలు అమలు కాలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో మాట తప్పుతోందని తులసి రెడ్డి ఆరోపించారు. కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 25 నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని అన్నారు. అలాగే 19 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పిన ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలు కాలేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాదిరిగా కూటమి ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో మాట తప్పవద్దని తులసి రెడ్డి హెచ్చరించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి పెండింగ్ బకాయిలతో సహా నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పెన్షన్ పథకాలను అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# పాఠశాల సందర్శన

**కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు గూడూరు మండలంలోని జడ్‌పీ హై స్కూల్, మల్లవోలు పాఠశాలను సందర్శించి విద్యా, అకడమిక్ మరియు ఇతర కార్యక్రమాల అమలును సమీక్షించారు**



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న యోగా కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థులు ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకొని శారీర క, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాగి జావా పంపిణీ కార్యక్రమం పరిశీలించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు అనంతరం 10వ తరగతి, 9వ తరగతి, 8వ తరగతి విద్యార్థుల అభ్యాస ఫలితాలను పరిశీలించి, విద్యార్థుల నోట్‌బుక్‌ల దిద్దుబాటు విధానం, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, అకడమిక్ క్యాలెండర్ అమలు, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల అభ్యాస స్థాయిని సమగ్రంగా సమీక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలును కూడా పరిశీలించిన యు.వి. సుబ్బారావు , విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు, ఎండీఎం రిజిస్టర్ల నిర్వహణను తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యూనిఫాం ధరించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు సూచించారు.

# ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటి సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి,గన్నవరం

విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయం జరిగిన ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటి సమావేశంలో పాల్గొన్న మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు మరియు విజయవాడ ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ వల్లభనేని బాలశౌరి . ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ, ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ కో-ఛైర్మన్ కేశినేని శివనాథ్ (చిన్ని), గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు , విజయవాడ విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతారెడ్డి , ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల విద్య, వైద్యం, ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**పి 4 తో రాష్ట్రంలో నిరుద్యోగం, పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ప్రజల విద్య, వైద్యం ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖల మంత్రి డా.డోలా. శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం అమరావతి సచివాలయంలో విబిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమర్థవంతంగా పనిచేసే సంరక్షణ ఆర్థిక వ్యవస్థను రూపొందించడం అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కి ముఖ్య అతిథిగా మంత్రి డా. స్వామి హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ లో... పేదరిక నిర్మూలన, ఆకలి లేని స్థితి, మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, తగిన పని మరియు ఆర్థిక వృద్ధి, అసమానతను తగ్గించడం, సుస్థిర నగరాలు మరియు సమాజాలు, శాంతి, న్యాయం మరియు బలమైన సంస్థలు, లక్ష్యాల సాధన కోసం భాగస్వామ్యం అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....ప్రజల విద్య, వైద్యం ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. పి 4 తో రాష్ట్రంలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కృషి చేస్తున్నారు. వీజీ బీ రామ్ జీ నుంచి యువతకు నైపుణ్య శిక్షణ వంటి వాటితో అందరికీ ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ కార్యాలయాల ద్వారా కౌసల్యం కార్యక్రమంతో గ్రామాల్లోని నిరుద్యోగ యువతను గుర్తించి నైపుణ్య శిక్షణ ఇచ్చిన అనంతరం వారికి వర్క్ ఫ్రొం హోం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. రాష్ట్రం అన్ని రంగాల్లో వృద్ధి సాధించాలి. వృద్ధులకు సైబర్ క్రైమ్స్ మోసాల పట్ల అవగాహన కల్పించాలి. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ వర్క్ షాప్ లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ కార్యదర్శి IAS ఎ. సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ దేవస్థాన స్మార్త వేద పాఠశాలలో ప్రవేశాల సందడి



విద్యార్థుల దరఖాస్తుల పరిశీలన, ప్రతిభా పాటవాల పరీక్ష పూర్తి.

వేదవిద్య అభ్యున్నతికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దేవస్థానం కట్టుబడి ఉంది: ఆలయ అధికారులు.

వేద విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందిస్తామని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ నగర శివారులోని పోరంకి గ్రామంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం (ఇంద్రకీలాద్రి) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 'స్మార్త వేద పాఠశాల'లో నూతన విద్యాసంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న ఈ వేద పాఠశాలలో ప్రవేశం పొందేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేరేందుకు వచ్చిన విద్యార్థుల నుంచి అందిన దరఖాస్తులను ఆలయ అధికారులు, వేద పండితులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అర్హులైన విద్యార్థుల ప్రతిభా పాటవాలను, వారి ఉచ్చారణా శైలిని అధ్యాపక బృందం ప్రత్యేకంగా పరీక్షించి, ప్రవేశాలకు ఎంపిక ప్రక్రియను నిర్వహించింది.వేద విద్యార్థులకు దేవస్థానం అండ – మెరుగైన భవిష్యత్తుకు హామీ:ఈ సందర్భంగా ఆలయ అధికారులు, వేద పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ, సనాతన ధర్మ పరిరక్షణకు, సమాజ వికాసానికి తోడ్పడే వేదవిద్య అభ్యున్నతికి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఎల్లప్పుడూ అగ్రతాంబూలం ఇస్తుందని స్పష్టం చేశారు."భావి తరాలకు వేదజ్ఞానాన్ని అందించే మహత్కార్యంలో భాగంగా ఈ పాఠశాలను నిర్వహిస్తున్నాం. ఇక్కడ చేరే విద్యార్థులకు నాణ్యమైన వేదవిద్యతో పాటు, వారికి మెరుగైన భవిష్యత్తును కల్పించడానికి దేవస్థానం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంది. రాబోయే రోజుల్లో వేద విద్యార్థులకు దేవస్థానం తరఫున మరింతగా ప్రోత్సాహకాలను, అవసరమైన అన్ని వసతులను విస్తృతం చేస్తాం" అని ఆలయ వర్గాలు వెల్లడించాయి.ఈ ప్రవేశాల ప్రక్రియ పర్యవేక్షణలో దేవస్థాన అధికారులు, వేద పాఠశాల ప్రధాన అధ్యాపకులు, అధ్యాపక బృందం, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ నాటికి విజయవాడ విమానాశ్రయం నూతన టెర్మినల్ సిద్ధం

## ఎంపీ వల్లభనేని బాలశౌరి




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దుబాయ్, శ్రీలంక విమాన సర్వీసులతో పాటు కోచిన్, అహ్మదాబాద్‌కు కొత్త విమానాలు కోరాం విమానాశ్రయ భూసేకరణ రైతులకు రూ.29 కోట్లు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తివిజయవాడ అంతర్జాతీయ విమానా శ్రయంలో నిర్మాణంలో ఉన్న అత్యాధునిక నూతన టెర్మినల్ భవనం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఈ ఏడాది నవంబర్ నాటికి నిర్మాణ పనులు పూర్తయ్యి ప్రారంభానికి సిద్ధమవుతుందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, విజయవాడ ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఈరోజు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహించిన ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, విజయవాడ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రస్తుతం విజయవాడ నుంచి షార్జాకు అంతర్జాతీయ విమాన సర్వీసు నడుస్తోందని, దీనికి తోడు దుబాయ్ మరియు శ్రీలంకలకు ప్రత్యక్ష విమాన సర్వీసులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు. దుబాయ్‌కు నేరుగా విమాన సర్వీసు ప్రారంభమైతే ప్రపంచంలోని పలు దేశాలకు, ముఖ్యంగా అమెరికా, యూరప్ దేశాలకు ప్రయాణించే వారికి మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని ఆయన వివరించారు.దేశీయ విమాన సర్వీసుల విస్తరణపై కూడా ప్రత్యేకంగా చర్చించినట్లు పేర్కొంటూ, ప్రస్తుతం వారణాసి, కోల్‌కతా నగరాలకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారం భం కానున్నాయని, అదేవిధంగా కోచిన్, అహ్మ దాబాద్ నగరాలకు కూడా నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. శబరిమల యాత్రికుల సౌకర్యార్థం కోచిన్‌కు విమాన సర్వీసు అత్యంత అవసరమని సమావేశంలో ప్రస్తావించినట్లు వెల్లడించారు.ప్రస్తుతం విజయవాడ నుంచి ముంబైకి సాయంత్రం వేళల్లో మాత్రమే రెండు విమానాలు నడుస్తున్నాయని, వాటిలో ఒకదానిని ఉదయం వేళకు మార్చితే వ్యాపార, ఉద్యోగ, ఇతర అవసరాల నిమిత్తం ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని సూచించినట్లు తెలిపారు.విమానాశ్రయానికి రహదారి అనుసంధానాన్ని మరింత మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఇటీవల అందుబాటులోకి వచ్చిన వెస్ట్ బైపాస్ రోడ్డును విజయవాడ విమానాశ్రయంతో అనుసం ధానించేలా చిన అవుటుపల్లి మీదుగా సుమారు 7 నుంచి 8 కిలోమీటర్ల మేర కనెక్టివిటీ రోడ్డు నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేసి, కేంద్ర ప్రభుత్వ నిధుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతుల సమస్యలను కూడా సమావేశంలో ప్రస్తావించినట్లు పేర్కొంటూ, సుమారు 464 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.29 కోట్ల పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.విజయవాడ విమానాశ్రయం అభివృద్ధి ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక రంగం, అంతర్జాతీయ వ్యాపార అవకాశాలు మరింత విస్తరిస్తాయని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని ఎంపీ బాలశౌరి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో విజయవాడ ఎంపీ, ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ కో-ఛైర్మన్ కేశినేని శివనాథ్ (చిన్ని), గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, విజయవాడ విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతారెడ్డి, ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన చేసి రాజముద్రతో పట్టా పుస్తకాలు

**- గతంలో ప్రజల ఆస్తి పత్రాలపై జగన్ ఫోటోలు వేసుకోవడం దుర్మార్గం**

**- కూటమి అధికారంలోకి వచ్చాక పక్కాగా రెవెన్యూ దస్త్రాలు సిద్ధం చేశాం**

**- ప్రతి పౌరుడికీ వారి ఆస్తిపై హక్కు కల్పించేలా పట్టా పుస్తకాలు అందిస్తున్నాం**

**- మచిలీపట్నంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యల్ని పరిష్కరించి, ప్రజలకు వారి ఆస్తిపై పక్కాగా హక్కు కల్పించే లక్ష్యంతో పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం రూరల్ మండలం గోకవరం గ్రామంలో 'మీ భూమి మీ హక్కు'కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు గారితో కలిసి పాల్గొని రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, మంత్రి నారా లోకేశ్ గారు రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కష్టబడుతున్నారు. ప్రజల ఆస్తికి వారు మాత్రమే యజమానులుగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గతంలో సర్వే రాళ్లపై, పట్టాదారు పాస్ పుస్తకాలపై కూడా జగన్ రెడ్డి తన బొమ్మలేసుకున్నారు. భూ హక్కు చట్టం పేరుతో ప్రజల ఆస్తిని కూడా కొట్టేయాలని ప్రయత్నించారు. జగన్ రెడ్డి దుర్మార్గాలను ప్రజలు గుర్తించి.. వైసీపీకి కట్టారు. కానీ ఆ భూతాలను శాశ్వతంగా సమాధి చేయ కుంటే మళ్లీ నష్టపోతాం. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు బిక్కు బిక్కుమంటూ బతికారు. కానీ నేడు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. గతంలో సమస్య చెప్పుకోవాలన్నా భయపడే పరిస్థితి నుండి.. స్వేచ్ఛగా గ్రీవెన్స్ కి వచ్చి సమస్య చెప్పుకునే వెసులుబాటు కల్పించాం.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసింది. గత ఐదేళ్ల రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్థం చేశారు. కూటమి వచ్చాక వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేశాం. నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజల్ని కాపాడేలా చర్యలు తీసుకున్నాం. ప్రజల భూములపై వారికే హక్కులు కల్పిస్తూ 'మీ భూమి మీ హక్కు' పేరుతో రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. ప్రతి భూమికి రీసర్వే చేసి, సర్వే రాళ్లు పాతి, ఎవరి బొమ్మలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉండేలా పాస్ పుస్తకాలు ముద్రించి అందిస్తున్నాం. భూమి వివరాలు, యజమాని పేరు, ఫోటో, భూ హద్దులు స్పష్టంగా చూపిస్తూ పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. బందరు నార్త్ మండలంలోని ఐదు గ్రామాల్లో సుమారు 1966 మందికి, సౌత్ మండలంలో నెలకుర్రులో 851 మంది మొత్తంగా 2817 మందికి చెందిన భూములు రీ సర్వే చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించాం. మచిలీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చేలా కృషి చేస్తున్నాం. బందరు పోర్టును వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం. వచ్చే ఏడాది జనవరి నాటికి ప్రారంభించుకుంటాం. బందరు పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు అనేక సంస్థలు ముందుకొస్తున్నాయి. కెమికల్ పరిశ్రమలు రాబోతున్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్ పరిశ్రమలు వస్తున్నాయి. భారత్ సాల్ట్, లిథియం వంటి సంస్థలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నాం. రాబోయే కాలంలో మచిలీపట్నాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటుగా.. యువతకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని భావిస్తున్నాం. ప్రణాళికా బద్ధంగా మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# బందరులో ప్రతి గడపకూ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తా

**- ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి తీరుతా**

**- ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటాను**

**- అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ అందించడమే లక్ష్యం**

**- క్యాంబెల్‌పేటలో తాగునీటి పైపులైన్ పనుల ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

బందరు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు, ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు అందించడమే నా లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం రూరల్ మండలం క్యాంబెల్ పేట పరిధిలో తాగునీటి పైపులైన్ అభివృద్ధి పనులను ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు గారితో కలిసి ప్రారంభించారు. సభలో మంత్రి మాట్లాడుతూ.. మచిలీపట్నంలోని ప్రతి ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అందుకు గత ప్రభుత్వ హయాంలో నాసిరకమైన వస్తువుల వినియోగం కారణం అన్నారు. 20 సంవత్సరాలు ఉండాల్సిన విద్యుత్ వైర్లు నాలుగేళ్లకే పాడైపోవడం వారి దోపిడీకి నిదర్శనం. మొత్తం వైర్లను త్వరలోనే మెరుగు పరుస్తాం. రోడ్లు మొత్తం కూడా అభివృద్ధి చేస్తాం. మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపిస్తాం. కాలనీల్లోని రోడ్లకు కూడా త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభిస్తాం. ఫిషింగ్ హార్బర్ వరకు ఉన్న రోడ్డును సాస్కి పథకంలో భాగంగా అభివృద్ధి చేశాం. కల్వర్టును అభివృద్ధి చేశాం. రూ.2 కోట్లతో రోడ్డు పనులు కూడా చేపడుతున్నాం. మెడికల్ కాలేజీ ముం దుండే రోడ్డు పనులు కూడా ప్రారం భించాం. వీలైనంత త్వరగా పూర్తి చేసే బాధ్యత తీసుకుం టాం. ప్రస్తుతం ఉన్న రోడ్డును రెండు వరుసలకు విస్తరించేందుకు కూడా ప్రతిపాదనలు పంపించాం. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా మచిలీపట్నానికి రూ.200 కోట్లు మంజూరయ్యాయి. ఆ పథకం ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తాం. నియోజకవర్గంలో రూ.37 కోట్ల వ్యయంతో 50 కి.మీల మేర రోడ్లు నిర్మించాం. గరాలదిబ్బ నుండి పోలాటి తిప్ప మధ్య బ్రిడ్జి నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయి. గతంలో కూటమి ప్రభుత్వమే ప్రతిపాదించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనే పనులు పూర్తి కాబోతున్నాయి. రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం. రాష్ట్ర విభజన సమయంలో అమరావతే రాజధాని అన్నాడు. కనీసం 50 వేల ఎకరాలుండాలి అన్నాడు. అధికారంలోకి వచ్చాక మూడు రాజ ధా నుల పేరుతో మూడు ముక్కలాట ఆడాడు. న్యాయం కోరిన రైతుల్ని రక్తాలు కారేలా కొట్టాడు. ఎన్ని రకాలుగా హింసించాలో అన్ని రకాలుగా దుర్మార్గాలకు పాల్పడ్డాడు. 2024 ఎన్నికల్లో జగన్ రెడ్డిని భూస్థాపితం చేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా నడిపిస్తుంటే.. ఇప్పుడు మావిగన్ అంటూ డ్రామాలా డుతున్నాడు. రాష్ట్ర ప్రజలతో పాటు పొరుగు రాష్ట్ర ప్రజలు కూడా వెక్కిరించే పరిస్థితికి తీసుకొచ్చారు. యువతకు 20 లక్షల ఉద్యోగా లిచ్చే లక్ష్యంతో పని చేస్తున్నాం. ఇప్పుడు కూడా నారా లోకేశ్ గారు రోజుకో దేశానికి వెళ్లి ఏపీకి పెట్టు బడులు తీసుకురావడానికి అలుపెరుగకుండా శ్రమిస్తున్నారు. ఎవరేంటో, ఎవరి సత్తా ఏంటో ఎన్నికల్లో చూద్దాం. కానీ ఇప్పుడు నియోజ కవర్గ అభివృద్ధి కోసం పని చేద్దాం. చిత్తశుద్ధితో పని చేస్తున్న టీడీపీ నేతలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నా.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తున్నాను. బందరులో చోటా బచ్చాలు కూడా నీతులు మాట్లాడుతున్నారు. గతంలో తప్పుడు కేసులతో జైళ్లలో పెట్టి పైశాచిక ఆనందం పొందారు. వారి అరాచకాన్ని గుర్తించి వారిని ఇంట్లో కూర్చోబెట్టి.. మాకు అవకాశం కల్పిం చారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియో గం చేసుకుంటూ ప్రజలకు మంచి చేయడం నా కర్తవ్యం. విజయవాడ – బందరు రోడ్డు, మెడికల్ కాలేజీ, బందరు పోర్టు గతంలో ప్రారంభించాం.. త్వరలోనే పూర్తి చేసి చూపి స్తాం. పోర్టు అనుబంధ పరిశ్రమలు తీసుకొచ్చి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. చిన్నాపురం సమీపంలో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. బందరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా జోరందుకుంది. ఎన్ని ఇబ్బందులున్నా.. సంక్షేమం, అభివృద్ధి చేసి చూపిస్తున్నాం. ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షనలు అందిస్తున్నాం. అన్న ఎన్టీఆర్ రూ.30తో ప్రారంభించిన పెన్షన్లు ప్రస్తుతం రూ.4000 చేశాం. జగన్ రెడ్డి రూ.3000 పెన్షన్ పేరుతో హామీ ఇచ్చి దగా చేశాడు. కానీ మేము హామీ మేరకు పెన్షన్ అమలు చేశాం. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల సేవలో లాంటి అనేక సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నాం. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దు అనేలా జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడు. కులం, మతం, ప్రాంతం పేరుతో నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడు. తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తి జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తులు రాష్ట్రానికి అవసరమా? రాష్ట్రం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలి. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టు లు పరుగులు పెడుతున్నాయి. విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. గూగుల్, అర్సెలార్ మిట్టల్ లాంటి ప్రఖ్యాత కంపెనీలు ఏపికి వచ్చాయి. మైక్రో సాఫ్ట్ సంస్థ మచిలీపట్నం మీదుగా కేబుల్స్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనతో వచ్చాయి. ఆ ప్రాజెక్టు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బందరు నియోజకవర్గం మొత్తానికి తాగునీరు, ఇతర మౌలిక సదు పాయాలు కల్పించి అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపి తీరుతానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## రామాయణం ధర్మానికి ప్రతీక

రామాయణం మనకు ధర్మం, నీతి,భక్తి,సత్యం వంటి విలువలను నేర్పుతుంది.. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వడ్లమన్నాటి మారుతి దివాకరశర్మ

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

జూలై 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిజాంపేట లోని అనుముకొండ కుటుంబరావు చే నిర్మితమైన సీతారామాలయంలో గురువారం సుందరకాండ ప్రవచనం ముగింపు సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వడ్లమన్నాటి మారుతి దివాకర శర్మ ను ముఖ్యఅతిథిగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా పలువురు ఘనంగా సత్క రిం చారు.ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వడ్లమన్నాటి మారుతీ దివాకర శర్మ ప్రవచనం ద్వారా మాట్లాడుతూ... రామా యణం ధర్మానికి ప్రతీక మనకు కుటుంబ విలువలనునేర్పుతుంది. శ్రీ రాముడు ఆదర్శ పురుష డుగా, సీతాదేవి ఆదర్శ నారిగా మనకు కనిపి స్తారు. ఈ సుందరకాండ ను విన్నవారికి శత్రువులపై విజ యం కలుగుతుంది, దుష్టగ్రహబాధల నుంచి ఉపశమనం కలుగుతుంది, సంకల్ప కార్య సిద్ధి కలుగుతుంది అని తెలిపారు.. ..ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ.....ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వడ్లమ న్నాటి మారుతి దివాకర్ శర్మ తన ప్రవచనాల ద్వారా హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. నగరంలోని పలు దేవాలయాల లో తన ప్రవచనాల ద్వారా రామాయణం, భారతం, భాగవతం లాంటి ప్రవచనాలు చెప్పడం ద్వారా భక్తులలో భక్తి భావాలు ఎంతో పెంపొందించడం జరుగుతోంది అన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అనుమకొండ కుటుంబరావు ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేటశ్రీ సీతారా మా లయం ఆలయ ధర్మకర్త, అనుమకొండ కుటుంబరావు, కాళీపట్నం రఘు, మోపర్తి సుబ్రమణ్యం, ప్రభు జి తదితరులు పాల్గొన్నారు.




Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

ప్రజాభూమి



## సర్వేయర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి పర్యటనలో ప్రజల నుంచి భూ సర్వే సమస్యలపై ఫిర్యాదులు అందడంతో మంత్రి కొలుసు పార్థసారథి సర్వేయర్‌ను వివరాలు అడిగారు. సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి, భూ సమస్యలను 24 గంటల్లో పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సాంకేతిక ఇబ్బందులు ఉంటే స్పష్టంగా వివరించి ప్రజలకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

### నేడు గొల్లపాలెం సిపిడబ్ల్యూఎస్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్లో

# చేపలు పట్టేందుకు బహిరంగ వేలం

**కాజులూరు ఎంపిడిఓ రాంబాబు.**



ప్రజా భూమి ప్రతినిధి–కాజులూరు.

కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో గల సిపిడబ్ల్యూఎస్ సమ్మర్ స్టోరేజీ చెరువు నందు సహజ సిద్ధంగా పెరిగిన మత్స్య సంపదను ఒక్కరోజు కాలంలో పట్టుకొనుటకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కాజులూరు ఎంపిడిఓ జే. రాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈనెల 10వ తేదీ శుక్రవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ రెవెన్యూ అధికారులచే కానీ వారు అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహిస్తారని పేర్కొన్నారు ఈ బహిరంగ వేలంపాటలో పాల్గొనేవారు రూ 9 వేల రూపాయలు ప్రథమ తరావత్తుగా చెల్లించాలన్నారు. సాల్వెన్సీ సర్టిఫికెట్ రూ లక్ష రూపాయలు మండల తాసిల్దార్ , పంచాయతీ కార్యదర్శి నుండి పొందాలన్నారు .వేలంపాట కాయ పరచిన వెంటనే ప్రథమ ధరావత్తు హెచ్ పాటదారుని ది తప్ప మిగిలిన వారి సొమ్ము వెంటనే వాపసు చేయ పడుతుందన్నారు .పాట పూర్తయిన వెంటనే పాట సొమ్ము పూర్తిగా చెల్లించాలన్నారు .వేలంపాట ఖరారు చేసినా ముందుగా అనగా పాట జరిగిన మూడు రోజుల లోపల ఎవరి వద్దనుండి అయిన హెచ్చుపాట సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము టెండర్ నగదు రూపంలో వచ్చినచో తిరిగి వేలంపాట జిల్లా పరిషత్ అదికారుల నిర్ణయం మేరకు జరుప వచ్చునని పేర్కొన్నారు. టెండర్ దారుడు ముఖ్య కార్య నిర్వహణ అధికారి పేరున కాకినాడ స్టేట్ బ్యాంకు పై డ్రాఫ్ట్ తీసుకొని టెండర్ పిటిషన్కు జతపరచాలన్నారు .ఏ పరిస్థితుల్లోనూ వేలంపాట కా యప రచుటకు నిరాకరించుటకు తిరిగి వేలం వేయుటకు జిల్లా ప్రజా పరిషత్ నకు పూర్తి అధికారం కలదని అన్నారు .జిల్లా ప్రజా పరిషత్ నకు బకాయిలు పడినవారు వేలంపాటలో పాల్గొనుటకు అనర్హులని పూర్తి వివరాలను కార్యాలయం నందు తెలుసుకోవచ్చుఅని ఎంపీడీవో రాంబాబు తెలిపారు.

## సహకార సంఘాలు రైతాంగానికి ఆర్థిక భరోసా

- కోలంక పి.ఏ.సి.ఎస్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన.
- పలువురు కూటమి నేతలు హాజరు.





ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

సహకార సంఘాలు రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పించడంలో చిన్న సన్న కారు రైతులు సకాలంలో తమతమ వ్యవసాయ భూములకు అవసరాలు తీర్చు కునేందుకు ఉపయోగపడుతున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్లు పేర్కొన్నారు. ఈమేరకు కాజులూరు మండలం కోలంక గ్రామంలో రూ.66 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన కాజులూరు మండల అధ్యక్షుడు బొండా వెంకన్న, సొసైటీ అధ్యక్షుడు బొండా వెంకట నరసింహనాయుడు తదితరులు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, రైతులకు సేవలందించే సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని అన్నారు. రైతులు తమ పంటల సాగు, రుణ సదుపాయాలు, ఎరువులు, విత్తనాలు మరియు ఇతర అవసరాల కోసం ఆశ్రయించే ఈ సొసైటీ భవనం రైతులకు ఒక దేవాలయం వంటిదని పేర్కొన్నారు. కోలంక, పెద్దలంక, నామవానిపాలెం గ్రామాల రైతులు, సొసైటీ సభ్యులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. రైతులు ఇబ్బందులు లేకుండా తమ అవసరాలను తీర్చుకునేలా భవన నిర్మాణ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, సహకార వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సహకార సంఘాల అభివృద్ధి ద్వారా రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కోలంక సొసైటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అవసరమైన ప్రతి అంశంలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాస్, పోలిశెట్టి పెదబాబు,సొసైటీ అధ్యక్షులు యళ్ళ వెంకట రమణ, కొల్లు వెంకటేశ్వరావు, విల్లా వీర, కోట తాతఅబ్బాయి,యాళ్ళ తనిబాబు, లకాని కృష్ణ చైతన్య, గోపాల్ రాజు, యాళ్ళ కృష్ణారావు , కొప్పిశెట్టి స్వామినాడు, వెలుగుబంట్ల శ్రీరామ చంద్రమూర్తి, సలాది నానాజీ, తోట కృష్ణ, వడ్డి శ్రీనివాస్, నల్లాకుల సత్తిబాబు, సీఈవోలు బోండా రామన్న, పుణ్యమంతుల రాజేష్, టి జి ఎస్ రెడ్డి, కోలంక, పెద్దలంక, నామవాని పాలెం గ్రామాల రైతులు, సొసైటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషకాహారంతో పాటు శారీరక శ్రమ కూడా చేయాలి

– డాక్టర్ నవ్య జీవన్.



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు ఆధ్వర్యంలో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ కార్యక్రమంలో డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని. పోషకాహారం తో పాటు సాధారణ ప్రసవం కొరకు శారీరక శ్రమ కూడా చేయాలని. అలాగే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో ప్రతి గర్భిణీకి అన్ని రకాల పరీక్షలు చేయుచున్నామని వాటితో పాటు ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని. ఎవరికైనా రక్తహీనతతో బాధపడుతుంటే వారికి ఐరన్ శుక్రోస్ అందిస్తున్నామని. ప్రమాదకర లక్షణాలను గుర్తించి పాలకొల్లు ఏరియా హాస్పిటల్ కి పంపిస్తున్నామని తెలిపారు. రోటరీ జిల్లా జాయింట్ సెక్రెటరి ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ఆరోగ్య పథకాలపై అవగాహన కలిగి ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆపరేషన్లకు వెళ్లే పరిస్థితి ఉండదని డాక్టర్ల సూచనలు తప్పక పాటించాలని తెలిపారు. రోటరీ అధ్యక్షులు గుడాల హరిబాబు మాట్లాడుతూ ప్రతినెల గర్భిణీలకు మరియు టీబీ వ్యాధిగ్రస్తులకు డాక్టర్ ఆనంద్ రాజు సహకారంతో అందించడం జరిగిందని. అలాగే ఈ సంవత్సరం కూడా ప్రతి నెల పోషకాహారం అందించడానికి సహకరిస్తానని ఆనందరాజు గారు తెలిపారని హరిబాబు తెలిపారు. అనంతరం గర్భిణీలకు పండ్లు.పోషకాహారం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.దినేష్. రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ కటారి నాగేంద్ర కుమార్ కార్యదర్శి ఎస్ఎస్ ఎన్వి నాగర్జునరావు. కోశాధికారి ఆరుమిల్లి సురేష్. రోటరీ మెంబర్ ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్. ఫార్మసీ అధికారి పీవీ స్వామి. సూపర్వైజర్లు ఎస్కె అమలేశ్వర రావు. గంగాభవాని. కే సత్తిబాబు. బి లక్ష్మీనారాయణ. సిహెచ్ ప్రసాదు. స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి. సౌజన్య. దివాకర్ బాబు. టి హరిబాబు.ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు జిఎన్ఎమ్ ట్రైనీ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్న రావణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**నూజివీడు పోలీస్ స్టేషన్లో పిర్యాదు**



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని..పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని నూజివీడు నియోజకవర్గ నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ ముమ్మలనేని సునీల్ కుమార్ జనసేన గారు నూజివీడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జోసఫ్ రావణ్ ప్రశ్న రావణ్, సోషల్ మీడియా వేదికలలో ఇంటర్వ్యూలు ఇతర ప్రజా వేదికల ద్వారా ప్రజలను రెచ్చగొట్టే విధంగా, సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ వ్యవస్థలు, రాజ్యాంగబద్ధ సంస్థలు ప్రజాప్రతినిధులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అసభ్యకరమైన, బూతు మాటలు అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తూ ప్రజల్లో ప్రభుత్వంపై ద్వేష భావాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విధమైన చర్యలు ప్రజా శాంతి, సామాజిక సామరస్యం చట్టవ్యవస్థకు విఘాతం కలిగించే అవకాశమున్నదని తెలియజేసారు. ప్రకాష్ రాజు అలాగే జడ శ్రవణ్ కుమార్ ఈ జోసఫ్ రావణుకు పురికొల్పి ఉద్దేశపూర్వకంగా వ్యక్తులపై హిందూ మతాలపై ద్వేషము కలిగించే వీడియోలు చేసి ఉన్నారు.

వారి వ్యాఖ్యలు వారి ప్రవర్తన, సార్వభౌమాధికారం, రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా అనేక ప్రసంగాలు వీడియోలు ఉన్నాయి. వాటిపై సమగ్ర విచారణ జరిపి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు . చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, చట్టపరంగా అవసరమైన చర్యలు తీసుకొని ప్రజా శాంతి భద్రతలనుపరిరక్షించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదుశివరామకృష్ణ నియోజకవర్గ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ నియోజకవర్గ వీర మహిళ రామిశెట్టి తేజస్విని టౌన్ నాయకులు రేపాని రాజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు


## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి కార్యాలయంలో ఇటీవల వైద్యం చేయించుకున్న సుమారు.24 మంది బాధిత కుటుంబాలకు సుమారు. రూ.09 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన మంత్రి కొలుసు పార్థసారథి. మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవని వంటిదని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 104 వాహనం మాదిరిగా 109వాహనం గ్రామంలోని ప్రతి ఒక్కరికకీ ఆరోగ్య పరీక్షలు చేసి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని. కానీ కూటమి ప్రభుత్వంలో నూజివీడు నియోజకవర్గములో ఇప్పటి వరకూ సుమారు.రూ15కోట్లు విలువైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందించామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని మెరుగైన వైద్యం కోసం మెరుగైన వైద్య పరికరాల ఏర్పాటుకు వేలకోట్ల ఖర్చు చేసిందని తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యంఅందుతుందన్నారు.కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య భద్రతతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఐ,వెంకటేశ్వరరావు,తహశీల్దార్, ఇతర ప్రభుత్వ అధికారులు, రెడ్డి, శ్రీనివాసు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బడేటి చంటి శంకుస్థాపన.. రూ. లక్ష విరాళం ప్రకటింపు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరు నగరాన్ని ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు.గురువారం పవర్‌పేటలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వాసుదేవ స్వామివారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నగరంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయాల జీర్ణోద్ధరణకు భక్తులు,దాతలు సమిష్టిగా ముందుకు రావడం అభినందనీయమన్నారు.దేవాలయాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.వాసుదేవ స్వామి ఆలయ అభివృద్ధితో పాటు అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు.ప్రజాప్రతినిధిగా తనవంతు బాధ్యతగా అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.1 లక్ష విరాళాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి,ఆలయ చైర్మన్ జవ్వాజి రామగోపాల్, కార్పొరేటర్ ఎర్రంశెట్టి సుమన్, తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ దాకారపు రాజేశ్వరరావు,నాయకులు నవుడూరి శ్రీనివాస్,జోగి శ్రీనివాస్,గుర్రం సాంబమూర్తి, శీర్ల వాసు,గంటా రాంబాబు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

–సిపిఎస్ నాయకులు రామారావు డిమాండ్.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

సిపిఎస్ రద్దు చేయాలని, ఒపిఎస్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రామచంద్రపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం ఏపీ సిపి ఎస్ ఈ ఏ ఆధ్వర్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం రెవిన్యూ శాఖలో గల ఉద్యోగులు భోజన విరామ సమయంలో తమ డిమాండ్లు సాధన కోసం నినాదాలు చేశారు.పెన్షన్ మన హక్కు అని పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా అనంత సాయి మహాసంగ్రామం కార్యక్రమానికి వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ , సిపి ఎస్ జిల్లా కో కన్వీనర్ పంపన రామారావు తదితరులు డిమాండ్ చేశారు. భారతదేశంలో సుమారు నాలుగు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ శాశ్వత పెన్షన్ విధానం కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్లో కూడా శాశ్వత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని రామారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దాల బాపూజీ, సర్వేల సంఘం నాయకురాలు పి. గంగాదేవి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు దంగేటి భద్రరావు మరియు సిపిఎస్ పరిధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

## జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా బోనం చినబాబు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడిగా బోనం వెంకట నరసయ్య( చినబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలకొల్లులో ఆక్వా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షతన గురువారం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. గౌరవ అధ్యక్షులుగా గాంధీ భగవాన్ రాజు, కార్యదర్శిగా పి సత్యనారాయణ రాజు, కోశాధికారిగా సోంబాబు, ఉపాధ్యక్షులుగా గొట్టుముక్కల సూర్యనారా యణ రాజు,జాయింట్ సెక్రటరీగా ఎం పనింద్ర ప్రసాద్ మరియు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బోనం చినబాబు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు అడుగుజాడల్లో నడుస్తూ ఆక్వా రైతు ల సమస్యల పరి ష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. 10వ తేదీ సాయంత్రం లంకలకోడేరులో రైతుల సమావేశం నిర్వహిస్తున్నందున ఆ సమావేశానికి మండలంలోని ఆక్వా రైతులందరూ హాజరు కాయి సమావేశం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చిలుకూరి బాలాజీ,అంగర వర ప్రసాద్, సజ్జ వెంకట సత్యనారాయణ, చంటి రాజు, అలీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతి నిధులను గాంధీభగవాన్ రాజు ఘనంగా సత్కరించారు.

## లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ దశిక సుబ్బారావుకు ఏలూరులో ఘన స్వాగతం




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

లయన్స్ జిల్లా 316జి గవర్నర్‌గా ఎన్నికైన విజయ స్కిన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ దశిక సుబ్బారావు హాంగ్‌కాంగ్‌లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ సమావేశంలో జిల్లా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి గురువారం ఏలూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రీన్ సిటీలోని లయన్స్ భవన్‌లో జిల్లా లయన్స్ నాయకులు ఘన స్వాగతం పలికి అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, డయాలసిస్ కేంద్రాలు,కంటి ఆసుపత్రులు, జనరల్ హాస్పిటల్స్ వంటి శాశ్వత ప్రాజెక్టులను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం డాక్టర్ సుబ్బారావు,డాక్టర్ సరస్వతి దంపతులను జిల్లా నాయకులు ఘనంగా సత్కరించారు.ఏలూరు హేలాపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కూరపాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉప గవర్నర్లు,పూర్వ గవర్నర్లు,క్యాబినెట్ సభ్యులు,రీజియన్,జోన్ చైర్మన్లు,లయన్స్ నాయకులు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి: ఏఐటీయూసీ

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయడంతో పాటు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న జీత బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) మల్లికార్జునరావుకు వినతిపత్రం అందజేసింది.ఏఐటీయూసీ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి. కిషోర్ మాట్లాడుతూ జిల్లా లోని 447 గ్రామపంచాయతీల్లో సుమారు రెండు వేల మంది కార్మికులు కాంట్రాక్ట్, ఔట్‌సో ర్సింగ్, టెండర్ విధానాల్లో పనిచేస్తున్నప్పటికీ కనీస వేతనం, సకాలంలో జీతాలు అందడం లేదని తెలిపారు. పలుచోట్ల మూడు నుంచి ఏడు నెలల వరకు జీతాలు బకాయిగా ఉన్నాయని, పీఎఫ్, ఈఎస్ఐ, భద్రతా పరికరాలు, యూనిఫాం, గుర్తింపు కార్డులు కల్పించి ప్రతి నెల 5వ తేదీలోగా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రంపై స్పందించిన డీపీఓ మల్లికార్జునరావు తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజాభూమి
జనరల్ 14
శుక్రవారం 10 జూలై 2026

# రేషనలైజేషన్ నుండి ఆ పాఠశాలలకు మినహాయింపు

## 28 రోజుల ఆందోళనకు స్వస్తి

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

రేషనలైజేషన్ నుండి పులిరామన్నగూడెం, రెడ్డి కోపల్లె గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు మినహాయింపు లభించిందని సీనియర్ న్యాయవాది ఉద్దండం ఏసుబాబు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల స్థాయిని తగ్గిస్తూ చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు గత 28 రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. పులిరామన్నగూడెం, రెడ్డి కోపల్లిలలో ఉన్న పాఠశాలలను ఆశ్రమ ఉన్నత పాఠశాలలుగా కొనసాగిస్తూ 8, 9, 10 తరగతులకు అడ్మిషన్లు తీసుకోవాలని వివిధ దశల్లో ఆందోళన కొనసాగించారు. పాఠశాల సమస్యపై ఏలూరు జిల్లా కలెక్టర్ తో గురువారం ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు సమక్షంలో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ తెలిపారు పులిరామన్నగూడెం, రెడ్డి కోపల్లి పాఠశాలలను యధావిధిగా కొనసాగించుటకు జరిగిన చర్చలు ఫలప్రదం అయ్యాయని వివరించారు. ఈ రెండు పాఠశాలలను పదవ తరగతి వరకు కొనసాగిస్తామని, నూటికి నూరు శాతం విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీకు ఈ రెండు పాఠశాలలను కొనసాగించుటకు గాను నివేదిక పంపిస్తామని తెలిపారు. 8, 9, 10 తరగతిలలో విద్యార్థులను అదే పాఠశాలలో ఉంచుతామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ హామీతో గురువారం నుండి పాఠశాలలకు విద్యార్థులను పంపించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు అంగీకరించారని స్పష్టం చేశారు. ఆయా పాఠశాలల్లోకి విద్యార్థులను తల్లిదండ్రులు, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కె. రాములు నాయక్ సమక్షంలో పంపించి తరగతి గదులకు పంపించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాములు నాయక్ పులిరామన్నగూడెంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ద



తదుపరి ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు ఈ పాఠశాలల యొక్క స్థాయిని తగ్గించడం గానీ, విద్యా ర్థులకు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు ఇచ్చి వేరొక పాఠ శాలలో జాయిన్ చేయడం జరగదని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కుంజా కన్నమ్మ, మడి శ్రీరాము లు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మూలెం రమేష్, మడకం వెంకటేశ్వరరావు, బట్టు సురే ష్, మడకం పాపయమ్మ, పోడియం వసంత, బన్నేపూర్ణ లక్ష్మీనారాయణ, బండారు శ్రీనివా సరావు, తామ నాగేశ్వరరావు, ఐటిడిఏ డిప్యూటీ డివైఈవో, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కెవి రమణ, తదితరులు ఉన్నారు.

# అగ్ని భాధిత కుటుంబానికి మెడికల్ అసోసియేషన్ చేయూత

-పలువురు ప్రముఖులు పరామర్శ



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ముబారక్ మెడికల్ షాపు యజమాని ఎస్.కె నకిని జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, రామకృష్ణలు గురువారం పరామర్శించి తమ వంతు సహాయ సహకారాలను అందించారు. అనుకోకుండా జరిగిన అగ్నిప్రమాదంలో గృహోపకరణ సామాగ్రితో పాటు నగదు బంగారు ఆభరణాలను కోల్పోయిన నాకేం కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఇప్పటికే కుక్కునూరు వెల్లేరుపాడు మండలాల మెడికల్ అసోసియేషన్ సభ్యులు తమ తమ వంతు సహాయ సహకారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు మండలాల కెమిస్ట్రీస్ పాల్గొన్నారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నకీమ్ కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు.

# వరదలు సంభవిస్తే ఎటువంటి ప్రయాణ నష్టం జరగకుండా ఉండేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

రానున్న వర్షాకాలంలో గోదావరి నదికి వచ్చే వరదల కారణం ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం గోదావరి వరదలకు సన్నద్ధత, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు, జీఎస్టీ వసూళ్లు, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ , ప్రగతి, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జులై నుండి అక్టోబర్ నెల వరకు తుఫానులు, వరదలు వచ్చే అవకాశం ఉన్నందున, అటువంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా సంబంధిత శాఖల అధికారులు పటిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. వరదల కారణంగా కాల్వలు, చెరువులు, ఏర్లు కు గండ్లు పడే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి వాటిని పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో మొదటి, రెండవ, మూడవ హెచ్చరికల సమయంలో ముంపునకు గురయ్యే గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రణాళికలు ముందుగానే రూపొందించుకోవాలని, ఆయా గ్రామాలలో 3 నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచాలన్నారు. వరదల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బోట్లు, గత ఈతగాళ్లను ముందుగానే గుర్తించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షిస్తూ ముఖ్యమంత్రివర్యులు ఈనెల 13వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించేందుకు విచ్చేసే అవకాశం ఉన్నదని , అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. హెలిపాడ్, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలలో ప్రధానమైన గ్యాప్ 1, గ్యాప్ 2, డయాఫ్రమ్ వాల్, తదితర నిర్మాణాలను పరిశీలించే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో పనుల ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులు తెలియజేయాలన్నారు. ఆయా ప్రాంతాలలో జిల్లా స్థాయి అధికారులను ఇంచార్జ్ అధికారులుగా నియమించాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖల ద్వారా నిర్మాణ, కాంట్రాక్టు పనుల చేపట్టి బిల్లులు చెల్లించిన పనులకు సంబంధించి జీఎస్టీ వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రహదారులు, భవనాలు, హౌసింగ్, వైద్య ఆరోగ్య శాఖ, విద్య, సమగ్రశిక్ష, జిల్లా పరిషత్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్.,ఇరిగేషన్, తదితర శాఖల ద్వారా నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించిన వారి వివరాలు, జీఎస్టీ తగ్గింపు వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రగతిపై సమీక్షిస్తూ, ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ ప్రక్రియను శుక్రవారం నాటికి 85 శాతం పూర్తిచేయాలన్నారు. ప్రగతిలో వెనుకబడిన అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకుని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ చెప్పారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమిషనర్ నాగార్జునరావు, జిల్లా పరిషత్ సిఈఓ జగదాంబ, డిపిఓ మల్లికార్జునరావు, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి జితేంద్రబాబు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి., ట్రాన్స్కో, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ లు, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు పాల్గొన్నారు.




# జలధార-జలహారతి పనుల నాణ్యతపై క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని చొప్పరమెట్ల కలటూరు గ్రామాల్లో జలధార-జలహారతి పథకం కింద పూర్తయిన పనులను గురువారం ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఏపీవో కాజావలి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చేపట్టిన పనుల నాణ్యత, వినియోగ పరిస్థితులను పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు అందేలా పనులను నిరంతరం పర్యవేక్షించాలని వారు సూచించారు.

# కీర్తిశేషులు తెల్లి రంగారావు జ్ఞాపకార్థం ఫ్యూజర్ బాక్స్ విరాళం



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

హనుమాన్ జంక్షన్లో కీర్తిశేషులు తెల్లి రంగారావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.తెల్లి రంగారావు కుమార్తెలు నడిమింటి ధనలక్ష్మి - సత్యనారాయణ దంపతులు, గుళిపల్లి వరలక్ష్మి - వెంకటేశ్వరావు దంపతుల ఆర్థిక సహకారంతో, నడిమింటి ధనలక్ష్మి - సత్యనారాయణ దంపతుల కుమారుడు, ధనలక్ష్మి నర్సింగ్ హోమ్కు చెందిన డాక్టర్ నడిమింటి బలరామకృష్ణ (డాక్టర్ బాలు) ఆధ్వర్యంలో కరొన్నేషన్ సర్వీస్కు ఒక ఫ్యూజర్ బాక్స్ను అందజేశారు.ఈ సందర్భంగా కరిమ్ మాట్లాడుతూ, హనుమాన్ జంక్షన్తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఫ్యూజర్ బాక్స్ సేవలను ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలిపారు.అలాగే, ఫ్యూజర్ బాక్స్ అవసరమైన వారు 98488 99161 నంబర్ను సంప్రదించాలని సూచించారు.ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది చేపట్టాలని ఆకాంక్షించారు.

# చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం సహించం

- నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తప్పవు.
- జిల్లా కోఆర్డినేటర్ గుర్రాల ప్రసంగి రాజు

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.

గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని పంచాయతీ వనరుల కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ గుర్రాల ప్రసంగి రాజు హెచ్చరించారు.ఏలూరు జిల్లా పెదపాడు మండలంలోని పలు గ్రామపంచాయతీలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టులపై ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక గ్రామాల్లో డోర్-టు-డోర్ చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం, బిన్ అండ్ బ్యాగ్ విధానంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించకపోవడం, అలాగే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టకపోవడం వంటి లోపాలను గుర్తించి సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారులను నిలదీశారు.ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్పై పలు శిక్షణ కార్యక్రమాల ద్వారా అధికారులకు అవగాహన కల్పించిన ప్పటికీ, వాటి అమలులో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో సంపద తయారీ కేంద్రాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో పనిచేయాలని, తడి-పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించి తడి చెత్తతో నాణ్యమైన వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు.ఆదివిధంగా గ్రామ స్వచ్ఛ రథం ద్వారా ప్రజల్లో పారిశుద్ధ్యంపై విస్తృత అవగాహన కల్పించాలని, పొడి చెత్తను శాస్త్రీయంగా వినియోగించి గ్రామపంచాయతీలకు సొంత ఆదాయ వనరులు పెంచేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ అభివృద్ధి అధికారులను ఆదేశించారు.జులై నెల ఐవీఆర్ఎస్ అభిప్రాయ సేకరణలో అన్ని గ్రామపంచాయతీలు 80 శాతానికి పైగా పాజిటివ్ స్పందన సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి గ్రామాల్లో పారిశుధ్య సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ తనిఖీలలో రిసోర్స్ పర్సన్స్ జి.డి. శ్రీనివాస్ రావు, వై.యు.వి. సూర్యకుమార్, ఎఫ్.టి.ఈ బి. శ్యామలరావు తదితర అధికారులు పాల్గొన్నారు.




# పైడిమెట్ట కమ్యూనిటీ హాల్ స్థలం ఆక్రమణ యత్నంపై ఎంఆర్పీఎస్ ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలోని మాదిగ కమ్యూనిటీ హాల్కు చెందిన సుమారు 10 సెంట్ల స్థలం ఆక్రమణకు గురవుతోందని ఆరోపిస్తూ ఎంఆర్పీఎస్ నాయకులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు.ఎంఆర్పీఎస్ జిల్లా ఇన్చార్జి బయ్యారపు రాజేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్ స్థలాన్ని ఆనుకుని ఇటీవల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసిన పాస్టర్ మనోహర్కు ఇప్పటికే మూడు వైపుల రాకపోకలకు దారులు ఉన్నప్పటికీ, మాదిగ సామాజిక భవనం స్థలంలోకి సుమారు 20 అడుగుల వెడల్పుతో గేటు ఏర్పాటు చేసి దారిని కోరుతూ మాదిగలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.మాదిగల కమ్యూనిటీ హాల్కు చెందిన స్థలం మాదిగలకే చెందాలని, దానిపై ఎలాంటి ఆక్రమణ ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. అధికారులు తక్షణమే స్పందించి, ఆ భూమిపై ఇతరులకు ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేసి, పైడిమెట్ట గ్రామ మాదిగలకు ఎదురవుతున్న సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు సిర్రా కృష్ణ, జిల్లా అధ్యక్షుడు గెద్దం వినోద్, కొవ్వూరు ఎంఆర్పీఎస్ ఇన్చార్జ్ ముప్పిడి దానియేలు, తాళ్లపూడి మండల అధ్యక్షుడు కొడమంచిలి బాబీ, జిల్లా నాయకులు వీరబాబు, దాసరి రవి కుమార్, గ్రామ పెద్దలు పసలపూడి ఆశీర్వాదం, గెద్దం రాజు, జొన్నకూటి ప్రమోద్, కొప్పాక పోసిబాబు, కొప్పాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: బాలకోటయ్య

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య అన్నారు. ఏలూరులోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,చింతలపూడి ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూ.1,350 కోట్లతో హాస్టళ్లలో సానిటరీ కార్మికుల నియామకం చేపట్టడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు అందుతాయని చెప్పారు.దళితుల పేరుతో కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సమంజసం కాదని,దళితుల హక్కుల కోసం తాము ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని బాలకోటయ్య పేర్కొన్నారు.దళిత సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.అనంతరం ఏలూరుకు చెందిన పలువురు దళిత నాయకులు అలగా రవి, పాలిమేర హరికృష్ణ లు బాలకోటయ్యను ఘనంగా సన్మానించారు.

# అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న కొండరెడ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం

ఎటువంటి అభివృద్ధికి నోచుకోని, అభివృద్ధికి ఆమడదూరంలో కొండలపై, గుట్టల పై నివసిస్తున్న కొండరెడ్ల ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పోలవరం జిల్లా కార్యదర్శి ముర్ల.కనక రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ పరిధిలో కార్ మాన్ కొండ గ్రామానికి చెందిన సూట్లు సమ్మక్క ప్రియా 06-07-2026 పాము కాటుకి గురై, సుమారు ఎనిమిది కిలోమీటర్లు కొండపై నుండి డోలి మోతతో చికిత్స గురించి కూటూరు పిహెచ్సీ కి చేరుకున్నారు. అక్కడి నుండి భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తరలించారు, ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అక్కడ డాక్టర్లు విజయవాడ, లేదా గుంటూరు ఆస్పత్రికి రిఫర్ చేశారు. వేరువేరు హాస్పిటల్ కి రిఫర్ చేస్తూ ఉన్న గోల్డెన్ సమయాన్ని వృధా చేసి సూట్లు సమ్మక్క ప్రియా మరణానికి ప్రభుత్వం కారణమైంది అని విమర్శించారు. ఈమరణం పాము కాటు మరణం కాదు, ప్రభుత్వం చేసిన మరణం, ఎందుకంటే స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్న మా ఆదివాసి కొండరెడ్లను గ్రామాలను సంక్షేమం అభివృద్ధి చేయకుండా ఈ కంప్యూటర్ యుగంలో కూడా ఇంకా గుట్టల పైన కొండలపైన నివసించే పరిస్థితి ప్రభుత్వాలు చేస్తున్నాయి అని అన్నారు. కొండరెడ్లను గుట్టల నుండి కొండల నుండి కిందికి దింపకుండా అనేక రకాల మరణాలకు కారణం అవుతున్నారు, ఇప్పటికైనా మా కొండరెడ్లపై ప్రత్యేక శ్రద్ధచూపి కూనవరం మండలం, చింతూరు మండలం, వేలేరుపాడు మండలం, వై రామవరం మండలం, గుట్టల పైన కొండలపైన నివసిస్తున్న కొండరెడ్లను కింద స్థానానికి దించి, మంచి గృహాలు కట్టించి కుటుంబానికి రెండు ఎకరాలు భూమి చూపించి, అన్ని కొండ రెడ్డి గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి, మా కొండరెడ్ల బతుకులను బాగు చేసే బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చేయాలని కోరారు. చింతూరు, కూనవరం, వి ఆర్ పురం మండలాల్లో ఉన్న ఆస్పత్రుల్లో అన్ని అత్యవసర మందులు, వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

